# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 12, | సంచిక 352, | పేజీలు -12 | ఆదివారం - 26 - అక్టోబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094


# మునిసిపాలిటీలకు భారీగా నిధుల విడుదల..

## తక్షణమే పనులు ప్రారంభించాలని రేవంత్ ఆదేశం

- రూ. 2,780 కోట్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- రాష్ట్రవ్యాప్తంగా 138 పురపాలక సంఘాల్లో 2,432 పనులకు ఆమోదం
- వెంటనే టెండర్లు పిలవాలని అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం



హైదరాబాద్: తెలంగాణలోని పురపాలక సంఘాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 138 మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో అభివృద్ధి పనుల కోసం రూ. 2,780 కోట్లను విడుదల చేస్తూ రేవంత్ రెడ్డి సర్కార్ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులతో మొత్తం 2,432 పనులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. గ్రేటర్ హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో, మంజూరైన పనులకు సంబంధించి తక్షణమే టెండర్ల ప్రక్రియను ప్రారంభించి పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా, కొత్తగా ఏర్పాటైన మున్సిపాలిటీలు, సమీప గ్రామాలను విలీనం చేసుకున్న పురపాలక సంఘాల్లో అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన స్పష్టమైన సూచనలు చేశారు. 'తెలంగాణ రైజింగ్ విజన్ 2027'లో భాగంగా గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ఇతర పట్టణాలను కూడా 'గ్రోత్ హబ్'లుగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ నిధుల కేటాయింపు జరిగిందని ఉన్నతాధికారులు తెలిపారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులు మరింత ఊపందుకోనున్నాయి.

# అమరవీరులకు చేతులెత్తి నమస్కరిస్తూ, క్షమాపణ కోరుతున్నా

- జనం బాట కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ
- గన్ పార్క్ లోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులు
- అమరవీరుల కుటుంబాలకు తలా రూ. కోటి ఇవ్వాలని డిమాండ్



హైదరాబాద్: అమరవీరులకు, అమరవీరుల కుటుంబాలకు, తెలంగాణ ఉద్యమకారులకు చేతులెత్తి నమస్కరిస్తూ క్షమాపణ కోరుతున్నానంటూ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ రోజు ఉదయం గన్ పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించి కవిత జనం బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత బీఆర్ఎస్ ప్రభుత్వ మిగతా.. 2లో

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై బీఆర్ఎస్ ప్రత్యేక దృష్టి

## 15 నెలల వ్యవధిలో వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూమి పరిరక్షణ

- ఉప ఎన్నిక ముగిసేవరకు... హైదరాబాద్ లోనే కేసీఆర్ మకాం
- సిట్టింగ్ స్థానం నిలబెట్టుకునేందుకు పక్కా ప్రణాళిక
- వ్యూహారచనపై దృష్టి సారించిన కేసీఆర్
- ప్రచార బాధ్యతలు కేటీఆర్, హరీశ్ రావుకు అప్పగింత
- నియోజకవర్గంలో బీఆర్ఎస్ భారీ రోడ్ షోలు



హైదరాబాద్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నిక సమీపిస్తుండటంతో బీఆర్ఎస్ తన వ్యూహాలకు పదును పెట్టింది. సిట్టింగ్ స్థానాన్ని ఎలాగైనా నిలబెట్టుకోవాలని పట్టుదలగా ఉన్న ఆ పార్టీ, ఈ ఎన్నికను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ నేపథ్యంలో పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా రంగంలోకి దిగి ఎన్నికల వ్యూహరచనపై దృష్టి సారించారు. గురువారం ఎర్రవెల్లిలోని తన ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ ముఖ్య నేతలతో సమావేశమై జూబ్లీహిల్స్ ఉపఎన్నికపైనే ప్రధానంగా చర్చించారు. నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో ఇక పూర్తిగా ప్రచారంపై దృష్టి పెట్టాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. ఉపఎన్నిక పూర్తయ్యేంత వరకు మిగతా.. 2లో

# ఆ స్మగ్లర్లను చంపేస్తాం: డొనాల్డ్ ట్రంప్

- అమెరికా తమపై యుద్ధాన్ని సృష్టిస్తోందన్న వెనిజులా అధ్యక్షుడు మదురో
- కరేబియన్ సముద్రంలోకి విమాన వాహక నౌకను పంపిన అమెరికా
- స్మగ్లర్లను నేరుగా చంపేస్తామంటూ డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలు



- యుద్ధ ప్రకటనకు కాంగ్రెస్ అనుమతి అవసరం లేదని స్పష్టం చేసిన ట్రంప్
- అమెరికా దాడుల్లో 40 మందికి పైగా మృతి, మత్స్యకారులే అంటున్న స్థానికులు

# తెలంగాణకు భారీ వర్ష సూచన...

## ఐదు రోజుల పాటు అలర్ట్

- తెలంగాణలో ఐదు రోజుల పాటు వర్షాలు
- ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30-40 కి.మీ వేగంతో గాలులు
- అక్టోబర్ 27 నుంచి పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం



- నేడు, తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన




# ఓటర్ల జాబితా సవరణపై సమీక్ష..

## తెలంగాణలో ఎస్ఐఆర్

- ప్రత్యేక విస్తృత ఓటరు జాబితా సవరణపై సీఈఓ సమీక్ష
- తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి
- ప్రత్యేక విస్తృత సవరణలో భాగంగా చేపట్టాల్సిన అన్ని కార్యక్రమాలు నిర్ణీత గడువులో పూర్తిచేయాలి

# ఆస్ట్రేలియా పర్యటన విజయవంతం...

## పూర్తి విశ్వాసంతో తిరిగి వస్తున్నా

- మంత్రి నారా లోకేశ్ ఏడు రోజుల ఆస్ట్రేలియా పర్యటన ముగింపు
- నాలుగు నగరాల్లో విశ్వవిద్యాలయాలు, పరిశ్రమల ప్రతినిధులతో భేటీ
- 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమని స్పష్టీకరణ
- క్రీడలను కూడా ఆర్థిక వనరుగా మార్చే అవకాశం ఉందన్న లోకేశ్
- ఏపీకి ప్రయోజనకరమైన భాగస్వామ్యాలు వస్తాయని ధీమా వ్యక్తం
- నైపుణ్యాభివృద్ధి, ఆర్ అండ్ డీ రంగాలపై ప్రత్యేక దృష్టి



అమరావతి: ఏపీ ఐటీ, మానవ వనరులు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ తన ఏడు రోజుల ఆస్ట్రేలియా పర్యటనను విజయవంతంగా ముగించారు. నాలుగు నగరాల్లో సాగిన ఈ పర్యటన మిగతా.. 2లో

# ఏపీ తీరం వైపు దూసుకొస్తున్న తుపాను... కాకినాడ వద్ద తీరం దాటే ఛాన్స్



- ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం
- పశ్చిమ వాయవ్య దిశగా ఏపీ తీరం వైపు ప్రయాణం
- మంగళవారం నాటికి తీవ్ర తుపానుగా బలపడే అవకాశం
- మచిలీపట్నం-కళింగపట్నం మధ్య తీరం దాటే సూచన
- తీరం దాటే సమయంలో గంటకు 110 కి.మీ వేగంతో గాలులు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల సంస్థ హెచ్చరిక

# 'మొంథా' తుపాను వస్తోంది... అప్రమత్తంగా ఉండండి

## 'మొంథా' తుపాను ముప్పుతో ఏపీకి రెడ్ అలర్ట్ జారీ

- సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్
- అధికారులతో సీఎం చంద్రబాబు అత్యవసర టెలికాన్ఫరెన్స్
- ఈ నెల 28న కాకినాడ వద్ద తీరం దాటనున్న తుపాను
- గంటకు 110 కి.మీ వేగంతో పెనుగాలులు వీచే అవకాశం
- ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశం
- తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచన



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపై 'మొంథా' తుపాను విరుచుకుపడనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. యూఏఈ పర్యటన నుంచి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, తుపాను ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగాన్ని సన్నద్ధం చేశారు. ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని మిగతా.. 2లో

# దేశంలోనే తొలిసారిగా విమానం బ్లాక్ బాక్స్‌ను డీకోడ్ చేశాం

- మీరు ఎక్కడైనా భూమి ఇవ్వండి... అక్కడ మేం అత్యాధునిక విమానాశ్రయం నిర్మిస్తాం
- ఢిల్లీలో ఆధునికీకరించిన టెర్మినల్ 2ను ప్రారంభించిన మంత్రి రామ్మోహన్ నాయుడు
- 2047 నాటికి దేశంలో 350 విమానాశ్రయాలే లక్ష్యమని వెల్లడి
- ఏ-1-171 విమాన ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరుగుతోందని స్పష్టీకరణ




అమరావతి: "గత పదేళ్లలో దేశంలో ఎన్నో విమానాశ్రయాలను నిర్మించాం. ఈ విషయంలో మేం నిపుణులమయ్యాం. మీరు ఎక్కడైనా భూమి ఇవ్వండి, మేం అక్కడ అత్యాధునిక విమానాశ్రయాన్ని నిర్మిస్తాం" అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు. శనివారం నాడు ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆధునికీకరించిన మిగతా.. 2లో

## దేశంలోనే తొలిసారిగా విమానం

# బ్లాక్ బాక్స్‌ను డీకోడ్ చేశాం

మొదటి పేజి తరువాయి

విమానాశ్రయంలో ఆధునికీకరించిన టెర్మినల్ 2ను ఆయన ప్రారంభించారు. కాగా, విస్తరణ పనుల కోసం ఏప్రిల్ 2025 నుంచి మూసివేసిన ఈ టెర్మినల్, ఆదివారం తిరిగి కార్యకలాపాలు ప్రారంభించనుంది. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, భారత విమానయాన రంగంలో రాబోయే రోజుల్లో భారీ విస్తరణ చేపట్టనున్నట్లు తెలిపారు. 2047 నాటికి దేశంలో విమానాశ్రయాల సంఖ్యను 350కి పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 164 విమానాశ్రయాలు పనిచేస్తున్నాయని, రానున్న రెండు దశాబ్దాల్లో మరో 200 ఎయిర్‌పోర్ట్‌లను నిర్మించాలనే లక్ష్యంతో ఉన్నామని మంత్రి వివరించారు. "విమానాశ్రయాలను నిర్మించడం ఇప్పుడు పెద్ద సవాల్ కాదు, భారత్‌కు మరిన్ని విమానాలను తీసుకురావడం ఎలా అనేదే అసలైన సవాల్" అని ఆయన వ్యాఖ్యానించారు. ఢిల్లీ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ఏవియేషన్ హబ్‌గా మార్చే బృహత్తర ప్రణాళికలో టెర్మినల్ 2 ఆధునికీకరణ ఒక కీలకమైన ముందడుగు అని పేర్కొన్నారు. ఢిల్లీ విమానాశ్రయంపై ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగిన నేపథ్యంలో, దీని సామర్థ్యాన్ని 120 మిలియన్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. టెర్మినల్ 2 విస్తరణతో సుమారు 15 మిలియన్ల సీట్ల సామర్థ్యం పెరుగుతుందని అంచనా వేస్తున్నామన్నారు. దీంతో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ ప్రపంచంలోని ప్రతిష్ఠాత్మక '100 మిలియన్ ప్లస్' క్లబ్‌లో చేరింది. ప్రపంచవ్యాప్తంగా కేవలం ఆరు విమానాశ్రయాలకు మాత్రమే ఈ ఘనత ఉంది. ఏ-1 - 171 విమాన ప్రమాదంపై అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, దీనిపై 'సమగ్ర దర్యాప్తు' జరుగుతోందని, దానికి కచ్చితమైన కాలపరిమితి చెప్పలేమని అన్నారు. ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ (%×జూూ%) నిబంధనలకు అనుగుణంగా దర్యాప్తు చేస్తోందని వివరించారు. ఇదే సమయంలో, ప్రమాదానికి గురైన విమానం బ్లాక్ బాక్స్‌ను తొలిసారిగా భారత్‌లోనే డీకోడ్ చేశామని, ఇది దేశీయంగా సాధించిన ఒక పెద్ద సాంకేతిక విజయమని ఆయన వెల్లడించారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై బీఆర్‌ఎస్ ప్రత్యేక దృష్టి

మొదటి పేజి తరువాయి

ఉపఎన్నిక పూర్తయ్యేంత వరకు ఆయన హైదరాబాద్‌లోని నందినగర్‌లో ఉన్న తన నివాసంలోనే మకాం వేసి, ఎన్నికల సరళిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. నియోజకవర్గంలో ప్రచార బాధ్యతలను మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావులకు కేసీఆర్ అప్పగించారు. వారిద్దరి నేతృత్వంలో నియోజకవర్గవ్యాప్తంగా భారీ ఎత్తున రోడ్ షోలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సిట్టింగ్ స్థానాన్ని కోల్పోకూడదనే గట్టి పట్టుదలతో బీఆర్‌ఎస్ అధిష్ఠానం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది. కేసీఆర్ ప్రత్యక్ష పర్యవేక్షణతో జూబ్లీహిల్స్‌లో ఎన్నికల వాతావరణం మరింత వేడెక్కింది.

# దేశంలో మితిమీరిన వేగంతోనే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు

హైదరాబాద్: 'వేగంకన్నా ప్రాణం మిన్న'అంటూ రోడ్డు రవాణా శాఖ చేసే సూచనను ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు నడిపే డ్రైవర్లు గాలికొదిలేస్తున్నారు. ఇతర ట్రావెల్స్ బస్సులకన్నా ముందుగా గమ్యం చేరాలన్న ఆలోచనతో అతివేగంగా బస్సులను నడుపుతూ వాటిని మృత్యుశకటాలుగా మారుస్తున్నారు. ఏపీలోని కర్నూలు జిల్లా చిన్నటేకూరులో జాతీయ రహదారి 44పై శుక్రవారం తెల్లవారుజామున జరిగిన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ఘోర దుర్ఘటనే ఇందుకు తాజా నిదర్శనం. ముందు వెళ్తున్న బైక్‌ను బస్సు బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక దర్యాప్తు వెల్లడిస్తోంది. దేశవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో అత్యధికంగా మితిమీరిన వేగం కారణంగానే జరుగుతున్నట్లు రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 2022లో అతివేగం కారణంగా 72.26 శాతం (3,33,323) రోడ్డు ప్రమాదాలు జరగ్గా 2023లో 68.4 శాతం (3,22,795) ప్రమాదాలు జరిగాయి. రోడ్డు ప్రమాదాలకు అతివేగం తర్వాత డ్రంకెన్ డ్రైవింగ్, రాంగ్‌రూట్ డ్రైవింగ్, రెడ్‌లైట్ జంపింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ ఉన్నట్లు తేలింది. 2023లో నమోదైన గణాంకాల ప్రకారం బస్సులు ఢీకొనడం వల్ల దేశవ్యాప్తంగా 4,327 మంది మృత్యువాతపడ్డారు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం తెలంగాణలో 2023లో మొత్తం 16,916 రోడ్డు ప్రమాదాలు జరగ్గా 2024లో 18,991 రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయి.

రాత్రి వేళల్లో ప్రమాదాల తీవ్రత ఎక్కువ..

జాతీయ రహదారులపై దూర ప్రయాణాలు చేసే వాహనాలకు రాత్రివేళల్లో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని రోడ్డు భద్రతా నిపుణులు చెబుతున్నారు. మితిమీరిన వేగంతో వెళ్లే వాహనాలను అనుకోని పరిస్థితుల్లో అకస్మాత్తుగా అదుపులోకి తెచ్చే క్రమంలో ఈ తీవ్రత మరింత ఎక్కువగా ఉంటోందని వారు చెబుతున్నారు. హెచ్చరిక బోర్డుల ప్రకారం ఆ రోడ్డులో ఎంత వేగంగా వెళ్లాలి.. ఏ మలుపు వద్ద ప్రమాదాలకు ఆస్కారం ఉంటుందన్నది స్పష్టంగా ఉంటున్నా కొందరు వాహనదారులు పట్టించుకోవడం లేదు. అలాగే దూర ప్రాంతాలకు వెళ్లే వాహనాల్లో ఇద్దరు చొప్పున డ్రైవర్లు ఉంటున్నా కొన్నిసార్లు తెల్లవారుజామున నిద్రమత్తులోకి వెళ్లడం వల్ల రెప్పపాటులో భారీ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రయాణికులు సైతం ఆదమరిచి నిద్రపోయే సమయం కావడంతో ఏదైనా ప్రమాదం జరిగి మంటలు అంటుకొనే పరిస్థితి తలెత్తితే తప్పించుకునేందుకు చేసే ప్రయత్నంలో గందరగోళం నెలకొని ప్రాణనష్టం పెరుగుతోందని నిపుణులు పేర్కొన్నారు.

# వీడిన కర్నూలు బస్సు ప్రమాదం మిస్టరీ

కర్నూలు: తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదం నింపిన కర్నూలు బస్సు ప్రమాద దుర్ఘటన మిస్టరీ వీడింది. బస్సు ప్రమాదంపై పోలీసుల దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడయ్యాయి. వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో మంటలు చెలరేగి 19 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనం నడిపిన శివశంకర్ అనే యువకుడు కూడా మృతి చెందాడు. అయితే, బైక్‌పై శివశంకర్ వెనుక కూర్చున్న వ్యక్తిని ఎర్రిస్వామిగా పోలీసులు గుర్తించారు. అతన్ని పలు కోణాల్లో ప్రశ్నించి కీలక ఆధారాలు సేకరించారు. కేసు వివరాలను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మీడియాకు వెల్లడించారు. "శుక్రవారం జరిగిన బస్సు ప్రమాద ఘటన దర్యాప్తులో భాగంగా బైక్ నడుపుతూ చనిపోయిన శివశంకర్‌తో పాటు వెనుకాల కూర్చున్న వ్యక్తి ఎర్రిస్వామి అలియాస్ నానిగా గుర్తించాం. అతన్ని పలు కోణాల్లో విచారించాం. ఎర్రిస్వామి, పల్సర్ బైక్ నడుపుతున్న శివశంకర్ ఇద్దరూ కలిసి లక్ష్మీపురం గ్రామం నుంచి అర్ధరాత్రి దాటిన తర్వాత (సుమారు 2గంటలకు) తుగ్గలికి బయల్దేరారు. మార్గ మధ్యలో అర్ధరాత్రి 2.24 గంటలకు కియాషోరూమ్ సమీపంలోని ఉన్న పెట్రోల్ బంక్ వద్ద రూ.300 పెట్రోల్ పోయించుకున్నారు. అక్కడి నుంచి బయల్దేరిన కొద్ది సేపటికే చిన్నటేకూరు సమీపంలో శివశంకర్ బైక్ నడుపుతూ స్కిడ్ అయి.. రోడ్డుకు కుడివైపు ఉన్న డివైడర్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో శివశంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్‌పై వెనుక ఉన్న ఎర్రిస్వామి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. రోడ్డు మధ్యలో పడి ఉన్న శివశంకర్‌ను పక్కకు తీసి, బైక్‌ను తీద్దామనుకునే సరికి అంతలోనే వేగంగా వచ్చిన బస్సు బైక్‌ను ఢీకొని కొద్ది దూరం ఈడ్చు కెళ్లింది. బస్సు కింద మంటలు రావడంతో ఎర్రిస్వామి భయపడి అక్కడి నుంచి తన స్వగ్రామం తుగ్గలి వెళ్లి పోయాడు. బస్సు ప్రమాద ఘటనపై ఉలిందకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో తదుపరి విచారణ కొనగిస్తున్నాం" అని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు..

# త్వరలో 14వేల ఉద్యోగాలు.. నిరుద్యోగ మహిళలకు సీతక్క శుభవార్త!

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ మహిళలకు శుభవార్త చెప్పారు మంత్రి సీతక్క. అంగన్వాడి వ్యవస్థను బలోపేతం చేస్తే దిశగా అంగన్వాడీ హెల్పర్లు టీచర్ల నియామకాల పైన మంత్రి సీతక్క ముఖ్యమైన ప్రకటన చేశారు. మహిళా సాధికారతకు ప్రతీకగా నిలిచే అంగన్వాడి వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి త్వరలోనే జాబ్ నోటిఫికేషన్ ఇవ్వనున్నట్టు ఆమె తెలిపారు. మొత్తం అంగన్వాడీ సెంటర్లలో 14 వేలకు పైగా అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు నియామక ప్రక్రియ చేపట్టనున్నట్టు మంత్రి సీతక్క ప్రకటించారు. నియామకాలతో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ మెరుగుపడుతుందని, చిన్నారులకు, గర్భిణీ మహిళలకు, బాలింతలకు అందే సేవలు మరింత మెరుగుపడతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక అంగన్వాడి టీచర్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే వారు సంబంధిత గ్రామాలకు చెందిన మహిళలుగా ఉండాలని సీతక్క అన్నారు. వారి నివాస ధ్రువపత్రాన్ని తప్పనిసరిగా సమర్పించాలని సీతక్క పేర్కొన్నారు. ఈ నియామకాలకు సంబంధించిన పూర్తి విధివిధానాలను ప్రభుత్వం త్వరలోనే వెల్లడిస్తోందని సీతక్క తెలిపారు. నేడు టి జి పి ఎస్ సి ద్వారా కొత్తగా ఎంపికైన 181 మంది గ్రేడ్ వన్ సూపర్వైజర్లకు నియామక పత్రాలను అందజేసిన క్రమంలో మంత్రి సీతక్క ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం సూపర్వైజర్లకు నియామక పత్రాల అందుకున్న వారు ఒక్కొక్కరు 25 అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షించాలని తెలిపారు.పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత వీరిపైన ఉందని, చిన్నారులకు ప్రాథమిక విద్యను అందించడమే కాకుండా, పౌష్టికాహారం అందించి తెలంగాణ రాష్ట్రంలో పోషకాహార లోపాన్ని నిర్మూలించడంలో కీలక భూమిక పోషించాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తు అంగన్వాడి కేంద్రాల లోనే ఉందని చెప్పిన మంత్రి సీతక్క మహిళా సాధికారతకు, శిశు సంరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. చిన్నారుల కోసం ఆ పని చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణా మహిళా సాధికారతకు ఇందిరా గాంధీ బీజం వేశారని గుర్తు చేశారు. మహిళా శిశు సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చిన్నారుల కోసం 57 రకాల ఆట వస్తువులను యూనిఫామ్ లను అందిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని మంత్రి సీతక్క అన్నారు.

## 'మొంథా' తుపాను వస్తోంది...

# అప్రమత్తంగా ఉండండి

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. వాతావరణ శాఖ జారీ చేసిన రెడ్ అలెర్ట్‌ను ప్రస్తావిస్తూ, ఈ నెల 26, 27, 28, 29 తేదీల్లో తుపాను ప్రభావం రాష్ట్రంపై తీవ్రంగా ఉంటుందని సీఎం తెలిపారు. ముఖ్యంగా ఈ నెల 28వ తేదీ సాయంత్రం కాకినాడ సమీపంలో 'మొంథా' తీవ్ర తుపానుగా తీరం దాటుతుందని, ఆ సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని అంచనా వేస్తున్నట్లు వివరించారు. దీని ప్రభావం శ్రీకాకుళం నుంచి తిరుపతి వరకు ఉంటుందని, 80 నుంచి 100 మిల్లీమీటర్ల మేర భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ఇప్పటి నుంచే సమగ్ర సన్నాహక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. "ఈ విపత్తు సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడటం కంటే ముఖ్యమైనది ఏదీ లేదు. ప్రతి జిల్లా కలెక్టర్ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలి. తక్షణమే సహాయక చర్యలు చేపట్టేందుకు అవసరమైన వనరులను సమకూర్చుకోవాలి" అని చంద్రబాబు నిర్దేశించారు.

తీరప్రాంత ప్రజలకు తుఫాన్ తీవ్రతపై అవగాహన కల్పించి, వారిని సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలించే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సూచించారు. పరిస్థితులను బట్టి విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించే అధికారాన్ని కలెక్టర్లకే అప్పగించారు. అన్ని ప్రధాన, మధ్య తరహా జలాశయాల్లో నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించాలని, నీటి విడుదలను శాస్త్రీయ పద్ధతిలో చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు స్పష్టం చేశారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే ప్రభావిత ప్రాంతాలకు తరలించి, సహాయక చర్యలకు సిద్ధంగా ఉంచాలన్నారు. కాకినాడలో 'హాస్పిటల్ ఆన్ వీల్స్' సేవలను అందుబాటులో ఉంచాలని ప్రత్యేకంగా సూచించారు. ఆర్ అండ్ బీ, విద్యుత్, నీటిపారుదల, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, మొబైల్ టవర్స్, నిత్యావసరాల పంపిణీ వంటి అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. తుపాను ప్రభావిత జిల్లాలకు ప్రత్యేకంగా ఇన్‌ఛార్జి అధికారులను నియమించి, క్షేత్రస్థాయిలో నష్ట నివారణ చర్యలను పర్యవేక్షించాలని ఆదేశించారు.

## తెలంగాణలో ఫిబ్రవరి 25 నుంచే ఇంటర్ పరీక్షలు

తెలంగాణ: తెలంగాణలో ఈసారి ఇంటర్ పరీక్షలు ముందే జరగనున్నాయి. గతేడాది కన్నా పది రోజుల ముందే పరీక్షలు ప్రారంభించాలని ఇంటర్ బోర్డు ప్రతిపాదించగా.. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తాజా వివరాల ప్రకారం.. వచ్చే ఏడాది ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు పరీక్షలు జరగనున్నాయి. ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య ఈ రోజు మీడియా సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. ఇంటర్ పరీక్షల తేదీలతో పాటు సిలబస్‌లోనూ మార్పులు చేసినట్లు తెలిపారు. ఫస్టియర్ లో ల్యాబ్స్, ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ఉండనున్నాయి. ఇంటర్నల్ పరీక్షలకు 20, ఎక్స్‌టర్నల్ పరీక్షలకు 80 మార్కులు కేటాయించినట్లు అధికారులు తెలిపారు. కాగా, ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు మొత్తంగా 9.50 లక్షల మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ప్రాక్టికల్ పరీక్షలకు ప్రతిఏటా సుమారు 4.20 లక్షలకు పైగా విద్యార్థులు అటెండ్ అవుతుంటారు. ఈ ఏడాది కూడా అదే స్థాయిలో హాజరయ్యే అవకాశం ఉంది. ఈసారి ప్రాక్టికల్ పరీక్షలను గవర్నమెంట్ కాలేజీలలోనే నిర్వహించేలా బోర్డు ఏర్పాట్లు చేస్తోంది. దీనికి అనుగుణంగా ఇంటర్ ప్రాక్టికల్స్ షెడ్యూల్ ను రెడీ చేసింది.

## ఒక్క జిల్లాలోనే 222 టన్నుల బంగారం.. రాజస్థాన్‌లో బయటపడ్డ కొత్త గనులు!

ఢిల్లీ: దేశంలో అత్యధిక ఖనిజ సంపద కలిగిన రాష్ట్రాల్లో ఒకటైన రాజస్థాన్, ఇప్పుడు బంగారు నిల్వల విషయంలో మరోసారి వార్తల్లో నిలిచింది. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతమైన బన్స్‌వారా జిల్లాలో భారీగా బంగారు నిక్షేపాలు ఉన్నట్లు అధికారులు ధృవీకరించారు. ఈ ఆవిష్కరణతో బన్స్‌వారా.. దేశానికి కొత్త స్వర్ణ రాజధానిగా మారే అవకాశం ఉంది. జిల్లాలోని ఘటోల్ తెహసీల్ పరిధిలోని కంకారియా గ్రామంలో ఈ నిల్వలను గుర్తించారు. ఇప్పటికే ఇక్కడ ఉన్న భుకియా, జగ్‌పురా గనుల తర్వాత ఇది మూడో అతిపెద్ద బంగారు గనిగా నిలవనుంది. భూగర్భ శాస్త్రవేత్తలు జరిపిన సర్వేల ప్రకారం, కంకారియా ప్రాంతంలో దాదాపు 3 కిలోమీటర్ల మేర బంగారు ఖనిజం విస్తరించి ఉన్నట్లు బలమైన ఆధారాలు లభించాయి. ఈ ప్రాంతంలో మొత్తం 940.26 హెక్టార్ల విస్తీర్ణంలో 113.52 మిలియన్ టన్నుల బంగారు ఖనిజం ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ ఖనిజాన్ని శుద్ధి చేసిన తర్వాత సుమారు 222.39 టన్నుల స్వచ్ఛమైన బంగారం లభించవచ్చని నిపుణులు చెబుతున్నారు. రాజస్థాన్‌లో ఇప్పటివరకు వెలుగుచూసిన అతిపెద్ద బంగారు నిల్వల్లో ఇది కూడా ఒకటి కావడం గమనార్హం. కంకారియా-గారా ప్రాంతంలో బంగారంతో పాటు రాగి, నికెల్, కోబాల్ట్ వంటి ఇతర విలువైన ఖనిజాలు కూడా లభించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అన్ని అనుమతులు లభించి, మైనింగ్ కార్యకలాపాలు ప్రారంభమైతే, భారతదేశంలో బంగారం తవ్వకాలు జరిపే అతికొద్ది రాష్ట్రాల జాబితాలో రాజస్థాన్ కూడా చేరుతుంది. అంతేకాకుండా, భవిష్యత్తులో దేశం మొత్తం బంగారం డిమాండ్‌లో 25 శాతం వరకు ఒక్క బన్స్‌వారా జిల్లా నుంచే సరఫరా చేసే సామర్థ్యం ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇదిలా ఉండగా, గతంలో భుకియా-జగ్‌పురా మైనింగ్ బ్లాక్‌ల కోసం ప్రభుత్వం నిర్వహించిన వేలంలో గెలిచిన సంస్థ.. అవసరమైన హామీ మొత్తాన్ని జమ చేయడంలో విఫలమైంది. దీంతో ప్రభుత్వం ఆ లైసెన్స్‌ను రద్దు చేసింది. ప్రస్తుతం ఈ బ్లాక్‌ల కోసం మళ్లీ టెండర్ల ప్రక్రియ పూర్తి కాగా, నవంబర్ 3న బిడ్లను తెరవనున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అత్యధిక రెవెన్యూ వాటాను చెల్లించే సంస్థకు మైనింగ్ లైసెన్సును కేటాయించనున్నారు.

## లాలూ, రబ్రీ సర్కార్ వస్తే.. మళ్లీ ఆటవిక పాలనే

పాట్నా : బీహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్నకొద్దీ నేతల ప్రచారాలు కూడా ఊపందుకున్నాయి. నేడు ఖగారియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో బిజెపి సీనియర్ నేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రచార సభలో అమిత్‌షా ప్రతిపక్ష కూటమిపై దుమ్మెత్తిపోశారు. ప్రతిపక్ష మహాఘట్బంధన్‌కు ఓటువేస్తే ఆటవిక పాలనను కొనితెచ్చుకున్నట్లేనని ఓటర్లను షా హెచ్చరించారు. బీహార్‌లో ఎన్‌డిఎ సర్కారు అభివృద్ధి పథంలో నడిపించిందని, మళ్లీ అధికార కూటమినే గెలిపించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఆటవిక పాలన కావాలో, అభివృద్ధి పాలన కావాలో మీరే తేల్చుకోవాలని అన్నారు. లాలూ, రబ్రీదేవీల సర్కారు వచ్చిందంటే.. దాంతోపాటు జంగిల్‌రాజ్ కూడా వస్తుందని వ్యాఖ్యానించారు. ఎన్డీయేని గెలిపిస్తే అభివృద్ధి చెందిన బీహార్‌ను చూస్తారని చెప్పారు. ఈ మహాఘట్బంధన్, లఠ్బంధన్‌లు రికార్డు స్థాయిలో అవినీతికి పాల్పడ్డాయని షా ఆరోపించారు. 'వాళ్లు బీహార్‌ను అభివృద్ధి చేస్తారా..?' అని ప్రశ్నించారు. నయాపైసా కూడా అవినీతికి పాల్పడని నరేంద్రమోడీ, తీశ్‌కుమార్‌లతోనే బీహార్ అభివృద్ధి సాధ్యమని చెప్పారు.

## ఉద్యోగుల జీతాల చెల్లింపుపై తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు

హైదరాబాద్: కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల అక్టోబరు జీతాల చెల్లింపుపై తెలంగాణ ప్రభుత్వం (శనివారం) కీలక ఉత్తర్వులు విడుదల చేసింది. ఆధార్ లింక్ చేయని ఉద్యోగులకు జీతం చెల్లించొద్దని సర్కార్ నిర్ణయం తీసుకుంది. %×ఖీవీ×ూ% పోర్టల్‌లో ఆధార్ వివరాలు అప్‌డేట్ చేయకపోతే అక్టోబరు జీతం కట్ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరించింది. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ ఈ నిబంధన వర్తిస్తుందని రేవంత్‌రెడ్డి సర్కార్ స్పష్టం చేసింది. అక్టోబరు 25వ తేదీ అర్ధరాత్రి లోపు ఆధార్ అప్‌డేట్ తప్పనిసరి అని తేల్చిచెప్పింది. ట్రెజరీ, వర్క్స్ అకౌంట్స్, పే అండ్ అకౌంట్స్, ప్రభుత్వ శాఖలు, యూనివర్సిటీలు, కార్పొరేషన్లు, సొసైటీలు అందరూ పాటించాలని కాంగ్రెస్ సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. ఆధార్ లింక్ చేయని వారి అక్టోబరు జీతాలు నిలిపివేయాలని ఆదేశించింది. ఈ సర్క్యులర్‌పై ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా సంతకం చేశారు. ఈ ఆదేశాల ఉల్లంఘనపై తీవ్రంగా వ్యవహరిస్తామని తెలంగాణ ప్రభుత్వం హెచ్చరించింది.

## భారత్‌పై నోబెల్ గ్రహీత ప్రశంసలు.. ప్రధాని మోదీకి మరియా మచాడో ప్రత్యేక విజ్ఞప్తి!

2025 నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మరియు భారత ప్రజాస్వామ్యంపై ప్రశంసలు కురిపించారు. వెనిజులాలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం 20 సంవత్సరాలుగా కృషి చేస్తున్న కార్యకర్త మరియా కొరినా మచాడో. భారతదేశాన్ని గొప్ప ప్రజాస్వామ్యం, ప్రపంచానికి ఆదర్శంగా అభివర్ణించారు. ఒక టీవీ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో, భారతదేశం వెనిజులాకు ఒక ముఖ్యమైన భాగస్వామిగా మారగలదని అన్నారు. వెనిజులాలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ తర్వాత రెండు దేశాలు అనేక రంగాలలో కలిసి పనిచేయగలవని మచాడో అశాభావం వ్యక్తం చేశారు. "భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో మాట్లాడి త్వరలో స్వేచ్ఛాయుత వెనిజులాకు ఆహ్వానించాలనుకుంటున్నాను" అని మచాడో అన్నారు. భారతదేశ ప్రజాస్వామ్య పాత్రను ఆమె ప్రశంసించారు. ప్రజాస్వామ్యాన్ని బలంగా ఉంచడం చాలా ముఖ్యం అని అన్నారు. మహాత్మా గాంధీ అహింసా పోరాటం నుండి ప్రేరణ పొందడం గురించి మచాడో గొప్పగా చెప్పారు. "శాంతి బలహీనత కాదని మహాత్మ గాంధీ మొత్తం ప్రపంచానికి చూపించారు'' అని ఆమె అన్నారు. 2024లో వెనిజులాలో జరిగిన అధ్యక్ష ఎన్నికలను ప్రస్తావిస్తూ, ప్రతిపక్షం అఖండ విజయం సాధించిందని, కానీ నికోలస్ మదురో ప్రభుత్వం ఆ ఎన్నికలను రద్దు చేసిందని ఆమె అన్నారు. మదురోకు శాంతియుతంగా అధికారాన్ని వదులుకోవాలని వారు ప్రతిపాదించారని, కానీ మదురో నిరాకరించి దేశంపై కఠినమైన అణిచివేతను ప్రారంభించారని ఆమె అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన కీలక మిత్రులలో ఒకరని మచాడో అన్నారు. అంతర్జాతీయ మద్దతుతో, మదురో తన సమయం ముగిసిందని అర్థం చేసుకుంటారని, అతను శాంతియుతంగా అధికారాన్ని వదులుకోవాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. వెనిజులాలో ప్రజాస్వామ్యం పునరుద్ధరించిన తర్వాత, భారత కంపెనీలు ఇంధనం, మౌలిక సదుపాయాలు, టెలికమ్యూనికేషన్లలో పెట్టుబడులు పెట్టవచ్చని మచాడో భారతదేశానికి చెప్పారు. ప్రజాస్వామ్యం, మానవ హక్కులను సమర్థించే దేశాల జాబితాలో చేరాలని మచాడో భారతదేశాన్ని ఆహ్వానించారు.

# ఓటర్ల జాబితా సవరణపై సమీక్ష.. తెలంగాణలో ఎస్ఐఆర్

హైదరాబాద్,: హైదరాబాద్, రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న ప్రత్యేక విస్తృత ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై సన్నాహాలను ముఖ్య ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు , నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఈఓ సుధర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రత్యేక విస్తృత సవరణలో భాగంగా చేపట్టాల్సిన అన్ని కార్యక్రమాలు నిర్ణీత గడువులో పూర్తిచేయాలని, ముఖ్యంగా టేబుల్‌టాప్ వ్యాయామం వంటి పెండింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గం, పోలింగ్ స్టేషన్ వారీగా పురోగతిని సమీక్షిస్తూ, ఖచ్చితమైన , లోపరహిత ఓటర్ల జాబితా తయారీపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. తదుపరి సమీక్షా సమావేశం నవంబర్ 1, 2025న వీడియో కాన్ఫరెన్స్ రూపంలో నిర్వహించబడనుందని, అప్పటికి అన్ని పనులు పూర్తవ్వాలని ఆయన కలెక్టర్లను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఉప ముఖ్య ఎన్నికల అధికారి హరి సింగ్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇటీవల సుధర్శన్ రెడ్డి ఢిల్లీలో ప్రధాన ఎన్నికల కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన రెండు రోజుల జాతీయ సమావేశంలో పాల్గొన్నట్లు తెలిసింది. ఆ సమావేశంలో ఎన్నికల జాబితా నిర్వహణలో సాంకేతికత వినియోగం, పారదర్శకత పెంపు, ఓటర్ల సేవల మెరుగుదల మరియు ఉత్తమ పద్ధతుల అమలు వంటి అంశాలపై చర్చలు జరిగాయి. సీఈఓ సుధర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పారదర్శకంగా, తప్పులేని, సమగ్ర ఓటర్ల జాబితాను సిద్ధం చేయడం ఎన్నికల శాఖ యొక్క ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

## ఆ స్మగ్లర్లను చంపేస్తాం: డొనాల్డ్ ట్రంప్

అమెరికా: అమెరికా తమపై ఒక కొత్త యుద్ధాన్ని సృష్టిస్తోందని వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో తీవ్ర ఆరోపణలు చేశారు. కరేబియన్ సముద్రంలోకి అమెరికా తన విమాన వాహక నౌకను పంపడంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరాయి. మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకే ఈ చర్య అని పెంటగాన్ చెబుతున్నప్పటికీ, ఇది తమను లక్ష్యంగా చేసుకున్న బలప్రదర్శనే అని వెనిజులా భావిస్తోంది. శుక్రవారం టెలివిజన్‌లో ప్రసంగించిన మదురో "వారు మరో అంతులేని యుద్ధాన్ని సృష్టిస్తున్నారు. మేం దానిని నివారిస్తాం" అని అన్నారు. మరోవైపు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఈ ఉద్రిక్తతలను మరింత పెంచాయి. వెనిజులాలో మాదకద్రవ్యాల స్మగ్లర్లపై దాడులు చేయడానికి కాంగ్రెస్ నుంచి యుద్ధ ప్రకటన అవసరం లేదని చెబుతూ, "వారిని మేం చంపేస్తాం. వాళ్లు చచ్చిపోతారు" అని ట్రంప్ గురువారం విలేకరులతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. లాటిన్ అమెరికాలో 'నార్కో-టెర్రరిస్టుల'పై పోరు పేరుతో ఈ ఏడాది ఆరంభంలో ట్రంప్ ఈ సైనిక ఆపరేషన్‌ను ప్రారంభించారు. ఇందులో భాగంగా ఒక విమాన వాహక నౌక, ఎనిమిది యుద్ధ నౌకలు, పలు %ఖీ%-35 స్టెల్త్ ఫైటర్ జెట్‌లను కరేబియన్ ప్రాంతంలో మోహరించారు. మాదకద్రవ్యాల రవాణా మార్గాలను దెబ్బతీయడమే లక్ష్యమని అమెరికా అధికారులు చెబుతున్నారు. అయితే, ఇప్పటివరకు అమెరికా జరిపిన దాడుల్లో పది పడవలు ధ్వంసం కాగా, 40 మందికి పైగా మరణించారు. వీరిలో చాలామంది సాధారణ మత్స్యకారులేనని స్థానిక ప్రభుత్వాలు, మృతుల కుటుంబాలు ఆరోపిస్తున్నాయి. ఈ సైనిక మోహరింపును అమెరికా మరింత విస్తరిస్తోంది. వెనిజులా తీరానికి సమీపంలో ఉన్న ట్రినిడాడ్ అండ్ టొబాగోతో కలిసి సంయుక్త నౌకాదళ విన్యాసాలు నిర్వహించనున్నట్లు గురువారం ప్రకటించింది. అక్టోబర్ 26 నుంచి 30 వరకు యూఎస్ఎస్ గ్రేవ్లీ అనే గైడెడ్-మిస్సైల్ డిస్ట్రాయర్ పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లో నిలపనుండగా, అమెరికా మెరైన్లు స్థానిక దళాలకు శిక్షణ ఇవ్వనున్నారు.

## తెలంగాణకు భారీ వర్ష సూచన... ఐదు రోజుల పాటు అలర్ట్

తెలంగాణ: తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఐదు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడతాయని, కొన్ని చోట్ల భారీ వర్షాలు నమోదయ్యే సూచనలున్నాయని తెలిపింది. ఈ మేరకు శనివారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేసింది. అక్టోబర్ 26న ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి సహా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడనున్నాయి. అక్టోబర్ 27 నుంచి వర్షాల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి. ' అక్టోబర్ 28, 29 తేదీల్లో పెద్దపల్లి, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్‌తో పాటు పలు ఉమ్మడి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈదురు గాలులతో కూడిన వర్షాలు రాష్ట్రవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో నమోదవుతాయని పేర్కొంది. అక్టోబర్ 30 తర్వాత వర్షాల తీవ్రత క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని తెలిపింది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, ట్రాఫిక్‌కు అంతరాయం కలగడం, విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకొరిగే ప్రమాదం ఉందని హెచ్చరించింది. రైతులు, ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని, పాత భవనాలకు దూరంగా ఉండాలని సూచించింది. జిల్లా యంత్రాంగాలు అవసరమైన సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది.

## ఏపీ తీరం వైపు దూసుకొస్తున్న తుపాను... కాకినాడ వద్ద తీరం దాటే ఛాన్స్

అమరావతి: ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం క్రమంగా బలపడుతూ ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తోంది. ఇది మంగళవారం (అక్టోబర్ 28) రాత్రికి తీవ్ర తుపానుగా మారి, కాకినాడ సమీపంలో మచిలీపట్నం-కళింగపట్నం మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఈ నేపథ్యంలో కోస్తాంధ్ర జిల్లాల యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. శనివారం ఉదయం 8:30 గంటల సమయానికి ఈ వాయుగుండం పోర్ట్ బ్లెయిర్‌కు 440 కిలోమీటర్ల దూరంలో, విశాఖపట్నానికి ఆగ్నేయంగా 970 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ప్రస్తుతం గంటకు 7 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ వాయుగుండం రేపటికి (అక్టోబర్ 26) తీవ్ర వాయుగుండంగా, ఎల్లుండి (అక్టోబర్ 27) ఉదయానికి తుపానుగా మారనుంది. అనంతరం మరింత బలపడి మంగళవారం (అక్టోబర్ 28) ఉదయానికి తీవ్ర తుపానుగా రూపాంతరం చెందుతుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. తుపాను తీరం దాటే సమయంలో గరిష్ఠంగా గంటకు 90 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో, అప్పుడప్పుడు 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. "ప్రజలు, ముఖ్యంగా మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దు" అని ఆయన సూచించారు. కోస్తా తీర ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. కాగా, బంగాళాఖాతంలో ఏర్పడే ఈ తుపానుకు 'మొంథా' అని నామకరణం చేశారు. ఈ పేరును థాయ్ లాండ్ సూచించింది. థాయ్ భాషలో 'మొంథా' అంటే 'సువాసన వెదజల్లే అందమైన పువ్వు' అని అర్థం.

## ఆస్ట్రేలియా పర్యటన విజయవంతం... పూర్తి విశ్వాసంతో తిరిగి వస్తున్నా

రాష్ట్రానికి ఎంతో ఫలవంతంగా సాగిందని, త్వరలోనే కీలక భాగస్వామ్యాలు కుదరనున్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ పర్యటన ద్వారా ఎన్నో విషయాలు నేర్చుకున్నానని, చర్చలు ఫలించి ఏపీకి మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. ఆస్ట్రేలియా పర్యటన ముగిసిన సందర్భంగా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందించారు. "విశ్వవిద్యాలయాలు, ప్రముఖ పరిశ్రమలు, ఇండియా-ఆస్ట్రేలియా కౌన్సిళ్లు, సీఫుడ్ వాణిజ్య సంస్థలు, క్రీడా సముదాయాల ప్రతినిధులతో సమావేశమయ్యాను. ఈ పర్యటన ఎంతో లోతైన అవగాహనను ఇచ్చింది" అని వివరించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నామని, అందుకు అనుగుణంగా మానవ వనరులను బలోపేతం చేయడం, పరిశోధన-అభివృద్ధి (ఆర్ అండ్ డీ) రంగాన్ని ప్రోత్సహించడం, నైపుణ్యం గల యువతను తయారు చేయడం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనలో క్రీడారంగానికి ఉన్న ఆర్థిక ప్రాధాన్యతను కూడా గుర్తించినట్లు లోకేశ్ తెలిపారు. క్రీడలను కేవలం వినోదంగానే కాకుండా, బలమైన ఆర్థిక కార్యకలాపాలుగా మార్చడంలో అపారమైన అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఆస్ట్రేలియాలో జరిపిన చర్చలు త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌కు అర్థవంతమైన భాగస్వామ్యాలుగా మారతాయనే పూర్తి విశ్వాసంతో తిరిగి వస్తున్నానని లోకేశ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

# అమరవీరులకు చేతులెత్తి నమస్కరిస్తూ, క్షమాపణ కోరుతున్నా

మొదటి పేజి తరువాయి

పదేళ్ల పాలనలో తాను ఎంపీగా, ఎమ్మెల్సీగా ప్రజా సేవ చేశానని గుర్తు చేశారు. మంత్రి పదవి లేనందున తనకు అధికారికంగా సంతకం చేసే అవకాశం లేక అమరవీరుల కుటుంబాలకు పరిహారం విషయంలో న్యాయం చేయలేకపోయానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అమరవీరుల కుటుంబాల్లో కొందరికి మాత్రమే ప్రభుత్వం నుంచి డబ్బు అందిందని, మిగతా కుటుంబాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పలు అంతర్గత వేదికలపై ఈ విషయాన్ని తాను చాలాసార్లు లేవనెత్తానని, మిగతా అమరవీరుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందేలా చూడాలని కోరానని తెలిపారు. ఈ విషయంలో తాను తగినంత పోరాటం చేయలేదని, అమరవీరుల కుటుంబాలకు డబ్బులు అందేవరకూ పోరాడాల్సిందని చెప్పారు. అందుకే ఇప్పుడు అమరవీరుల కుటుంబాలకు క్షమాపణ చెబుతున్నానని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ప్రతీ అమరవీరుల కుటుంబానికీ రూ.కోటి చొప్పున అందజేయాలని రేవంత్ రెడ్డి సర్కారును కవిత డిమాండ్ చేశారు. అమరవీరుల స్థూపం సాక్షిగా పన్నెండు వందల అమరవీరుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున ఈ ప్రభుత్వం నుంచి ఇప్పిస్తానని, లేదంటే ప్రభుత్వాన్ని మార్చైనా సరే ఇప్పిస్తానని కల్వకుంట్ల కవిత ప్రమాణం చేశారు.

# 27న మిర్యాలగూడలో హమాలీ ఫెడరేషన్ జిల్లా మహాసభ.

కరపత్రం ఆవిష్కరణ.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు నల్లగొండ జిల్లా 4వ మహాసభలు మిర్యాలగూడ పట్టణంలోని ఎస్ ఎన్ డి ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం తెలంగాణ హాల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. శనివారం నల్గొండ పట్టణ ఎగుమతి దిగుమతి అమాలి కార్యాలయం దగ్గర మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రభుత్వ యేతర సంస్థలలో ఎగుమతి దిగుమతి పనులు నిర్వహిస్తున్న హమాలీల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న సిఐటియు సంఘం అని అన్నారు. ఎఫ్సిఐ, సివిల్ సప్లై, బజార్, మార్కెట్, బేవరేజెస్ ,ఎలక్ట్రిసిటీ స్టోర్, రైస్ మిల్, ఎస్ డబ్ల్యు సి, సి డబ్ల్యు సి, రైల్వే గుడ్ షేడ్స్, ఆర్టీసీ పోర్టర్స్, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్, ప్రయివేటు గోదాముల హమాలీ తదితర 18 రకాల హమాలీలందరితో కలిసి హమాలీ ఫెడరేషన్ ఏర్పాటు చేసుకొని అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. హమాలీల పోరాట ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, ఇల్లు లేని హమాలీలకు ఇండ్లు నిర్మించి హమాలీ కాలనీలు ఏర్పాటు చేస్తామని ప్రకటించిందని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ వెంటనే అమలు చేయాలని ఈ మహాసభలో పోరాట కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న హమాలీలను 4వ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీలకు పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా 50 సంవత్సరాలు నిండిన హమాలీలకు నెలకు తొమ్మిది వేల రూపాయల పెన్షన్ సౌకర్యాలు కల్పించే విధంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వానికి ఆదాయం సమకూరుస్తున్న హమాలీ కార్మికులకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు లేకపోవడంతో ప్రమాదాలు జరిగిన సందర్భంలో అనాధలుగా మారుతున్న పరిస్థితి ఉందని అన్నారు ఈ నేపథ్యంలో మిర్యాలగూడ పట్టణంలో జరుగుతున్న హమాలీ జిల్లా మహాసభలు జిల్లా వ్యాప్తంగా అన్ని రంగాల నుండి ఎంపిక చేసిన అమాలీలందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భీమగాని గణేష్, ఎలక్ట్రిసిటీ స్టోర్ అమాలి యూనియన్ అధ్యక్షులు కత్తుల యాదయ్య, పట్టణ ఎగుమతి దిగుమతి అమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఆవురేశు మారయ్య, కార్యదర్శి బొమ్మకంటి లక్ష్మీపతి, రతన్లాల్ ట్రాన్స్పోర్ట్ హమాలీ అధ్యక్షుడు జానయ్య, పజ్జూరి గిరి, వీరబాబు, వెంకన్న, జగదీష్, అశోక్ ,శంకర్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ సోమ గాని శంకర్ గౌడ్ సతీమణి మంజుల వాణి మృతి,

ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు.

కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్).శ్రీ రాఘవేంద్ర విద్య సంస్థల చైర్మన్ సోమగాని శంకర్ గౌడ్ సతీమణి సోమగాని మంజుల వాణి కొద్దిరోజుల క్రితం స్వరగస్థులైనరు. విదేశీ పర్యటనలోఉన్నందున ఆమె అంత్యక్రియల కార్యక్రమానికి హారుకాలేకపోయినందున తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నల్గొండ పట్టణంలోని శంకర్ గౌడ్ నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించి , వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కృష్ణా రెడ్డి , మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ అబ్బాగోని రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

## ఐడియాథాన్ ఫైనల్స్ లో పాల్గొంటున్న గీతం జట్లు



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాదులోని ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీహెచ్) లో నిర్వహిస్తున్న యూత్ స్పీక్, ఐడియాథాన్ 2025 ఫైనల్స్ లో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదుకు చెందిన 13 జట్లు పాల్గొంటున్నాయి. ఏఐఈఎస్ఈసీ (ఆచరణాత్మక అనుభవాల ద్వారా యువత తమ నాయకత్వ సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఒక ప్రపంచ వేదిక) సహకారంతో గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఈఈసీఈ విభాగం, జీ-ఎలక్ట్రా ప్రాథమిక ఎంపికను విజయవంతంగా పూర్తిచేశాయి. యువ ఆవిష్కర్తలకు ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను (ఎస్డీజీస్) పరిష్కరించే కార్యాచరణ పరిష్కారాలను ప్రతిపాదించడానికి దీనిని సంకల్పించారు. ఐఐటీహెచ్ లో జరిగే ఫైనల్స్ లో హ్యాకథాన్, నిపుణుల కార్యశాల, ప్యానెల్ చర్చలు, విలువైన నెట్ వర్కింగ్ అవకాశాలు ఉంటాయి. విద్యార్థులు పరిశ్రమకు సంబంధించిన అనుభవాన్ని పొందడానికి, వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించు కోవడానికి, ప్రపంచ వేదికపై గుర్తింపు పొందేందుకు ఇది తోడ్పడనుంది. గీతంలో జరిగిన ప్రాథమిక రౌండ్ పోటీలలో పలు విభాగాలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, వారి సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యం, స్థిరమైన అభివృద్ధి పట్ల నిబద్ధతను ప్రదర్శించారు.

## ఎస్ సి హాస్టల్స్ లో బీసీ విద్యార్థులను కోటా కి మించి తీసుకోవద్దు.

బీసీ సంక్షేమ సంఘం

జాతీయ అధ్యక్షులు గండిచెర్వు వెంకన్న గౌడ్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)నల్గొండ జిల్లా లో ఎస్. సి, హాస్టల్స్ లో బీసీ విద్యార్థులను ప్రతి హాస్టల్ లో 12 శాతం కంటే ఎక్కువ మంది విద్యార్థులను తీసుకోవొద్దని షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ శశికళ కి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.. ఈ సందర్భంగా ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు గండిచెర్వు వెంకన్న గౌడ్ మాట్లాడుతూ బీసీ హాస్టల్ లేని దగ్గర ఎస్. సి,హాస్టల్ లో ఎంత మందినైన బీసీ విద్యార్థులను తీసుకోవొచ్చు.. కానీ బీసీ హాస్టల్స్ ఉన్న దగ్గర కూడా ఎస్. సి,హాస్టల్స్ లో పరిమితికి మించి అనగా 12 శాతం కంటే ఎక్కువ మంది బీసీ విద్యార్థులను తీసుకొని మెనూ కూడా పాటించడం లేదు అని అన్నారు.. ఎస్. సి, హాస్టల్ లో ఎస్ .సి , విద్యార్థులకి అడ్మిషన్స్ లేవని చెప్పి పంపిస్తున్నారు. కానీ బీసీ విద్యార్థులను మాత్రం ఎంత మందినైన తీసుకుంటున్నారు .బీసీ విద్యార్థులను కోటా కి మించి తీసుకొని మెనూ పాటించకుండా విద్యార్థుల నోటికాడి ముద్దను లాగేసుకుంటున్నారని అన్నారు.. వెంటనే సోషల్ వెల్ఫేర్ డి .డి. శశికళ విచారణ జరిపి ఎస్ సి విద్యార్థులకి హాస్టల్స్ లో అడ్మిషన్స్ ఇవ్వాలని, బీసీ విద్యార్థులను బీసీ హాస్టల్స్ లోకి పంపించాలని, నల్గొండ పట్టణంలో 15 బీసీ బాలికల, బాలుర కళాశాలల హాస్టల్స్ ఉన్నాయి అని బీసీ విద్యార్థులను వెంటనే బీసీ హాస్టల్స్ లోకి పంపిచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బూడిద మల్లికార్జున్ యాదవ్ పాల్గొన్నారు..

## ఉత్తర భారతదేశ సోదరీ సోదరులకు ఛట్ పూజ శుభాకాంక్షలు

-తెలిపిన గూడెం మధుసూదన్ రెడ్డి, యాదగిరి యాదవ్

-ఛట్ పర్వదిన సందర్భంగా చెరుకు పంపిణీ



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గంలోని ఉత్తర భారతీయుల పవిత్ర పండుగ ఛట్ పూజను పురస్కరించుకుని సామాజిక సేవకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో విశేష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగలో ముఖ్యమైన భాగమైన చెరుకు (షుగర్‌కేన్) ను స్థానిక ఉత్తర భారతదేశ సోదరీ సోదరులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గూడెం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ..ఉత్తర భారతీయ సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఆచరించే ఛట్ పూజలో సూర్యభగవానునికి పూజలు అర్పించడం అనేది ప్రకృతి పట్ల కృతజ్ఞతా వ్యక్తీకరణ, ఈ పవిత్ర సందర్భంలో అందరికీ శుభాలు కలగాలని కోరుకుంటున్నాం అని తెలిపారు. మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ మాట్లాడుతూ..దేశంలోని సాంస్కృతిక వైవిధ్యంలో ఏకత అనే బలం ఉంది. ఉత్తర భారతదేశ భక్తులు మన తెలంగాణలో నివసిస్తూ ఈ విధంగా సంప్రదాయ పూజలు నిర్వహించడం మనందరికీ గౌరవకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడెం మధుసూదన్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘసేవకులు, ఉత్తర భారతీయ సమాజ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గూడెం మధుసూదన్ రెడ్డి, యాదగిరి యాదవ్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆనందం కలగాలని ప్రార్థించారు.

## సమన్వయం, ఏకాగ్రతతోనే సృజనాత్మకత

-గీతం విద్యార్థులకు నృత్య శిక్షణ



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): నృత్య సాధనలో సమన్వయం, ఏకాగ్రత, సృజనాత్మకత కీలకమని ట్రిపుల్ ఐటీ హైదరాబాదు అధ్యాపకుడు డాక్టర్ జయచంద్రన్ సురేంద్రన్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్‌లోని లలిత, ప్రదర్శన కళల విభాగం ఆధ్వర్యంలో కదలికల ఉద్యమం పేరుతో రెండు రోజుల నృత్య కార్యశాల జరిగింది. కాళ్ల స్థానం, కదలికల రీతులపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, నృత్యంలోని తార్కిక, గణిత నిర్మాణాల ద్వారా సౌందర్యాన్ని అర్థం చేసుకోవాలని డాక్టర్ జయచంద్రన్ సూచించారు. వివిధ శైలుల్లో స్వీయ సృజనాత్మకతను వ్యక్తపరచేలా విద్యార్థులను ప్రేరేపించారు. ఈ కార్యక్రమాన్ని విభాగ అధ్యాపకులు డాక్టర్ లలితా సింధూరి, పీ.బీ.వైష్ణవి సమన్వయం చేశారు. నృత్య కదలికలలో తర్కం, లయ, ఊహల సామరస్యాన్ని విద్యార్థులు అన్వేషించేలా ఈ కార్యశాల దోహదపడింది.

## మెడికల్ కాలేజీ భూ నిర్వాసితుల హైకోర్ట్ తీర్పు కాపీని మరియు కలెక్టర్ ఆఫీస్ ఇన్వార్డ్ లో అందజేత.



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:శనివారం బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్ అధ్యక్షతన ఉయ్యాలవాడ మెడికల్ కాలేజీ భూ నిర్వాసితుల పక్షాన హైకోర్ట్ ఇచ్చిన తీర్పు కాపీనీ నాగర్ కర్నూల్ ఆర్డీవో సురేష్ కి మరియు కలెక్టర్ ఆఫీస్ ఇన్వార్డ్ లో అందజేయడం జరిగింది. ఇ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ మాట్లాడుతూ ఉయ్యాలవాడ మెడికల్ కాలేజీ భూ నిర్వాసితులైన కాకునూరి మధు, తప్పేట రాములు, మిద్దె అలివేలలు ఆనాడు మెడికల్ కాలేజీ కోసం భూ సేకరణ జరిగిన తీరు, ఇచ్చిన నష్ట పరిహారం, భూ నిర్వాసితులను ఆదుకోవడంలో ఆనాడు ఉన్న ప్రభుత్వం విఫలం అయిందనీ హైకోర్ట్ తలుపు తట్టారని పేర్కొన్నారు. 3సం.రాల సుదీర్ఘ వాదనల తర్వాత హైకోర్ట్ భూ నిర్వాసితుల పక్షాన తీర్పు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు తగు రీతిలో స్పందించి ఉయ్యాలవాడ మెడికల్ కాలేజీ భూ నిర్వాసితులకు తగిన న్యాయం చేయాలనీ కోరినట్లు తెలిపారు. ఇందుకు గాను హైకోర్ట్ 4 వారాల గడువు ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు కాకునూరి మధు, తప్పేట రాములు, బిఎస్పీ రాష్ట్ర మాజీ ఈసీ మెంబెర్ పృథ్వీరాజ్, బిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సాయిబాబా లు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి.

అఖిల భారత రైతు-కూలీ సంఘం ( ఏ ఐ కె ఎమ్ ఎస్) డిమాండ్ .




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్). కట్టంగూరు మండల వ్యాప్తంగా అకాల వర్షాలతో ఐకెపి సెంటర్స్ వద్ద నిలువ ఉంచిన దాన్యాన్ని వెంటనే ప్రభుత్వం స్పందించి తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, ఐకెపి సెంటర్స్ వద్ద కనీస సౌకర్యాలు కల్పించని నిర్వాహకులపై చర్యలు తీసుకొని రైతాంగానికి న్యాయం చేయాలని అఖిల భారత రైతు- కూలీ సంఘం జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి, జిల్లా నాయకులు గజ్జి రవి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కట్టంగూరు మండల వ్యాప్తంగా ఉన్న ఐకెపి సెంటర్స్ ను ఏఐకేఎంఎస్ నాయకత్వం సందర్శించారు.అనంతరం మండల తహసీల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతే రాజు అంటూ, రైతే దేశానికి వెన్నెముక అంటూనే రైతాంగం నడ్డి విరుస్తున్నారని అన్నారు. నాలుగు రోజులుగా తుపాను కారణంగా కురుస్తున్న వర్షాలతో రైతు పండించిన పంట పూర్తిగా తడిసి ముద్దయిందని, మొలకలు వచ్చి రైతు అరిగోసుల పడుతున్నాడని వారు తెలిపారు. ఆరుగాలం కష్టపడి రైతు పంట పండిస్తే మద్దతు ధర కల్పించాల్సిన పాలకులు కనీసం పంటకు రక్షణ కల్పించలేకపోతున్నారని దుయ్యబెట్టారు. ఐకెపి సెంటర్ల వద్ద రైతులు పంటలు కాపాడుకోలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అధికారుల మాటలు కోటలు దాటుతున్నాయే తప్ప, పాలకుల చేతలు గడప దాటడం లేదని ఎద్దేవ చేశారు. ఐకెపి సెంటర్స్ లలో దాన్యం తడవకుండా పట్టాలు అందిచాలని డిమాండ్ చేశారు. రైతులు ఉండడానికి వేసి మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఏ ఒక్క ఐకెపి సెంటర్లో నిబంధనలు పాటించడం లేదని, కనీసం టోల్ ఫ్రీ సిస్టం పాటించడం లేదని తెలిపారు. ఈదులూరు, ఇటిపాముల ఐకేపీ లతో పాటు వివిధ గ్రామాలలో ఉన్న ఐకెపిలలో తప్పుడు తూకాలతో రైతులను మోసం చేస్తున్నారని వారు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా దాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, అధికారులు సమీక్ష చేసి వర్షాలతో తడిసి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, సన్నాలుకు 500 బోనస్ ను వెంటనే చెల్లించాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఏ.ఐ.కే.ఎం.ఎస్) బిరెడ్డి సత్తిరెడ్డి, అంబటి వెంకటేశం, కొండి యాదగిరి రెడ్డి, మామిడి ఎల్లయ్య, గజ్జి మల్లయ్య (మాజీ సర్పంచ్), బూరుగు సత్తయ్య, పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వి చారి, వెంకటయ్య, మల్లమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు



## హైటెన్షన్ వైర్ల కింద అక్రమ నిర్మాణాలు

అధికారుల నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలకు ముప్పు..మిద్దెల మల్లారెడ్డి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మాదాపూర్ డివిజన్‌లోని బిక్షపతి నగర్‌లో హైటెన్షన్ వైర్ల కింద ప్రభుత్వ భూమిపై ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం జరుగుతోంది. హైటెన్షన్ వైర్లకు 7, 8 మీటర్ల దూరం నుంచే ప్రమాదకర విద్యుత్ ప్రభావం ఉండే పరిస్థితులలో కూలీల ప్రాణాలు ప్రమాదం లో పడుతున్నాయి. జిహెచ్ఎంసి, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకపోవడం తీవ్ర నిర్లక్ష్యంగా భావించాల్సిన విషయం. ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని నిర్మాణాన్ని నిలిపివేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మహిళల మెడల నుండి బంగారు పుస్తెల తాళ్లు ఎత్తుకెళ్తూ, బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడు అరెస్ట్ .

నిందితుడు వద్దనుండి 15 లక్షలు విలువగల 9.5 తులాల బంగారు ఆభరణాలు, రెండు మోటార్ సైకిల్ స్వాధీనం.నల్లగొండ డి.ఎస్పీ,కే. శివరాం రెడ్డి.




హెూండా ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఒంటరి మహిళలను టార్గెట్ చేస్తూ వారి మెడలో నుండి బంగారు పుస్తెల తాళ్లను ఎత్తుకెళ్తు, బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని నార్కెట్ పల్లి పోలీసులు అరెస్టు చేసినట్లు నల్లగొండ డిఎస్పి కె శివరాంరెడ్డి వెల్లడించారు. శనివారం నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ నుండి మీడియాకు వివరాలు వెల్లడించారు. నిందితుని వద్ద నుండి 15 లక్షల విలువ గల 9.5 తులాల బంగారు ఆభరణాలు 02 మోటారు సైకిళ్ళ ను స్వాధీనం చేసుకున్నామన్నారు.నార్కట్పల్లి పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 359/2025 %ఖ/o% 304 (2) కేసు నమోదైనట్టు వెల్లడించారు.నిందితుడు బొలుగూరి శివ తండ్రి వెంకన్న,వయస్సు: 24 సంవత్సరాలు, వృత్తి. ఆటో డ్రైవర్, గ్రామము పులిపలుపుల, మునుగోడు మండలము, నల్గొండ జిల్లా. అని తెలిపారు ఈనెల 18న నార్కెట్ పల్లి మండలం దాసరిగూడెం గ్రామానికి చెందిన ఉప్పుల సునీత ఉదయం 10 గంటల సమయంలో తన పత్తి చేనులో పని చేసుకుంటూ ఉండగ ఆమె దగ్గరికి ఒక గుర్తు తెలియని వ్యక్తి బైక్ పై వచ్చి, బైక్ దిగి ఆమెను మాటల్లో పెట్టి, మెడలో ఉన్న 03 తులాల పుస్తెల తాడును లాక్కొని వెళ్లడానికి ప్రయత్నిస్తుండగా అమె గట్టిగా అరుస్తూ అతనిని పట్టుకొనే ప్రయత్నం చేస్తున్న సమయం లో అటుగా వెళ్తున్న పొలగాని సైదులు , ఉప్పుల మోహన్ రెడ్డి లు అతనిని పట్టుకొని పోలీసులకు సమాచారం అందుంచడంతో వెంటనే నార్కట్ పల్లి పోలీసులు అక్కడకి చేరుకొని అతన్ని అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఇట్టి సంఘటన పై నార్కెట్ పల్లి పోలీసు స్టేషన్ లో బాధితురాలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది. నల్గొండ ఎస్పి. శరత్ చంద్ర పవార్ సూచనల మేరకు, నల్గొండ డి.ఎస్.పి .కె. శివరాం రెడ్డి పర్యవేక్షణలో,నార్కెట్ పల్లి సి ఐ కె. నాగరాజు ఆద్వర్యంలో నార్కెట్ పల్లి ఎస్ఐ డి.క్రాంతి కుమార్ వారి సిబ్బంది ఇట్టి కేసులో సమగ్ర విచారణ చేపట్టి ఇట్టి కేసుతో పాటు ఏడు (5 స్నాచింగ్, 2 బైక్ దొంగతనం) కేసులను త్వరితగతిన చేదించడమైనది. ఇట్టి చైన్ స్నాచింగ్ కేసు దర్యాప్తులో భాగంగా పైన తెలిపిన నిందితుడిని విచారించగా నేరస్తుడు, చెడు వ్యసనాలకు బానిసై జులయిగా తిరుగుతూ చైన్ స్నాచింగ్ మరియు బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఆ క్రమంలోనే 1) నల్లగొండ రూరల్ మండలంలో మీరులోని గూడెం %ఎ/శీ% అప్పాజీపేట(%జ%), 2) చర్లపల్లి గ్రామము, 3) మునుగోడు మండలంలో కల్వలపల్లి గ్రామములో, 4) నార్కెట్ పల్లి మండలంలో, చెరువుగట్టు జాతర సందర్భంగా చెరువుగట్టు జాతరలో,5) పోతినేనిపల్లి గ్రామములో గొలుసు దొంగ తనాలకు పాల్పడినాడు. అంతకు ముందు 6) సాక్షి ఆఫీస్ అర్జాలబావి వద్ద పల్సర్ 220 బైక్ మరియు 7) నార్కట్ పల్లి ఫ్లై ఓవర్ దగ్గర స్పెండర్ ప్లస్ బైక్, దొంగతనం చేయడం జరిగింది, ఆ రెండు మోటార్ సైకిళ్ళ లను ఉపయోగించి ఒంటరిగా వెళ్ళే మహిళలనే టార్గెట్ చేస్తూ వారితో మాటలు కలిపి వారి మెడలో ఉన్న బంగారం పుస్తెల తాడు/గొలుసులు లాక్కొని బైక్ పై పారిపోయేవాడు అని తెలిపారు . అతని ఒప్పుకోలు ప్రకారంగా అతని నుండి నుండి 9.5 తులాల బంగారు ఆభరణముల , దొంగతనం చేయడానికి ఉపయోగించిన 02 మోటార్ సైకిళ్ళ లను స్వాధీనం చేసుకోనైనది. నిందితుడు పాల్పడిన కేసులు వివిధ పోలీస్ స్టేషన్లో 8 ఉన్నట్లు వివరించారు.గతం లో కూడా ఇట్టి నేరస్తుని పైన చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో పోస్కో తీసుకున్న కేసు నమోదైనది అని తెలిపారు . నేరస్తుల వద్ద నుండి స్వాదీన పర్చుకున్నవి: అతని నుండి నుండి 9.5 తులాల దొంగతనం చేయడానికి ఉపయోగించిన 02 మోటార్ సైకిళ్ళ లను పోలీస్ వారు స్వాధీనం చేసుకోవడం జరిగింది అనే వీటి విలువ విలువ 15.35లక్షలు అని తెలిపారు.ఈ కేసును నార్కెట్ పల్లి సి.ఐ, కె. నాగరాజు ఆధ్వర్యంలో, సమగ్ర విచారణ చేపట్టి నిందితుని వద్ద నుండి బంగారు ఆభరణాలు రికవరీ చేసిన నార్కెట్ పల్లి ఎస్.ఐ, డి. క్రాంతి కుమార్ , వారి సిబ్బంది ఎ ఎస్ ఐ ఆంజనేయులు, హెచ్ సి జవహర్, బి. రమేష్, ఎస్, డి . జానీ పాషా, కె. సత్యనారాయణ, బండి గిరి బాబు, సి హెచ్. క్రిష్ణ, కె .సురేష్ గౌడ్ లను నల్లగొండ ఎస్పీ . శరత్ చంద్ర పవార్, అబినందించడం జరిగినది.

## నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని కాటి కాపరులతో మున్సిపల్ కమిషనర్ సమావేశం



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో గల స్మశాన వాటికల్లో ఇష్టారీతిన డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రజల నుంచి కంప్లైంట్స్ వస్తున్న నేపథ్యంలో పురపాలక సంఘ పరిధిలోని కాటికాపరులతో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముస్తాక్ అహ్మద్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారితో ప్రజల నుంచి ఇష్టారీతిన డబ్బులు వసూలు చేయవద్దని , అలా చేసిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు . స్మశాన వాటికలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నా కూడా కమిషనర్ దృష్టికి తీసుకురావాలని చెప్పడం జరిగింది. ఈ మీటింగ్ లో వారితో కమిషనర్ తో పాటు సానిటరీ సూపర్వైజర్ గడ్డం శ్రీనివాస్ , సానిటరీ ఇన్స్పెక్టర్ నంద్యాల ప్రదీప్ రెడ్డి కూడా పాల్గొనడం జరిగింది.

## అర్హులైన ప్రతి వికలాంగులకు యూడిఐడి కార్డులు అందించేలా చర్యలు తీసుకోవాలి.

సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్.



నిర్మల్ : లోకల్ గైడ్ : అర్హులైన ప్రతి వికలాంగులకు యూడిఐడి కార్డులు అందించేలా చర్యలు తీసుకోవాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ అధికారులను ఆదేశించారు శనివారం ఆమె అన్ని జిల్లాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లతో యూడిఐడి కార్డుల మంజూరుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సెర్ప్ సీఈవో మాట్లాడుతూ, వికలాంగుల ధృవీకరణ కోసం చేపట్టే శిబిరాలను పకడ్బందీగా నిర్వహించాల్సిందిగా సూచించారు. శిబిరాలు నిర్వహించే ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు, వికలాంగులకు తగిన సౌకర్యాల ఏర్పాటుకు జిల్లా వారీగా రూ.10 లక్షల చొప్పున నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ నిధులను సమర్థంగా వినియోగించి వికలాంగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. అర్హులైన ప్రతి వికలాంగునికి ధ్రువీకరణ పత్రం అందేలా చర్యలు తీసుకోవాలని, దీని ద్వారా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు వారికి సులభంగా అందుతాయని వివరించారు. జిల్లాల వారీగా జరుగుతున్న శిబిరాల వివరాలు, హాజరైన వికలాంగుల సంఖ్య తదితర అంశాలపై అదనపు కలెక్టర్లతో సమీక్ష జరిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు శిబిరాలను స్వయంగా పర్యవేక్షించాలని, స్లాట్ బుక్ చేసుకున్న ప్రతి వికలాంగునికి శిబిర వివరాలు ముందస్తుగా తెలియజేయాలని ఆదేశించారు. ఇందుకోసం స్వయం సహాయక సంఘాల సహకారం తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, జిల్లాలో వికలాంగుల ధ్రువీకరణ శిబిరాలను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నెలకు సుమారు 12 శిబిరాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటివరకు 960 యూడిఐడి కార్డులు అర్హులకు అందజేసినట్లు తెలిపారు. దశలవారీగా అర్హులైన ప్రతి వికలాంగునికి కార్డులు అందించే చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు.వికలాంగులందరూ శిబిరాలకు హాజరయ్యేలా గ్రామీణాభివృద్ధి, సంక్షేమ, వైద్య, ఆరోగ్య శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో గ్రామీణాభివృద్ధి సంస్థ, సంక్షేమ శాఖ, వైద్య శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు, క్రమశిక్షణ, అంకితభావం, సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి..

ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్




నిర్మల్ : లోకల్ గైడ్ :ప్రభుత్వ డిగ్రీ కళాశాల భైంసా ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో వాటోలి గ్రామంలో తేదీ 25 అక్టోబర్ 2025 నుండి తేదీ 31 అక్టోబర్ 2025 వరకు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు నిర్వహిస్తున్నా కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూఎన్ఎస్ఎస్ అంటేనే సామాజిక సేవ అంకితభావం క్రమశిక్షణ నిస్వార్థ సేవ అన్నది ముఖ్య ఉద్దేశమని, నాకోసం కాదు మీకోసం అన్న నినాదంతో స్వచ్ఛందంగా వాలంటీర్లు వివిధ గ్రామాలకు వెళ్లి సేవ చేయడమనేటువంటిది అభినందనీయమని తెలిపారు. దీని ద్వారా విద్యార్థులు గ్రామాలలోని లోటుపాట్లను కనుగొంటూ, వారిలో వివిధ అంశాల ద్వారా గ్రామాలలో అవగాహన కల్పించడం అనేది ప్రశంసించదగిన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కర్రోల్ల బుచ్చయ్య మాట్లాడుతూ కళాశాల విద్యార్థులలో క్రమశిక్షణతో పాటు క్యాంపస్ టు విలేజ్ అన్న నినాదంతో గ్రామ చైతన్యంలో భాగంగా ఈ వాటోలి గ్రామాన్ని ఎన్నుకొని గ్రామంలో విద్యార్థుల సేవలు ఏ విధంగా అవసరము అని తెలుసుకొని స్వచ్ఛభారత్ తో పాటు నాటడం మరియు సర్వే ద్వారా గ్రామంలో యువతలో చైతన్యం కలిగిస్తూ ఉద్యోగ ఉపాధి రంగాల్లో చైతన్యాన్ని కలిగిస్తూ ప్లాస్టిక్ నివారణతో పాటు నీ ఏడు రోజులలో ప్రతిరోజు మధ్యాహ్నం వివిధ అత్యున్నత డాక్టర్లను మరియు మోటివేషన్ స్పీకర్లను అలాగే యోగా ఇన్స్ట్రక్టర్లను లీగల్ అవేర్నెస్ను లాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో అవగాహన కల్పిస్తూ అనేక కార్యక్రమాల్ని చేపట్టడం జరుగుతుందని అలాగే వివిధ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వివిధ సామాజిక సాంస్కృతిక అంశాలలో చైతన్యవంతమైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్-ఎస్ సమన్వయకర్తలు అరె రాజు డాక్టర్ ఓం ప్రకాష్ , వైస్ ప్రిన్సిపాల్ రఘునాథ్ అలాగే సీపీడీసీ ప్రెసిడెంట్ డాక్టర్ నగేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ గంగాధర్, బాజీరావు పాటిల్, మనోజ్ గ్రామ మాజీ సర్పంచ్ సచిన్ ఈ కార్యక్రమంలో ఇంకా అధ్యాపకులు డా భీమ్రావు డా పిజిరెడ్డి యు రవికుమార్ డా శంకర్ గుంత సుధాకర్ డా సంతోష్ కుమార్ డా నహె దా డా కల్పన దివ్య రామ్మోహన్ సురేందర్ రాజయ్య మజర్ అబ్దుల్లా కిషన్ శ్రావణ్య అర్షియ ఉజ్మ వాహిద్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థిని , విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో సుభాస్ హెయిర్ సలోన్ ను

-ప్రారంబించిన మారబోయిన..రవి యాదవ్





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని శివాజీ నగర్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన సుభాస్ హెయిర్ సలోన్ ప్రారంభోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి సలోన్‌ను ప్రారంభించారు. సలోన్ యజమాని జగదీష్ స్వయంగా రవి యాదవ్ ని ఆహ్వానించగా ఆయన ఆహ్వానాన్ని స్వీకరించి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తూ వ్యాపారాలు ప్రారంభించడం ఎంతో ఆనందదాయకం. ఇలాంటి చిన్న వ్యాపారాలు సమాజ ఆర్థికాభివృద్ధికి తోడ్పడతాయి. జగదీష్ మరింత విజయాలు సాధించాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియ జేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అభిమానులు, వ్యాపారవేత్తలు, బీఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్సీ ఎస్సీ) భద్రతా

-ఆరోగ్య సదుపాయాల విస్తరణకు ప్రాధాన్యం



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్సీ ఎస్సీ) వార్షిక సాధారణ సమావేశం టీ-హబ్‌లో జరిగింది. సైబరాబాద్ పోలీసు కమిషనర్ ఎస్సీ ఎస్సీ ఛైర్మన్ అవినాష్ మోహంతీ అధ్యక్షత వహించారు. వివిధ సంస్థల ప్రతినిధులతో పాటు అన్ని డీసీపీలు పాల్గొన్నారు.మహిళలు, పిల్లలు, యువత భద్రత, సైబర్ సెక్యూరిటీ, రోడ్డు భద్రత, ఆరోగ్య పరిరక్షణ అంశాలపై చర్చించారు. సంగమిత్ర, సురక్షా కవచ కార్యక్రమాలను పాఠశాలలు, కళాశాలలకు విస్తరించేందుకు నిర్ణయించారు. ప్రాజెక్ట్ ప్రొటెక్ట్ ద్వారా 25 లక్షల మందికి సైబర్ అవగాహన కల్పించినట్లు తెలిపారు. సిసి టివి కెమెరాలను 300 నుండి 2,500కు పెంచనున్నారు. రోడ్డు భద్రత విభాగం ట్రాఫిక్ మార్షల్‌ల సంఖ్యను పెంచి కార్‌పూలింగ్, ఎలక్ట్రానిక్ సర్వైలెన్స్ ప్రోత్సాహంపై దృష్టి సారించింది. హెల్త్‌కేర్ విభాగం హెచ్ పి విటీకాలు, ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు చేపట్టనుంది. ప్రమాదంలో ప్రాణం కాపాడిన ట్రాఫిక్ మార్షల్ శివ కె.యాదవ్‌ను సత్కరించారు. ఎస్సీ ఎస్సీ హైదరాబాదును భద్రమైన, వ్యాపారానుకూల నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుందని అధికారులు పేర్కొన్నారు.

## హుజూర్నగర్ జాబ్ మేళా భారతదేశం లోనే అరుదైన కార్యక్రమం .

## రాష్ట్ర పౌరసరఫరాలు నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ కుమార్ రెడ్డి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్) హుజూర్నగర్ జాబ్ మేళా భారతదేశం లోనే అరుదైన కార్యక్రమం అని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సుమారు 275 కంపెనీలు హుజూర్నగర్ కు వచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే పేరుపొందిన కంపెనీలు ఈ జాబ్ మేళాకు హాజరయ్యాయని తెలిపారు.శనివారం అయన సూర్యాపేట జిల్లా, హుజూర్నగర్ లో మెగా జాబ్ మేళా ప్రారంభించిన అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మెగా జాబ్ మేళాకు రావాల్సిందిగా తాను స్వయంగా కంపెనీల ప్రతినిధులతో మాట్లాడటం జరిగిందని ,ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విస్తృత ప్రచారం




కల్పించామని, అందుకు తగ్గట్టుగానే భారీ స్పందన వచ్చిందని, ఇందుకు సహకరించిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలన్న విషయం పై ప్రత్యేక శ్రద్ధ వహించిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని పోస్టులు నింపాలనే దృఢ సంకల్పంతో ఉన్నారని, అందులో భాగంగానే పబ్లిక్ అండర్ టేకింగ్స్ లో రాష్ట్ర వ్యాప్తంగా 20 నెలల కాలంలో 75000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే,ఈ జాబ్ మేళా ద్వారా ప్రైవేట్ రంగంలో సైతం పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో జాబ్ మేళా నిర్వహించామని తెలిపారు .గ్రామీణ ప్రాంతంలో సరైన ఉద్యోగ అవకాశాలు లేకపోవడం, తెలుగు మీడియం లో చదవడం వల్ల గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు అవకాశాలు తక్కువగా ఉంటాయని,ప్రత్యేకించి తండాలు, హరిజన ,గిరిజన, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు తక్కువగా ఉన్నాయని చెప్పారు. ఈ జాబ్ మేళా ద్వారా గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఎక్కువ ఉద్యోగాలు కల్పించే అవకాశం దొరికిందని, ఇలాంటి జాబ్ మేళాల ద్వారా ప్రజల జీవితాల్లో సమూల మార్పులను తీసుకురావచ్చని, ఉద్యోగాలు కల్పించడం ద్వారా కుటుంబాలు బాగుపడతాయని ఆయన అన్నారు. జాబ్ మేళాను విజయవంతం చేయడంలో డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఆఫ్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ, సింగరేణి కాలరీస్, జిల్లా యంత్రాంగం, ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగాలు, సహకరించిన అందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 275 కంపెనీలు, 40 వేల మందికి ఇంటర్వ్యూలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని ,తమ ప్రభుత్వం ప్రైవేటు ద్వారా ఉద్యోగాలు కల్పించేందుకు చేస్తున్న కృషికి ఇది నిదర్శనం అని అన్నారు.ఇంటర్వ్యూలకు హాజరైన వారు ఉద్యోగాల్లో చేరేవరకు తాము నిరంతరం పర్యవేక్షిస్తామని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సర్వోత్తమ రెడ్డి ,తదితరులు ఉన్నారు.

## గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడే ధ్యేయంగా హుజూర్నగర్లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నాం

తాము తలపెట్టిన జాబ్ మేళా విజయవంతమైన అందుకు సంతోషం.

రాష్ట్ర నీటిపారుదల పౌరసర పరాల శాఖ మంత్రి నలమాల ఉత్తంకుమార్ రెడ్డి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా హుజూర్నగర్ లో మెగా జాబ్ మేళాను నిర్వహించినట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. తాము తలపెట్టిన జాబ్ మేళా విజయవంతమైనందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణలో పట్టణ ప్రాంతాల కన్నా గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని భావించామని, అందుకే హుజూర్నగర్ లాంటి గ్రామీణ ప్రాంతంలో ఈ జాబ్ మేళాను నిర్వహించినట్లు చెప్పారు. శనివారం అయన సూర్యాపేట జిల్లా, హుజూర్నగర్ లోని పెర్ల్



ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్లో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ హుజూర్నగర్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళా ఇప్పటివరకు ఎక్కడ నిర్వహించలేదని, తెలంగాణలోనే ఇది అతి పెద్ద జాబ్ మేళా అని అన్నారు. దీనివల్ల హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గాలు,ఉమ్మడి నల్గొండ జిల్లా నిరుద్యోగులకు ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయని, కంపెనీలు అక్కడికక్కడే ఉద్యోగాలలో నియమిస్తూ ఆఫర్ లెటర్లు కూడా ఇచ్చాయని తెలిపారు. నీళ్ల ,నిధులు, నియామకాలు అనే మూడు అంశాలపై తెలంగాణ వచ్చిందని, దానిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని ,అందులో భాగంగా ఇప్పటివరకు ప్రభుత్వ రంగంలో 75 వేల ఉద్యోగాలు కల్పించామని, ప్రైవేట్ సెక్టార్లో సైతం పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఇచ్చేందుకు ఈ జాబ్ మేలాను చేపట్టినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ మాట్లాడుతూ రెండు రోజులపాటు నిర్వహించే మెగా జాబ్ మేళాలో సుమారు 275 కంపెనీలు పాల్గొని గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని, ముఖ్యంగా డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ, సింగరేణి కాలరీస్ సహకారంతో ఈ జాబ్ మేళా ఏర్పాటు చేశామని, ఐటి, సర్వీస్ సెక్టార్, మ్యానుఫ్యాక్చరింగ్, ఆటోమొబైల్, ఫార్మా, సిమెంట్ తదితర కంపెనీలన్నీ హుజూర్నగర్ కు వచ్చి గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని తెలిపారు. శుక్రవారం నాటికి జాబ్ మేళాకు 40,000 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని రెండు రోజులపాటు జాబ్ మేళా నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిర్ణయం మేరకు నిర్ణయించడం జరిగిందని అందుకు తగ్గట్టుగానే అభ్యర్థులకు భోజన ,వసతి సౌకర్యాలు కల్పించామని చెప్పారు. అభ్యర్థులందరూ ప్రశాంతంగా జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగాలు పొందాలని అన్నారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ డైరెక్టర్ రాజేశ్వర్రెడ్డి ,సింగరేణి కాలరీస్ సంస్థ హెచ్ఆర్ మేనేజర్ చంద్ర మాట్లాడారు . మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సూర్యాపేట, నల్గొండ, ఖమ్మం జిల్లాల ఎస్పీలు, అదనపు కలెక్టర్ సీతారామ రావు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా మంత్రి ఆయా కంపెనీల ద్వారా ఉద్యోగాలు పొందిన నిరుద్యోగులకు జాబ్ ఆఫర్ లెటర్ లను అందజేశారు.




## డయల్ 100 ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):డయల్ 100 ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని కాకతీయ విశ్వవిద్యాలయము సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులు పాల్గొన్న ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా సుధీర్ఘ కాలంగా పెండింగ్‌లో వున్న కేసులను సమీక్ష జరిపడంతో పాటు పెండిగ్ కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు కేసుల పరిష్కారం కోసం అధికారులు తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్ల కఠినంగా వ్యవహారిస్తూనే వారి కదలికలు, స్థితి గతులపై నజర్ పెట్టాలని, గత కొద్ది కాలంగా రౌడీ షీటర్లు స్థానికంగా లేకుంటే, అతను ప్రస్తుతం నివాసం వుంటున్న ప్రాంతానికి చెందిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని. చోరీలకు పాల్పడిన నిందితులతో పాటు, గంజాయి విక్రయాలకు పాల్పడే వారిపై హిస్టరీ షీట్లను తెరవాలని. సైబర్ నేరాల్లో కేవలం బాధితులు నష్టపోయిన సొమ్మును తిరిగి ఇప్పించడమే కాకుండా, నిందితుడి పట్టుకొనేందుకు స్టేషన్ అధికారులు కృషి చేయాలని, పాక్సో కేసుకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలన్ని గడువు లోపు పూర్తి చేయాలని. రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ అధికారిగా ఎస్. ఐ స్థాయి అధికారి తప్పక విధులు నిర్వర్తించాలని, ట్రాఫిక్ పోలీసుల తరహాలోనే స్టేషన్ అధికారులు తమ పరిధిలో పెండింగ్ లో వున్న ట్రాఫిక్ జరిమానాదారులకు ఫోన్ చేసి జరిమానా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని. చోరీ కేసుల్లో రికవరీ శాతాన్ని పెంచాలని, చోరీలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడం కోసం ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయడంతో పాటు నిందితులు దేశంలో ఎక్కడ వున్న అరెస్టు చేసేందుకు పోలీస్ అధికారులు ప్రణాళికను రూపోందించుకోవాలని, కేసుల్లోని నిందితులను అరెస్టు చేయడంలో స్టేషన్ అధికారులు అలసత్వం వహించోద్దని, నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల భాగస్వామ్యం తో సిసి కెమెరాల ఏర్పాటుకై కృషి చేయడంతో సిసి కెమెరాల వినియోగం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ముఖ్యంగా నిందితులకు కచ్చితంగా శిక్ష పడే రీతిలో పోలీస్ అధికారులు దర్యాప్తు చేపట్టాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో నేర చరిత్ర వున్న వ్యక్తుల ప్రస్తుత స్థితిగతులపై వివరాలు అందుబాటులో వుందాలని, ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్ కేసులను ట్రాఫిక్ పోలీసులతో పాటు, లా అండ్ ఆర్డర్ పోలీసులు నమోదు చేయాల్సి వుంటుందని. పోలీస్ స్టేషన్లలో ఆహ్లాదకరమైన వాతవరణం కోసం మొక్కల పెంపకంతో పాటు స్టేషన్ పరిసరాల్లో పరిశుభ్రంగా వుంచాలని ఇందుకోసం ప్రతి శుక్రవారం పోలీస్ స్టేషన్ లో శ్రమదానం శ్రమదానం చేయాల్సి వుంటుందని సిపి పోలీస్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఈస్ట్ జోన్, వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్,డిసిపి అంకిత్‌కుమార్, వరంగల్ , జనగాం ఏఎస్పీ చేతన్‌నితిన్, అదనపు డిసిపిలు రవి, ప్రభాకర్‌రావు, బాలస్వామి,తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

# ఛట్ పూజ సందర్భంగా 50 వేల మంది ఉత్తర భారతీయులకు

-10 లారీల చెరుకు పంపిణీ



పటాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పటాన్ చేరు నియోజకవర్గంలో ఛట్ పూజ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని పటాన్ చేరు, ఇస్నాపూర్, బొల్లారం, రామచంద్రాపురం, అమీన్ పూర్ తదితర ప్రాంతాలలో నివసిస్తున్న 50 వేల మంది ఉత్తర భారతీయులకు 10 లారీల చెరుకును స్వంత నిధులతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఉత్తర భారతీయులు పరిశ్రమలలో పనిచేస్తూ ఇక్కడే స్థిరపడుతున్నారు. వారందరి సంక్షేమం కోసం ప్రభుత్వం తగు ప్రాధాన్యత ఇస్తోంది. సాకి చెరువు వద్ద ఛట్ పూజకు 20 ఏళ్లుగా సహకారం అందిస్తున్నాం. త్వరలో అక్కడ సూర్య దేవాలయం, ఫంక్షన్ హాల్ నిర్మించబోతున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దోమలపల్లి గ్రామానికి గాదె మమత ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలి.

ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ .2,50,000 చెక్కు అందజేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్)ముఖ్యమంత్రి సహాయనిధి పేదవారికి ఎంతో తోడ్పాటు అందిస్తుందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా దోమలపల్లి గ్రామానికి చెందిన గాదె మమత కి వైద్య ఖర్చుల సహాయంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.2,50,000/- విలువైన ఎల్ ఓ సి. ను మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుపేద ప్రజల సంక్షేమం కోసం మా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అన్నారు .దోమలపల్లి గ్రామానికి చెందిన గాదె మమత ఆరోగ్యంగా, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.

# సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

-చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పటాన్ చేరు నియోజకవర్గంలోని తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం గ్రామం సాయి దర్శన్ కాలనీలో 60 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో విలీనమైన గ్రామాలలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రణాళికబద్ధంగా నిధులు కేటాయిస్తున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తంగి పిఎసిఎస్ చైర్మన్ బిక్షపతి, సీనియర్ నాయకులు బిక్షపతి, రామచందర్, రాజన్ సింగ్, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, డీఈ సత్యనారాయణ, ఏఈ మౌనిక, కాలనీ అధ్యక్షుడు వెంకటరామ్, ప్రధాన కార్యదర్శి సోమశేఖర్, రాజేందర్ సింగ్, హరి తదితరులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ముత్తంగి ఓఆర్ఆర్ వద్ద విజిలెన్స్, ఆర్టీఏ సంయుక్త తనిఖీలు




పటాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): ముత్తంగి ఔటర్ రింగ్ రోడ్ వద్ద విజిలెన్స్, సంగారెడ్డి ఆర్టీఏ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. నిన్న చోటుచేసుకున్న ఘటనను దృష్టిలో ఉంచుకొని శనివారం ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ ఎస్ఐ హితేష్, కానిస్టేబుళ్లు పాల్గొని వాహన పత్రాలు, అనుమతు లు, భద్రతా నిబంధనలు పరిశీలించారు. తనిఖీల సమయంలో విజిలెన్స్ సీఐ ప్రశాంత్ మీడియా ప్రతినిధు లను వీడియోలు తీయొద్దని హెచ్చరించడంతో మీడియా మొండికేయడంతో సీఐ అక్కడి నుంచి కారు ఎక్కి వెళ్లిపోయారు.

# సమృద్ధి బజార్లు ప్రారంభించిన..కార్పొరేటర్ పుష్ప నగేష్



పటాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): రామచంద్రపురం 112 డివిజన్‌లోని కాకతీయ నగర్ కాలనీలో డిజిటల్ మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమృద్ధి బజార్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామచంద్రపురం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బురుగడ్డ పుష్పనగేష్ బజార్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..ఇది స్త్రీ శక్తి, సృజనాత్మకత, సంపాదన అన్నీ కలిసే అద్భుత వేదిక. ఇక్కడ మహిళల ప్రతిభకు గుర్తింపుతో పాటు, ఆర్థికంగా ఎదగడానికి కూడా మంచి అవకాశాలు లభిస్తాయి అని అన్నారు. అలాగే శారీస్, జ్యువెలరీ, హెల్తీ ఫుడ్, ఆర్గానిక్ ప్రోడక్ట్స్, డిజిటల్ క్రియేటర్స్, కోచెస్, ఎడ్యుకేషన్ వంటి విభిన్న రంగాల్లో ప్రత్యేక స్టాళ్లు ఈ బజార్‌లో అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ వాసులు, మహిళా సంఘ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు

# శాసన మండలి చైర్మన్ గుత్తా ను కలసిన ఎం ఎల్ సి నెల్లికంటి సత్యం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.(లోకల్ గైడ్).నార్త్ అమెరికా ఖండంలోని బార్బడోస్ దేశంలో జరిగిన 68 వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ( సి పి ఏ) కాన్ఫరెన్స్ లో పాల్గొని అనంతరం స్టడీ టూర్లో భాగంగా ఇంగ్లాండ్, ఫ్రాన్స్, ఇటలీ దేశాలలో పర్యటించి నల్లగొండ కు వచ్చిన తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎంఎల్ సి నెల్లికంటి సత్యం శనివారం గుత్తా క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురిజ రామచంద్రం, బోల్గురి నర్సింహా తీర్పాటి వెంకటేశ్వర్లు, శాంతి సంఘం జిల్లా కార్యదర్శి జిల్లా యాదయ్య లు ఉన్నారు.

# ఎస్ఐఆర్ ఓటర్ల జాబితాను పకడ్బందిగా సిద్ధం చేయాలి. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.




నిర్మల్ : లోకల్ గైడ్ : ఎస్ఐఆర్ (స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్) ఓటర్ల జాబితాను ఖచ్చితత్వంతో, పకడ్బందిగా సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులు ఆదేశించారు. శనివారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్ఐఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 2002లో రూపొందించిన ఎస్ఐఆర్ జాబితాను 2025 ఎస్ఐఆర్ ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన సూచించారు. ఎస్ఐఆర్%-%2002 మరియు ఎస్ఎస్ఆర్%-%2025 లింకేజీ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారుల సహకారంతో క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన ధృవీకరణ చేపట్టాలని అన్నారు. ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్ఐఆర్ డేటాను 2025 ఎస్ఎస్ఆర్ డేటాతో సరిపోల్చి, రెండింటిలోనూ ఉన్న పేర్లను మినహాయించి, 2002 తర్వాత కొత్తగా నమోదైన ఓటర్ల వివరాలను భౌతికంగా మరోసారి ధృవీకరించాలని ఆయన సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రిటర్నింగ్ అధికారులు, ఏఈఆర్ఓలు, డిప్యూటీ తహసిల్దారులు, బిఎల్ఓ సూపర్వైజర్లతో నిరంతర సమీక్షా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్ణయించి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పద్ధతిగా అమలు చేయాలని సూచించారు. కేటగిరీ%-%'ఏ'లోని వివరాలను నిర్ధారించి, 'సి', 'డి' కేటగిరీ వివరాలతో అనుసంధానం చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సర్ఫరాజ్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులు నిరంతర విద్యార్థులు . వరంగల్ సీనియర్ న్యాయవాది జి విద్యాసాగర్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).నిరంతర పఠనం తోనే న్యాయవాదులు కేసులను సరిగా నిర్వహించగలుగుతారని వరంగల్ సీనియర్ న్యాయవాది జి. విద్యాసాగర్ రెడ్డి అన్నారు. శనివారం నల్గొండ బార్ అసోసియేషన్ లో న్యాయవాదులకు చట్టాలపట్ల అవగాహనా పెంచేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన ఆర్ట్ అఫ్ క్రాస్ ఎక్సమినేషన్ , భారతీయ సాక్ష్య అధినియం పై అవగాహన కల్పించారు. మారుతున్న చట్టాలపట్ల న్యాయవాదులు అబగాహన పెంచుకోవాలని సూచించారు. అదేవిదంగా హై కోర్ట్ న్యాయవాది బి. భరత్ ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి న్యాయవాదులు మంచి ఫలితాలు పొందవచ్చన్నారు. నల్లగొండ బార్ అసోసియేషన్ , ఇండియన్ అసోసియేషన్ అఫ్ లాయర్స్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఇండియన్ అసోసియేషన్ అఫ్ లాయర్స్ జిల్లా అధ్యక్షుడు అయిన కట్టా అనంత రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ కార్యదర్శి మంద నగేష్, ఐ ఏ యల్ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్, బార్ కౌన్సిల్ సభ్యుడు దుస్స జనార్దన్, సీనియర్ న్యాయవాదులు మునగాల నారాయణ రావు, గుండె వెంకటేశ్వర్లు, మల్లేపల్లి అది రెడ్డి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు జి. జవహర్లల్, జి. వెనత రమణా రెడ్డి, ప్రభుత్వ న్యాయవాది నాంపల్లి నర్సింహా, ఐ ఏ యల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. వెంకన్న, అధిక సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు.




# పకడ్బందీగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియ,

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్ రెడ్డి




లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల పరిధిలో స్పెషన్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్)-2026 ప్రక్రియను పకడ్బందీగా చేపట్టేందుకురెవెన్యూ గ్రామాల ఆధారంగా 2002 సంవత్సరం ఓటర్ జాబితా ఆధారంగా 2025 ఓటర్ జాబితా లేదా ప్రకారం పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ ద్వారా ఇటీవలే గుర్తించిన ఏ, బి, సి, డి క్యాటగిరిలు విభజించిన పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్ల జాబితాలో నుండి ఏ క్యాటగిరి జాబితా ప్రకారం సి, డి క్యాటగిరి జాబితా నుండి కుటుంబ సభ్యుల వివరాలను గుర్తించి ఏ కేటగిరీలో మొబైల్ యాప్ ద్వారా బూత్ లెవల్ అధికారులు, సూపర్వైజర్లు ద్వారా నిర్వహించే ప్రక్రియలను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. శనివారం ఆయన వీడియో కాన్ఫరెన్సు ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈ.ఆర్.ఓలతో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియపై సన్నాహక సమావేశం జరిపారు.రానున్న ఆరు రోజుల్లో సూపర్వైజర్లు బిఎల్ఓ, పరిధిలోని రోజుకు రెండు పోలింగ్ కేంద్రాల్లో ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సీ.ఈ.ఓ సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ... జిల్లాలో బిఎల్ఓ లకు శిక్షణ అందించి ప్రక్రియను సజావుగా పూర్తి చేసినందుకు అని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు. 2002 ఓటరు జాబితాతో 2025 జాబితాను ఆధారంగా ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణపై సూపర్వైజర్లు,బీ.ఎల్.ఓలకు శిక్షణలు అందిస్తామని తెలిపారు.నాగర్ కర్నూల్ నుండి ఈ వీడియో పంపిన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్, నాగర్ కర్నూల్ ఆర్టీవో సురేష్, కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, అచ్చంపేట ఆర్డిఓ మాధవి, కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రవికుమార్, అన్ని మండలాల తాహసిల్దార్లు ఇతర రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జనం బాట కు మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం సంఘం మద్దతు

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత,జనం బాట..



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు, అమర వీరుల ఆశయాల సాధనకు చిత్తశుద్ధితో కృషి చేస్తానని ప్రకటించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కు మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం మద్దతు ప్రకటించింది. జనం బాట కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ గన్ పార్క్ అమరుల స్థూపం వద్ద నివాళులు అర్పించే కార్యక్రమంలో పాల్గొన్న కవితకు సంఘం ప్రధాన కార్యదర్శి మల్లూరి అనిల్ కుమార్ వినతి పత్రం సమర్పించారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన 250 గజాల ఇంటి స్థలంతో పాటు రూ. 25 వేల పెన్షన్ హామీని అమలయ్యేలా చూడాలని ఆయన కోరారు. దీనిపై స్పందించిన కల్వకుంట్ల కవిత కచ్చితంగా ఉద్యమకారుల సంక్షేమ సంఘానికి అండగా ఉంటానని ప్రకటించారు. ప్రభుత్వం వారికిచ్చిన హామీలు అమలయ్యే వరకు పోరాటం చేస్తానని అన్నారు. అదే విధంగా ప్రతి జిల్లాలో ఉద్యమకారుల లిస్ట్ సిద్ధం చేసి వారికి పెన్షన్ వచ్చేలా కృషి చేస్తానన్నారు. తమ పోరాటానికి కవిత అండగా ఉంటానని ప్రకటించటం పట్ల మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లూరి అనిల్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. కవిత జనం బాట కార్యక్రమానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు.

# నాగర్ కర్నూల్ టౌన్ లో ఆగని బుల్ డోజర్ పాలన - బిఎస్పీ

నాగర్ కర్నూల్ మున్సిపల్ కమీషనర్,

నాగర్ కర్నూల్ టౌన్ ట్రాఫిక్ గార్లు టౌన్ లో ఇంకేం

సమస్యలు లేనట్లు ప్రతి రోజు చిరు వ్యాపారులపై కన్నెర్ర




లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా: దేశంలో దాదాపు 50 కోట్ల మంది ప్రతిరోజు అసంఘటీత రంగం లో పాత లెక్కల ప్రకారం పని చేస్తున్నారు. ఇంత మందికి ఏ ప్రభుత్వం కూడా జాబ్స్ ఇవ్వలేదు. కావున వీరంతా వారికి తోచిన, వీలైనంత ఉపాధి మార్గాలు వెతుక్కుంటూన్నారు. కానీ నాగర్ కర్నూల్ టౌన్ లో మాత్రం నాగర్ కర్నూల్ మున్సిపల్ కమీషనర్ మరియు టౌన్ ట్రాఫిక్ %గా×% గార్లకు ఎవరూ ఆదేశాలు ఇస్తున్నారో తెలియదు కానీ యి ఇద్దరూ అధికారులు మాత్రం ప్రతి రోజు టౌన్ లో ఇంకేం సమస్యలు లేనట్లు చిరు వ్యాపారుల మీద పడుతున్నారు. రొట్టెలు కొట్టుకుని బ్రతికే వాళ్ళ మీద, కూరగాయలు అమ్ముకుని బ్రతికే వాళ్ళ మీద, పాన్ డబ్బాలు పెట్టుకుని బ్రతికే వాళ్ళ మీద, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు పెట్టుకుని బ్రతికే వాళ్ళ మీద ప్రతిరోజు బుల్ డోజర్ లు వదులుతున్నారు. పాపం చిరు వ్యాపారులు ఏమో దినదిన గండంగా బ్రతుకుతున్నారు. కుటుంబ పోషణ కోసం ప్రతి రోజు 100 నుండి 1000 రూపాయలు సంపాదించుకునే వారి బ్రతుకులపై ఇంత బాధ ఎందుకు అనీ బిఎస్పీ పార్టీగా ప్రశ్నిస్తూన్నాము.....అంత ఇబ్బంది ఐతే వారికి మీ ప్రభుత్వమే ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూపితే అయిపోతుంది కదా అనీ అడుగుతున్నాము... అధికారులకు నెల జీతాలు వస్తే, ప్రజలు ఎలా బ్రతకాలనీ బిఎస్పీ పార్టీగా నిలదీస్తున్నాము. నాగర్ కర్నూల్ టౌన్ లో జరుగుతున్న బుల్ డోజర్ పాలనను బిఎస్పీ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని స్పష్టం చేశారు.

# ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాలి

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండ, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు- ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు. ఇందులో కేటగిరీ ఎ. లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ బి. లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ సి. లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ డి. లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. అన్ని కేటగిరీలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 కోట్ల 33 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. మొదట మ్యాపింగ్ చేయబడిన కేటగిరి ఎ. జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవాలని, తద్వారా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్ లో నమోదు చేయబడుతుందని తెలిపారు. అనంతరం కేటగిరి సి, క్యాటగిరి డి, లలోని ఓటర్లను కేటగిరి ఎ, కు మ్యాపింగ్ చేయాలని, ఈ ప్రక్రియను ఎ ఈ ఆర్ఆ ఓ ల ఆధ్వర్యంలో బి ఎల్ ఓ సూపర్ వైజర్లు, బి ఎల్ ఓ లు బి ఎల్ ఓ యాప్ ద్వారా వచ్చే శనివారం నాటికి పూర్తి చేయాలని తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మొదట కేటగిరి ఎ. ఓటరు జాబితాను కన్ఫామ్ చేస్తామని తర్వాత కేటగిరి సి, డి, లను కేటగిరి మ్యాపింగ్ శనివారం కల్లా పూర్తి చేస్తామని, రాష్ట్ర ఎన్నికల అధికారి సూచనలు పాటిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారులు హనుమకొండ, పరకాల రాథోడ్ రమేష్, డాక్టర్ కే నారాయణ సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# : వంగూరి వాచకం- నవరత్నాలు



1. పిక్క బలం తక్కువైనా
పిట్ట బంధం గట్టిదే
దిక్కులేని శకుంతలకైనా
రక్షణ ఛత్రం పట్టలేదా.

2. పేరున్న ఊరు చూస్తే
కలిగేను కనులకు విందు
మనమున్న ఊరు చేరితే
చెందేను మనసు పసందు.

3. బొక్కలని లెక్కచేయక
వెక్కిరింతలు చేసేదవేలా
దదీచి వెన్నుబొక్కనే
వజ్రాయుధమై మెరిసే కదా.

4. శ్రమ లేకుండా వస్తువుల
ఉత్పత్తి అసాధ్యం కదా ఐక్య పోరాటం
లేకుండా హక్కుల ఆస్వాదన అనూహ్యం కాదా.

5. పొత్తులు కలిస్తే
ఎత్తరా జెండా
ఎత్తులు ఫలిస్తే
కొట్టరా కొండా

6. చెప్పే గొప్ప ఆయుధం
తేలును మట్టుబెట్ట
తప్పే కదా తొలిమెట్టు
ముప్పును కనిపెట్ట

7. సమస్య ఎదురైతే
అయ్యేవేల బేల
మెదడుకు పదును
పెట్టనటే ఎలా

8. చప్పట్లే
మేటి మాటలకు బొబ్బట్లు
చప్పట్లేజి
సొల్లు మాటలకు
ఇక్కట్లు.

9. చిరునవ్వు చిగురిస్తే
మనుషులు మెచ్చు
మరుమల్లె వికసిస్తే
మనసుకు నచ్చు.

వంగూరి గంగిరెడ్డి
9652286270
షాద్ నగర్

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ విజయానికి మిరియాల రాఘవరావు పిలుపు



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో జరుగుతున్న ఉప ఎన్నికల నేపథ్యంలో యూసుఫ్‌గూడా, ఎర్రగడ్డ వెజిటబుల్ మార్కెట్ ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విస్తృత ప్రచార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ లతో కలిసి ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు మిరియాల రాఘవరావు పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మిరియాల రాఘవరావు మాట్లాడుతూ.. స్థానిక కాలనీవాసులు, వెజిటబుల్ మార్కెట్ వ్యాపారవేత్తలు, ప్రజలను ఉద్దేశిస్తూ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థి నవీన్ యాదవ్ కి అత్యధిక మెజారిటీతో ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. నవీన్ యాదవ్ యువ నాయకుడు ప్రజలతో మమేకమై పనిచేస్తూ, జూబ్లీహిల్స్ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. ఐకమత్యం, అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీని మరొకసారి అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలి అని పేర్కొన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ లు సభలో మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల వివరాలను వివరిస్తూ, నవీన్ యాదవ్ ని గెలిపించడం ద్వారా ప్రజల భవిష్యత్తు మరింత బలపడుతుందని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాఘవరావు తో పాటు గాలి అనిల్, విష్ణుమూర్తి, వెంకటేశ్వర రావు, సుబ్బారావు, కృష్ణ, యాదయ్య, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బరిలో 58 మంది అభ్యర్థులు

-81 మందిలో 23 మంది ఉపసంహరణ

-కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, బీఆర్ఎస్ నుంచి మాగంటి సునీత, బీజేపీ నుంచి లంకల దీపక్‌రెడ్డి పోటీ




హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసింది. మొత్తం 81 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, వారిలో 23 మంది తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. దీంతో 58 మంది అభ్యర్థులు తుది బరిలో నిలిచారు. ప్రధాన పార్టీల నుంచి పోటీ చేసే అభ్యర్థులలో, కాంగ్రెస్ పార్టీ తరఫున నవీన్ యాదవ్, బీఆర్ఎస్ తరఫున మాగంటి సునీత, బీజేపీ నుంచి లంకల దీపక్‌రెడ్డి ఉన్నారు. ఈసారి ఉపఎన్నికలో అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ఓట్ల విభజన ఆసక్తికరంగా మారనుంది. ముఖ్యంగా యువత, కొత్త ఓటర్ల మద్దతు ఏ పార్టీకి దక్కుతుందన్న దానిపై ప్రతి పార్టీ వ్యూహాత్మకంగా పనిచేస్తోంది.

## పొరపాట్లు తావు లేకుండా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాలి

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.




గద్వాల, లోకల్ గైడ్: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు- ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు. ఇందులో కేటగిరీ ఏ లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ బి లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ సీ లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ డి లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. అన్ని కేటగిరీలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 కోట్ల 33 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. మొదట మ్యాపింగ్ చేయబడిన కేటగిరి ఏ జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవాలని, తద్వారా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్ లో నమోదు చేయబడుతుందని తెలిపారు. అనంతరం కేటగిరి సీ, క్యాటగిరి డి లలోని ఓటర్లను కేటగిరి ఏ కు మ్యాపింగ్ చేయాలని, ఈ ప్రక్రియను ఎ ఈ ఆర్ఆ ఓ ల ఆధ్వర్యంలో బి ఎల్ ఓ సూపర్ వైజర్లు, బి ఎల్ ఓ లు బి ఎల్ ఓ యాప్ ద్వారా వచ్చే శనివారం నాటికి పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ, బి ఎల్ ఓ లు, ఎల్ ఓ సూపర్ వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మొదట కేటగిరి ఏ ఓటరు జాబితాను బిఎల్ఓ యాప్ ద్వారా నిర్ధారించిన తర్వాత కేటగిరి సీ, డి లను కేటగిరి ఏ కు లింక్ చేయడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ అలివేలు, తహసిల్దార్ మల్లికార్జున్, ఎన్నికల విభాగం అధికారి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ నియామకం శ్రీరామ్ రాంచందర్ అధ్యక్షతన సమావేశం



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):శనివారం రోజున పి.ఆర్.ఆర్ కన్వెన్షన్ హాల్లో , వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామ్ రాంచందర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కమిటీ లో ఖాళీగా ఉన్న మూడు పోస్టులు జాయింట్ సెక్రటరీగా బదావత్ బాలాజీ (వరంగల్ ఆంధ్రప్రభ), కార్యవర్గ సభ్యులుగా గూగులోతు నరసింహ(చెన్నారావుపేట మండలం ప్రజాపక్షం),గాదెం రవి (దుగ్గొండి మండలం తెలుగు పత్రిక) లను నియమించడం జరిగింది. అలాగే వరంగల్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కమిటీని కూడా నియమించడం జరిగింది.కమిటీ అధ్యక్షుడు గా కందుల శ్రీధర్ (99 వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్), ప్రధాన కార్యదర్శిగా ఊరటి రాజు న్యూస్ నర్సంపేట), కోశాధికారి ఎండి నాజర్ ( వర్ధన్నపేట), ఉపాధ్యక్షులుగా తరాల రవితేజ (స్వతంత్ర వరంగల్ ఈస్ట్), దైనం పల్లి చైతన్య(సిటీ న్యూస్ వరంగల్ ఈస్ట్), అమ్మ రాజు (10 నర్సంపేట), సహాయ కార్యదర్శి లుగా బేతి ఉమాశంకర్ వరంగల్ ఈస్ట్),సిద్దోజు నితీష్ ( వరంగల్ ఈస్ట్), రవీందర్ (మహ న్యూస్ వర్ధన్నపేట), కార్యవర్గ సభ్యులుగా... పెసరి రాజేంద్రప్రసాద్ (భారత్ టుడే వరంగల్),మేరుగు రాము6 నర్సంపేట),ఆగారపు స్వామి( 6 నర్సంపేట) మునుగోటి అనిల్ కుమార్ వర్ధన్నపేట)లను నియమించడం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్,కోశాధికారి కోదాటి గోపాలకృష్ణ,ఉపాధ్యక్షులు కూర్మ వెంకటేశ్వర్లు, మహాదేవుని జగదీష్, జాయింట్ సెక్రటరీ లు బొమ్మగాని సతీష్ కుమార్, చింతనూరి రాజు, కార్యవర్గ సభ్యులు ఎండి హుస్సేన్ పాషా, బాబర్,అక్రమ్ లు పాల్గొన్నారు.

## జిపిఎఫ్ బకాయిలు చెల్లించండి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి.

రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొంపల్లి బిక్షపతి.




నలగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, (లోకల్ గైడ్).2024లో పదవీ విరమణ పొందిన ఉద్యోగుల బకాయిలను, జిపిఫ్ ను చెల్లించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కొంపెల్లి బిక్షపతి,కన్వీనర్ కట్టబత్తుల గణేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు రావలసిన పెన్షన్ బకాయిలను నేటికీ ప్రభుత్వం చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అందాల పోటీల నిధులు కేటాయించారు, మాకు మాకు అందాల్సిన జిపిఎఫ్ ను అందించలేదని విమర్శించారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం పాఠాలు చెప్పిన మాకే ఈ ముప్పు తిప్పలు పెట్టడం ముఖ్యమంత్రికి తగదన్నారు. జిపిఎఫ్, టీఎస్ జిహెచ్ఐఎస్, జిఐఎస్, లీవ్ ఎన్కాష్మెంట్, గ్రాడ్యుటి కమ్యూనికేషన్, పిఆర్సి ఏరియాస్ లు పెండింగ్ లో ఉన్నాయని, ఈ సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 27న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నా కార్యక్రమానికి రిటైర్డ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.పదవీ విరమణ వయసు పెంపు నిర్ణయం అమలు ఎప్పుడని ప్రశ్నించారు.ప్రభుత్వ నిర్లక్ష్యంపై పెద్ద ఎత్తున రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.సమస్యల పరిష్కారం కొరకు కార్యాచరణ ను చేపడతామన్నారు.మా హక్కులు మాకు దక్కేవరకు పోరాటం ఆగదన్నారు. మా సమస్యలపై ప్రభుత్వంతో పాటు ఎమ్మెల్యేలు, మంత్రులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఇప్పటికే 16 మంది రిటైర్డ్ ఉద్యోగులు ఆర్థిక, అనారోగ్య సమస్యలతో మరణించారని చెప్పారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి సిరిగిరి రెడ్డి రామకృష్ణారెడ్డి , కన్వీనర్ కట్టబత్తుల గణేష్ , మజాద్ అలీ ఖాన్. ఎడ్ల బిక్షం, కర్ణాకర్ రెడ్డి, గౌస్, లతీఫ్, రామకృష్ణా, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, మల్లికార్జున్, సుదర్శన్, రాఫత్ అలీ,తదితరులు పాల్గొన్నారు.




## సైబరాబాద్ పోలీసు కమిషనరేట్‌లో వ్యాసరచన పోటీలు

-పోలీస్ స్మారక వారోత్సవాలలో భాగంగా సిబ్బందిలో సృజనాత్మకతకు ప్రోత్సాహం



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ ఆధ్వర్యంలో పోలీస్ స్మారక వారోత్సవాలు సందర్భంగా శనివారం వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమం సీటీసీ, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో జరిగింది.పోలీసు సిబ్బందిలో ఆలోచనాత్మకత, సృజనాత్మకత, వ్యక్తీకరణ సామర్థ్యాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ఈ పోటీ నిర్వహించారని నిర్వాహకులు తెలిపారు. పోటీని రెండు వర్గాలుగా విభజించారు. కానిస్టేబుల్ నుంచి ఎఎస్ఐ వరకు సిబ్బంది కోసం, "కార్యస్థలంలో లింగ వివక్ష" అనే అంశంపై, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు, పైస్థాయి అధికారుల కోసం "గ్రౌండ్ లెవల్ పోలీసింగ్ బలోపేతం" అనే అంశంపై వ్యాసరచన జరిగింది. పోలీసు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని తమ ఆలోచనలను తెలుగులో, ఆంగ్లంలో వ్యక్తపరిచారు. సైబరాబాద్ పోలీసు సిబ్బంది వృత్తిపరమైన ప్రతిభతో పాటు సమాజాభివృద్ధికి కట్టుబడి ఉన్నారనే విషయం ఈ కార్యక్రమం ద్వారా ప్రతిఫలించిందని అధికారులు పేర్కొన్నారు.

## అభిమన్యు రెడ్డి కూతురు పుట్టినరోజు సందర్బంగా ప్యాడ్స్ పంపిణీ చేసిన యువసేన నాయకులు



రాజాపూర్ అక్టోబర్ 25 (లోకల్ గైడ్):బిఆర్ఎస్ పార్టీ యువనేత చించొడ్ అభిమన్యు రెడ్డి చిన్న కూతురు హన్విక పుట్టినరోజు సందర్భంగా రాజాపూర్ మండలంలోని తిర్మలాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలోన 70 మంది విద్యార్థులకు బిఆర్ఎస్ పార్టీ అభిమన్యు యువసేన నాయకులు ఎన్నం కుమార్ యువసేన సభ్యులతో కలిసి శనివారం ప్యాడ్స్ పంపిణీ చేసిన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్, శంకర్ నాయక్, పెరుమాళ్ళ వెంకట్రాములు, సలాం, పాషా, చుక్క మల్లేష్, ఇక్కి లింగయ్య నారాయణ, రహమద్, చుక్క శేఖర్, రాజు నాయక్, లింగం, లాస్కర్, శ్రీధర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ పోలీసులకు వెన్నెముక ఆరోగ్యం గురించి అవగాహన సదస్సు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): పోలీసు కమిషనరేట్ ఆడిటోరియం లో శనివారం సామాన్య వెన్నెముక సమస్యలు, వాటి నివారణ అనే అంశంపై ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. పోలీసు సిబ్బంది ఆరోగ్య పరిరక్షణలో భాగంగా సైబరాబాద్ పోలీస్ విభాగం, ఏఐజీ హాస్పిటల్స్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆర్థోపెడిక్స్, స్పోర్ట్స్ మెడిసిన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఏఐజీ హాస్పిటల్స్ డైరెక్టర్, విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాస్ తాటి, కన్సల్టెంట్ ఆర్థో-స్పైన్ సర్జన్ డాక్టర్ కల్యాణ్ కుమార్ వర్మ పోలీసు సిబ్బందికి వెన్నెముక ఆరోగ్య ప్రాముఖ్యత, సరైన భంగిమ, నియమిత వ్యాయామం, ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా దీర్ఘకాలిక సమస్యలను నివారించ వచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 170మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. భాగంగా ఎముకల దృఢత్వాన్ని అంచనా వేసే బోన్ మినరల్ డెన్సిటీ (బిఎండి) పరీక్షలు కూడా నిర్వహించారు. పోలీసు సంక్షేమ కార్యక్రమాల భాగంగా జరిగిన ఈ కార్యక్రమం ద్వారా సిబ్బంది ఆరోగ్యం, ఫిట్‌నెస్, శ్రేయస్సుపై సైబరాబాద్ పోలీసుల కట్టుబాటును మరోసారి స్పష్టంచేసింది.

## బిసి రిజర్వేషన్ లపై కేంద్ర ప్రభుత్వ వైఖరి తెలియజేయాలి..

బిసి స్టూడెంట్స్ జెఎసి..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)తెలంగాణలో బిసి రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వ వైఖరి వెంటనే తెలియజేయాలని బిసి స్టూడెంట్స్ చేసిన నాయకులు డిమాండ్ చేశారు.ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బిసి స్టూడెంట్స్ జెఎసి చైర్మన్ కొమ్మనబోయిన సైదులు యాదవ్ ఆధ్వర్యంలో శనివారం కేంద్రం ప్రభుత్వం దిష్టి బొమ్మను దహనం చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జెఎసి గౌరవ అధ్యక్షులు డాక్టర్ జంపాల రాజేష్,సలహాదారులు వలిగొండ నర్సింహ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణలో బిసి ల 42శాతం రిజర్వేషన్ బిల్లును ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీ సమావేశంలో బిల్లు ఆమోదించి ప్రవేశ పెడితే అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయని,కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశంలో ఆమోదించి 9వ షెడ్యూల్ లో పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం బిల్లును రాష్ట్రపతికి పంపితే ఎటువంటి స్పందన లేదన్నారు.కేంద్రం ప్రభుత్వం వెంటనే శీతకాల సమావేశంలో బిల్లును 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేసారు.తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు,ఎంపిలు అందరు కలిసి ప్రధాన మంత్రి కి బీసీ రిజర్వేషన్ ల అవ్యశకతను తెలియజేసి,పార్లమెంట్ సమావేశంలో ప్రవేశ పెట్టి,చట్టం చేసే విధంగా 9వ షెడ్యూల్ లో పెట్టె విధంగా ఒత్తిడి తేవాలని డిమాండ్ చేసారు.బీసీ రిజర్వేషన్ ల మీద తప్పుడు ప్రచారం చేస్తున్న కేంద్ర మంత్రులు తెలంగాణ బీసీ ఓట్ల మీదనే గెలిచారని,మరి బీసీ ల అస్తిత్వంపై వారు మాట్లాడి రిజర్వేషన్ అమలకు కేంద్రంపై ఒత్తిడి తీసుకు రావాలని లేకపోతే తెలంగాణ ఉద్యమం తరహాలో మీ ఇళ్లను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.ముస్లింలలో కూడా బిసి ఎ,బిసి బి,బిసి ఈ కేటగిరిలలో సామజికంగా,ఆర్థికంగా వెనుకబడిన కులాలు ఉన్నాయని,మరి వాళ్ళకి రిజర్వేషన్ లు వద్దా అనే విషయాన్ని బిజెపి ఎంపీలు,కేంద్ర మంత్రులను ప్రశ్నించారు. తెలంగాణలో బీసీ బిల్లును ఆమోదింప చేయాలని లేని పక్షంలో తెలంగాణ బిజెపి కేంద్ర మంత్రులు,ఎంపీ లు రాజీనామాలు చేయాలని వారు డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి జెఎసి అధ్యక్షులు చేరాల వంశీ, జెఎసి వైస్ చైర్మన్ వెంకట్,వర్కింగ్ ప్రెసిడెంట్లు,ప్రధాన కార్యదర్శులు మామిడాల రవి కుమార్,కోల శేఖర్,వెంబటి అభిలాష్,శ్రీధర్ యాదవ్,ప్రణయ్ భాస్కర్,సామజిక ఉద్యమం నాయకులు పెండ్యాల విక్రమ్ పురం వెంకటేష్,బాలు,టి ఎస్ ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూషణ్,మాదిగ యూత్ జేఏసీ అధ్యక్షులు మీసాల మహేష్,టిఎస్ఎఫ్ ఓయు నాయకులు వెంకట్,ఎఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు అశ్వన్,విద్యార్థి నాయకులు శివ యాదవ్ కార్తీక్,శశి,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్ష పదవికి సహకరించాలని మంత్రికి వినతి..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పదవికై తనకు సాయ సహకారాలు అందించాలని టీపీసీసీ ఓబీసీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ శనివారం హైదరాబాదులోని కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసి మెమొరాండం అందజేసారు.అదేవిధంగా రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,బిసి కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ లను కలిసి తనకు సహకరించాలని,తనకు మద్దతుగా మాజీ మున్సిపల్ చైర్మన్,కౌన్సిలర్లు అందరు మద్దతుగా నిలిచారని తెలిపారు.ఆయన వెంట మున్సిపల్ ఫోరం స్టేట్ చైర్మన్ రాములు నాయక్,ఎస్సీ సెల్ స్టేట్ సెక్రటరీ జమ్మికుంట విజయకుమార్,మైనార్టీ నాయకులు ఖదీర్ మీర్జా,యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకట్ యాదవ్ సీనియర్ నాయకులు నక్క కృష్ణ తదితరులు ఉన్నారు.

## ఎస్.ఐ.ఆర్. జాబితా పకడ్బందిగా తయారు చేయాలి.... రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డ




ఖమ్మం : లోకల్ గైడ్ :ఎస్.ఐ.ఆర్. ఓటర్ జాబితా పకడ్బందిగా తయారు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్ల తో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ఈ వీసి లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఉండాలని, 2002 లో చేసిన ఎస్.ఐ.ఆర్. తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 ఎస్.ఐ.ఆర్. డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. మ్యాపింగ్ లో భాగంగా క్యాటగిరి 'ఏ' ని బి.ఎల్.ఓ. యాప్ ద్వారా ధృవీకరిస్తామని, క్యాటగిరి సి, డి లింక్ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. ఈ.ఆర్.ఓ. కార్యాలయంలో ఇద్దరు బూత్ స్థాయి అధికారులను ప్రత్యేకంగా కేటాయించి శనివారం నాటికి మ్యాపింగ్ పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి జి. నరసింహా రావు, తహసిల్దార్లు అరుణ, శ్రీనివాసరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ అన్సారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ తెలంగాణ
ఆదివారం -26- అక్టోబర్,- 2025

## ప్రమాదం జరిగినప్పుడే ప్రభుత్వానికి గుర్తొస్తుందా

తెలంగాణ వ్యవసాయ

కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ శ్రీను నాయక్



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వానికి ఏదైనా బస్సులో ప్రమాదం జరిగితేనే ప్రభుత్వానికి ఆర్టీఏ తూతూ మంత్రంగా తనిఖీలు చేపడతారు తర్వాత మరిచిపోతారు అలా కాకుండా ప్రభుత్వం నిరంతర ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై మరియు ప్రైవేటు స్కూలు మరియు రెగ్యులర్ విద్యార్థులకు పాఠశాలకు తీసుకెళ్తున్న ఆటోలపై తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మరియు షాద్ నగర్ నియోజకవర్గం కన్వీనర్ శ్రీను నాయక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఫరూక్నగర్ మండలం బూర్గుల గ్రామంలో సాత్ గ్లాస్ పరిశ్రమలో సేఫ్టీ పరికరాలు లేక మరియు లేబర్ అధికారులు పర్యవేక్షణ లోపం వల్ల ఆ ప్రమాదం అప్పట్లో జరిగి 6 మంది కార్మికులు చనిపోయారు కానీ నాలుగు రోజులు హడావిడి చేసి వదిలేశారు కానీ పరిశ్రమ నేడు యధావిధిగా నడుస్తుంది విచారణ పేరుతో కాలయాపన చేయడం తప్ప ఎలాంటి చర్య తీసుకోలేదు అదే విధంగా కర్నూలు జిల్లా చిన్న టేకురు వద్ద జరిగిన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ప్రమాదం నేపథ్యం లో కూడా ప్రభుత్వం ఆర్టీఏ రవాణా శాఖ అధికారులు రెగ్యులర్ పర్యవేక్షణ లోపం వల్ల ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రవేట్ ట్రావెల్ బస్సులు అదేవిధంగా ఫిట్నెస్ లేని ప్రైవేట్ స్కూల్ బస్సులు ఆటోలు ప్రజా రవాణా కోసం ఉపయోగిస్తున్న అన్ని రకాల వాహనాలను రెగ్యులర్ పర్యవేక్షణ చేసి ప్రజా నష్టం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

బీఆర్ఎస్ సీనియర్ నేత వై. రవీందర్ యాదవ్

రహమత్ నగర్ డివిజన్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన పార్టీ శ్రేణులు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని బీఆర్ఎస్ సీనియర్ నేత వై. రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. మాగంటి సునీతకు మద్దతుగా రహమత్ నగర్ డివిజన్లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన అనంతరం మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ పాలనను మరో మారు జూబ్లీహిల్స్ ప్రజలు కోరుకుంటున్నారని, కేసీఆర్ పై ఉన్న నమ్మకంతో, ఆయన బలమైన నాయకత్వాన్ని బలపరిచేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలోనే జూబ్లీహిల్స్ అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని, అన్ని వర్గాల ప్రజల కు సంక్షేమ పథకాలు అందాయని వివరించారు. ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని, అన్ని వర్గాల ప్రజలు గులాబీ పార్టీ వైపు వస్తున్నారని తెలిపారు. మోసపూరిత ప్రకటనలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం మరో మరో కాంగ్రెస్ కు ఎందుకు ఓటు వేస్తామని ప్రజలే స్వయంగా చెప్పడం బట్టి చూస్తే గులాబీ పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందుతుందని అభిప్రాయపడ్డారు. అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం బస్తీల అభివృద్ధిని పట్టించుకోలేదని, చాలామంది ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని చెప్పారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఎన్ని కుట్రలు పనిన్న గులాబీ పార్టీ గెలుపును ఆపలేవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## 8 వ.వార్డులో సీసీ రోడ్లకు అడ్డంగా మొలిచిన పిచ్చి మొక్కలు

వనపర్తి పట్టణం. మున్సిపాలిటీ అయిన.

8. వార్డులో. స్పందించని. మున్సిపల్ యజమాన్యం........



వనపర్తి రూరల్ తెలంగాణ లోకల్ గ్రేడ్ అక్టోబర్ 25.....:వనపర్తి పట్టణంలోని. శ్రీనివాసపురం శాంతినగర్ బుడగ జంగాల కాలనీ గత కొన్ని రోజులుగా. వార్డు సమస్యలపై. వినతి రోడ్లకు అడ్డంగా ఇరువైపులా పిచ్చి మొక్కలు ఏర్పడి సిసి రోడ్లకు అడ్డంగా మోలిచి కాలనీ ప్రజలకు ప్రయాణిస్తున్న సిసి రోడ్డు విస్తరణ కనబడక ఇబ్బందులకు గురి అవుతున్నారు అక్కడ. అడవి ప్రాంతం దగ్గర ఉండటంవల్ల. విషపూరితమైన పాములు తేలు. పందులు తిరుగుతున్నాయి.. అక్కడ ఉన్న పిచ్చి మొక్కల వల్ల. దోమలు విపరీతంగాఏర్పడ్డాయి.ఇతర.డ్రైనేజ్ క్లీన్ చేసే వ్యవస్థ లేకపోవడం తో వర్షపు నీరు తోటి గుట్ట ప్రాంత నుంచి డ్రైనేజీలో మట్టి పిచ్చి చెట్లు రాళ్లు పడటంతోటి డ్రైనేజీ మూసుకుపోవడంతోటి డ్రైనేజీ వాటర్ ఇండ్ల మధ్యలకి రావడంతోటి దోమలు మలేరియా జ్వరం జలుబు విశ్వజరాలతోటి బాధపడుతున్నారు మున్సిపాలిటీ యజమాన్యం వార్డులో రాకపోవడం పెద్ద సమస్యగా ఏర్పడింది. ఇట్టి విషయాన్ని. తెలుసుకున్న . 8.వార్డు. బిజెపి ఇన్చార్జ్. కడ మంచి శివ.. మున్సిపాలిటీలో అధికారులకు కాలనీ సమస్య పై. వివరించి . వాడు జవాన్లతో ఇన్చార్జిలతో కలిసి పలుసార్లు వివరించిన ఎలాంటి స్పందన లేదు... అని వారన్నారు వెంటనే 8వ వార్డులో పల సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు ప్రజలు కోరారు

## సైబరాబాద్ మహిళా, శిశు భద్రత విభాగాం, దాడులు

-సదస్సులో సత్ఫలితాలు..డిసిపి సృజన కర్ణం




సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ మహిళా, శిశు భద్రత విభాగానికి చెందిన ఆంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏహెచ్ టియు) ప్రత్యేక దాడులు నిర్వహించి 10 మంది మహిళా వ్యభిచారులను, ఒక ట్రాన్స్‌జెండర్‌ను అదుపులోకి తీసుకుంది. ఒక బాధితురాలిని రక్షించగా, పిటా కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసింది.మానవ అక్రమ రవాణా, బాలికల వివాహాలు, బాల కార్మికత్వం, సోషల్ మీడియాలో వేధింపులు, ఈవ్ టీజింగ్, సైబర్ మోసాలు వంటి అంశాలపై 130 మందికి పైగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. హెల్ప్‌లైన్ నంబర్లు, మహిళల కోసం 181, పిల్లల కోసం 1098, అత్యవసర సేవల కోసం 100, సైబర్ మోసాల కోసం 1930 గురించి ప్రజలకు వివరించారు. షీ టీమ్స్ మొత్తం 135 డీకాయ్ ఆపరేషన్లు నిర్వహించి, 55 మందిని అసభ్యకర చర్యలలో పాల్గొన్నందుకు పట్టుకున్నారు. 51 కేసులలో పిట్ట కేసులు నమోదు చేయగా, మిగిలిన వారిని కౌన్సెలింగ్ ఇచ్చారు. అదనంగా 25 ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజలలో అవగాహన పెంచేందుకు 72 అవగాహన కార్యక్రమాలు, 5 కౌన్సెలింగ్ సెషన్లు నిర్వహించారు. అలాగే భార్యాభర్తల మధ్య తగాదాలను పరిష్కరించి 26 కుటుంబాలను మళ్లీ కలిపే ప్రయత్నాలు విజయవంతమయ్యాయి. ఈ సందర్భంగా డీసీపీ కె.సృజన కరణం మాట్లాడుతూ.. మహిళలు, పిల్లల భద్రత, సంక్షేమం కోసం సైబరాబాద్ మహిళా, శిశు భద్రత విభాగం నిరంతరం కృషి చేస్తుంది అని పేర్కొన్నారు.

# రెవిన్యూ చట్టాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలి

- కౌలు రైతులు తప్పనిసరిగా భూమి యజమాని నుండి కౌలు పత్రం వ్రాయించుకోవాలలి
- రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రసీదు తీసుకోవాలి
- రెండవ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ చంద్ర ప్రసన్న




వరంగల్ ( లోకల్ గైడ్ ) : రెవిన్యూ చట్టాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలని రెండవ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ చంద్ర ప్రసన్న తెలిపారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి ఎక్స్ రోడ్డు వద్ద గల కట్ర్యాల క్లస్టర్ రైతు వేదికలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెండవ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ చంద్ర ప్రసన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి చంద్ర ప్రసన్న మాట్లాడుతూ రైతులు రెవెన్యూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎవరైనా రైతులు వ్యవసాయ భూములు కొనుగోలు చేయగానే అమ్మిన వారి దగ్గర నుండి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. రైతులు తమ భూములు రెవిన్యూ రికార్డులలో నమోదు అయినాయో లేదో తప్పనిసరిగా తెలుసుకోవాలని సూచించారు. కౌలు రైతులు కౌలు తీసుకున్న సమయంలో భూమి యజమాని దగ్గర నుండి కౌలు పత్రం తప్పనిసరిగా వ్రాయించుకోవాలని తెలిపారు. కౌలు రైతులు పంట వేసే సమయంలో వివిధ బ్యాంకుల నుండి లోన్ తీసుకోవడానికి మండల తహసిల్దార్ దగ్గర నుండి అనుమతి పత్రం తీసుకోవాలని సూచించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో విత్తనాల షాపు నుండి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని, అదేవిధంగా రసీదును పంట పండి అమ్మే వరకు భద్రపరచాలని, విత్తనాల ఖాళీ బ్యాగులను కూడా భద్రపరుచుకోవాలని రైతులకు సూచించారు. ఎవరైనా రైతులు వారి భూమి విషయంలో అన్యాయం జరిగిన, కౌలు రైతులకు కౌలు తీసుకున్న యజమాని నుండి అన్యాయం జరిగిన,విత్తనాల వలన పంటలు దిగుబడి రాక నష్టపోయిన సందర్భంలో రైతులు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ వారిని సంప్రదించినట్లయితే తప్పనిసరిగా మీకు తగు సూచనలు చేసి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ శృతి, తహసిల్దార్ విజయ సాగర్, మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఎస్సై సాయిబాబా, వ్యవసాయాధికారి విజయకుమార్,రెవిన్యూ ఇన్స్పెక్టర్ హసీఫ్, టి డిపెన్స్ కౌన్సిల్ సురేష్, కట్ర్యాల ఏఈఓ శరత్, కట్ర్యాల గ్రామపంచాయతీ కార్యదర్శి బుస కట్ర్యాల గ్రామపంచాయతీ కార్యదర్శి బుస్స శ్రీనివాస్, అడ్వకేట్ బండారు విక్రమ్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ నాంపల్లి మల్లేశం, కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ అక్బర్, గ్రామ శాఖ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్, మండల ఎస్సీ సెల్ కార్యదర్శి కొండేటి మధుకర్, క్లస్టర్ పరిధిలోని మూడు గ్రామాల రైతులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థిని విద్యార్థులు మత్తు పదార్థాలపై**

**అవగాహన కలిగి ఉండాలి :**

వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ వరంగల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా రెండవ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ చంద్ర ప్రసన్న హాజరై విద్యార్థినీ విద్యార్థులకు మత్తు పదార్థాల వాడకం వలన కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జ్ చంద్ర ప్రసన్న మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడి వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదువుకొని ఉన్నంత స్థానాలకు ఎదగాలని, కన్న తల్లిదండ్రులకు బోధించిన ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదువుకుంటే మరో అబ్దుల్ కలాం కావచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సాయిబాబా, డిఫెన్స్ కౌన్సిల్ సురేష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, అడ్వకేట్ బండారు విక్రమ్ గౌడ్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## నిరుద్యోగ యువత జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి...

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)సింగరేణి సి అండ్ ఎండి ప్రత్యేక చొరవతో,సింగరేణి సంస్థ సహకారంతో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ఎఎంసి క్రీడామైదానంలో ఆదివారం నిర్వహించనున్న జాబ్ మేళాను నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పిలుపునిచ్చారు.శనివారం బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఈ మెగా జాబ్ మేళాలో 70 రకాల ఫార్మా,ఐటీ,బ్యాంకింగ్ కంపెనీలు పాల్గొంటున్నాయని ఆయన తెలిపారు.నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం తీసుకొని వారి వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకోవాలని కోరారు.శనివారం నాటికి సుమారు 5వేల మంది క్యూఆర్ కోడ్ ద్వారా వివరాలు నమోదు చేసుకున్నారని తెలిపారు.సింగరేణి సి ఎస్ ఆర్ నిధుల కింద ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.అదేవిదంగా మందమర్రి జిఎం రాధాకృష్ణ,బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లు మాట్లాడుతు ఈ జాబ్ మేళాలో శనివారం నాటికి సుమారు 5339 క్యూ ఆర్ కోడ్ ద్వారా తమ సభ్యత్వం నమోదు చేసుకున్నారని,ఈ జాబ్ మేళాకు సుమారు 8వేల మంది హాజరుకానున్నట్లు తెలిపారు.అందరికీ భోజన వసతి సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.7వ తరగతి నుండి పీజీ వరకు అర్హులైన వారందరికీ ఉద్యోగ అవకాశాలు ఉంటాయని,ఉద్యోగాలకు ఎంపికైన వారికి10వేలనుండి 40వేల వరకు వేతనాలు అందుతాయని,క్వాలిఫికేషన్ ప్రకారం అర్హులైన వారందరికీ వెంటనే వారికి ఉద్యోగ ఆఫర్ లెటర్ లు అందజేస్తారని తెలిపారు.నిరుద్యోగ యువకులు ఈ అవకాశాలను వినియోగించుకొని తమ కుటుంబాలను ఆర్థిక పరంగా అభివృద్ధి పరచుకోవాలని సూచించారు.ఆదివారం బెల్లంపల్లి ఏఎంసి నెంబర్ 2గ్రౌండ్ లో సింగరేణి సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న మెగా జాబ్ మేళా కార్యక్రమానికి సింగరేణి సంస్థ ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ (డైరెక్టర్) కె వెంకటేశ్వర్లు ప్రత్యేక అతిథిగా హాజరుకానున్నారు.అదేవిధంగా నోబెల్ ఎంపవర్మెంట్ ఎడ్యుకేషనల్ సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ డి సురేష్ కుమార్ లు హాజరై ఈ మెగా జాబ్ మేళా కు దిశా నిర్దేశం చేయనున్నారు.స్థానిక బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సహకారంతో సింగరేణి యాజమాన్యం,నోబెల్ ఎంపవర్మెంట్ ఎడ్యుకేషనల్ సొసైటీ పెద్దఎత్తున బెల్లంపల్లి ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముందుకు రావడం పట్ల పలువురు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే.**

బెల్లంపల్లి పట్టణంలోని 16వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఎరుకల శ్రీనివాస్ ను ఎమ్మెల్యే పరామర్శించారు.ఇటీవల ఆయనకు బైపాస్ సర్జరీ అయి విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు.ఎమ్మెల్యే వెంట నాయకులు మునిమంద రమేష్,నెల్లి రమేష్,కన్నూరి వెంకటేష్,దెబ్బటి రమేష్,గోశిక రమేష్,దావ రమేష్,గెల్లి రాజలింగు తదితరులు ఉన్నారు.

## ఎసిబి కి చిక్కిన ప్రభుత్వ అధికారి...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)అవినీతి నిరోధక శాఖ అధికారులకు మరో అవినీతి చేప చిక్కింది.మంచిర్యాల జిల్లా కేంద్రంలో నివాసం ఉంటున్న కొమరం భీం జిల్లా సహకార అధికారి రాథోడ్ శనివారం ఎసిబి అధికారులకు చిక్కాడు.బెజ్జూర్ పిఎసిఎస్ లో పనిచేస్తున్న మాజీ సిఈఓ వెంకటేశ్వర్ గౌడ్ ను రెన్యువల్ చేసేందుకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో,ఆయన 2దఫాలుగా ఇచ్చేందుకు మొత్తం 8లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నారు.దీంతో 2లక్షలు డబ్బులు ఇచ్చేందుకు మాజీ సిఈఓ వెళ్ళగా జిల్లా సహకార అధికారి రాథోడ్ దిక్కు నాయక్ ను ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.అవినీతి నిరోధక శాఖ అధికారులు కేసు నమోదు చేసుకొని మంచిర్యాల జిల్లా నస్పూర్ కలెక్టరేట్ లో ఎసిబి అధికారులు కేసును విచారిస్తున్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రఫతుల్లా,కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో 38మంది లబ్ధిదారులకు శనివారం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు.మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు నేతృత్వంలో ఈ కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభత్వం సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నో ఆర్థిక ఒడిదొడుకులు తట్టుకొని సంక్షేమ పథకాల పంపిణీకి ఎటువంటి ఆటంకం కలగకుండా లబ్ధిదారులకు పథకాలను అమలు పరుస్తుంది అని ధీమా వ్యక్తం చేశారు.నియోజకవర్గంలోని అర్హులైన పేద వారందరికీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అందజేస్తున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని అలాంటి ప్రభుత్వంలో నియోజకవర్గంలోని ప్రతి పేదవారికి సంక్షేమ ఫలాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలుపుతు తన సందేశాన్ని పంపించారు.

## ఎమ్మెల్యే మేఘారెడ్డి చేత గంగవరంకు ఘనసన్మానం కవిత్వం ప్రజాప్రతినిధులకు ఇంధనం లాంటిది మేఘారెడ్డి



వనపర్తి జిల్లా తెలంగాణ లోకల్ గ్రేడ్ అక్టోబర్ 25 :వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సీనియర్ జర్నలిస్టు,కవి గంగవరం రామకృష్ణారెడ్డిని శనివారం ఘనంగా సన్మానించారు.రామకృష్ణారెడ్డి రాసిన "తూడి మేఘమై కురిసె వనపర్తి" అనే కవితను ఫ్రేమ్ రూపంలో అందించగా, ఆ కవితను చదివిన మేఘారెడ్డి రామకృష్ణారెడ్డిని స్వయంగా శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా మేఘారెడ్డి మాట్లాడుతూ, "రామకృష్ణారెడ్డి లాంటి నూతన కవులు రాసే కవిత్వాలు కానీ వార్తలు కానీ అధికారంలో ఉన్న ప్రభుత్వాలు, ప్రతిపక్ష పార్టీలకు, ప్రజాప్రతినిధులకు ఒక ఫ్యూయల్ (ఇంధనం) లా పనిచేస్తాయి" అన్నారు."రామకృష్ణారెడ్డి ఒక ఉపాధ్యాయుడిగా, రిపోర్టర్‌గా, సోషలిస్టుగా తన భావాలను సమాజం ముందుకు తెస్తూ ఉంటాడు. ఈరోజు నా విజయంపై తన అభిప్రాయాన్ని కవిత రూపంలో వ్యక్తం చేయడం నాకు ఆనందంగా ఉంది," అని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపై రాయండి" ఆయన అడిగారు,దీనికి ప్రతిగా రామకృష్ణారెడ్డి రాసిన "రేవంతు నువ్వు" అనే కవితను ఫోటో ఫ్రేమ్ రూపంలో

## జగద్గురు శృంగేరి పీఠాధిశ్వరులు శ్రీశ్రీశ్రీ విదుశేఖర భారతి స్వామిని

-దర్శించుకున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పఠాన్ చేరులో శివపార్వతుల కళ్యాణానికి విచ్చేయాలని వినతి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): విజయ యాత్రలో భాగంగా హైదరాబాద్ నల్లకుంట శంకరమఠంలో గల శ్రీ శృంగేరి శంకర మఠానికి విచ్చేసిన జగద్గురు దక్షిణామ్నాయ శృంగేరి పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ స్వామి వారిని శనివారం ఉదయం పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ఫల సమర్పణ చేసి పఠాన్ చేరు నియోజకవర్గ ప్రజలను ఆశీర్వదించాలని కోరారు. అతి త్వరలో పఠాన్ చేరులో నిర్వహించబోయే శ్రీ శివపార్వతుల కళ్యాణం, విశేష గురువందన సభకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని స్వామివారికి విన్నవించారు. ఇందుకు సమ్మతించిన జగద్గురు పీఠాధిపతులు తప్పకుండా విచ్చేస్తామని తెలియజేశారు. పఠాన్ చేరు నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులతో 200 రూపాయగా దేవాలయాలు నిర్మించినట్లు స్వామి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం శంకరమఠం తరపున ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డకు ప్రత్యేక సన్మానం ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వామనభట్ల ప్రకాశ శర్మ, శృంగేరి పండితులు వ్యాసోజ్జల గోపీకృష్ణ శర్మ, సభాపతి చంద్రప్రకాశ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ
www.localguidenews.com
ఆదివారం -26- అక్టోబర్,- 2025

## రైస్ మిల్లర్లు తక్షణమే బ్యాంకు గ్యారెంటీలను తక్షణమే సమర్పించాలి.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) ధాన్యం సేకరణలో భాగంగా ఈ వానాకాలానికి సంబంధించి జిల్లాలోని రైస్ మిల్లర్లు తక్షణమే బ్యాంక్ గ్యారంటీలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. శనివారం ఆమె నల్గొండ జిల్లా, మిర్యాలగూడ



పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఇంకా బ్యాంకు గ్యారంటీలు సమర్పించని మిల్లర్లు తక్షణమే బ్యాంకు గారెంటీలు సమర్పించాలని కోరారు. ధాన్యం సేకరణలో భాగంగా ఈ వానకాలం ధాన్యాన్ని మిల్లర్లు ఎప్పటికప్పుడు వారి మిల్లులలో దించుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని చెప్పారు. అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాలు, పంట మీద ధాన్యం తడిసిపోయేందుకు అవకాశం ఉన్నందున నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని దించుకోవడంలో జాప్యం చేయకుండా మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే అన్లోడ్ చేసుకొని రైతులకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అవంతిపురంలోని సూర్య తేజ రైస్ ఇండస్ట్రీస్ ను సందర్శించి అక్కడ ధాన్యం ప్రాసెసింగ్ ప్రక్రియను పరిశీలించారు. అంతేకాక బాయిల్డ్ రైసు, డ్రైయర్స్ తదితర అంశాలను మిల్ ఓనర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ బాబి, అధికారులు, మిల్లర్లు ఉన్నారు .

## భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ( లోకల్ గైడ్ ) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి కార్యక్రమం ద్వారా రైతులు సకాలంలో తమ భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకునేలా చొరవ చూపాలని, దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటనే ఆర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం రోజున కలెక్టర్ డాక్టర్ సత్య శారద డి ఆర్ ఓ విజయలక్ష్మి తో కలసి వర్ధన్నపేట తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. మండలంలోని తహసిల్దార్, ఇతర సిబ్బందితో భూభారతి అమలుపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు ? ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి? ఎంత మందికి నోటీసులు ఇచ్చారు? క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా..? లేదా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణకు గురైనట్టయితే అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని, వెంటనే నోటీసులు జారీ చేస్తూ క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించాలన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ.. వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిదంగా మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేసి సకాలంలో సర్టిఫికెట్ల ప్రజలకు అందజేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎం ఎల్ యస్ పాయింట్ ద్వారా ప్రజలకు బియ్యం,నిత్యావసర సరుకులు వంటివి సరైన నాణ్యతతో, సరైన బరువుతో సరఫరా అవుతున్నాయో లేదో ఆకస్మికంగా తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని డి ఎస్ ఓ, పౌర సరఫరాల డిఎం , తహశీల్దారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమీక్షలో తహశీల్దార్ విజయ్ సాగర్, నాయబ్ తహసీల్దార్ వినయెందర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లల పథకాన్ని రద్దు చేసి నేరుగా నగదు బదిలీ చేయాలి.

బిజెపి పార్టీ రాష్ట్ర మత్స్యశాఖ కన్వీనర్ లోకనబోయిన రమణ ముదిరాజ్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఉచిత చేప పిల్లల పథకాన్ని రద్దుచేసి నేరుగా నగదు బదిలీ చేయాలనిబిజెపి పార్టీ రాష్ట్ర మత్స్యశాఖ కన్వీనర్ లోకనబోయిన రమణ ముదిరాజ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం మత్స్య కారులకు ప్రభుత్వం ఉచిత చాప పిల్లల పంపిణీ పథకం కింద ఇస్తున్న చాప పిల్లలు అక్టోబర్ నెల దాటుతున్న కూడా ఇంతవరకు సప్లై చేయకపోవడం తెలంగాణ ప్రభుత్వం అసమర్ధతను తెలియజేస్తుందని అన్నారు. ఆలస్యంగా పంపిణీ చేయడం వలన చాప పిల్లలు పెరగవు అంటూ వాస్తవంగా తెలంగాణ రాష్ట్రంలోని మత్స్యకారులంతా ముక్తకంఠంతో మాకు ఈ ఉచిత నాసిరకం చేప పిల్లలు వద్దు మొర్రో అని మొత్తుకుంటున్నా కూడా బలవంతంగా వారి మీద ఈ పథకాన్ని రుద్దడం ఎంతవరకు సభబని ప్రశ్నించారు ఈ పథకం అమలు వలన ఎవరికి మేలు జరుగుతుందనేది అందరికీ తెలిసిన విషయమే అని కావాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మత్స్యశాఖ ఈ పథకాన్ని బలవంతంగా అమలు చేస్తుందని దుయ్యబట్టారు, నిజంగా మత్స్యకారులకు మేలు చేయాలని చిత్తశుద్ధి గనక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటే వెంటనే ఈ ఉచిత చేపల పథకాన్ని రద్దుచేయాలని ఈ పథకం వల్ల దళారులు మాత్రమే లాభపడుతున్నారు . కాబట్టి తెలంగాణ రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి పునర్ ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

## ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామలాదేవికి

-ఘనంగా వీడ్కోలు మాజీ కార్పొరేటర్..కొమిరిశెట్టి సాయిబాబా



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల ఖాజాగూడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామలాదేవి పదవీ విరమణ సందర్భంగా శనివారం ఘనంగా అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ సాయిబాబా, శ్యామలాదేవి 36 సంవత్సరాల దీర్ఘకాల విద్యా సేవలను ప్రశంసిస్తూ ఆమెను ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులు కూడా సాయిబాబాని సన్మానించి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు సరిత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా పిఆర్టియు అధ్యక్షులు మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణ రెడ్డి, మండల విద్యాధికారి వెంకటయ్య, పిఆర్టియు మండల అధ్యక్షులు హనుమంతు, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శివరాజు, నరహరి, రాంభూపాల్ రెడ్డి, మాణిక్యం, జె.శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వీణమ్మ, సయ్యద్, టియుపిఎస్ అధ్యక్షులు రామచందర్, ప్రధాన కార్యదర్శి మన్యంకొండ, శివశంకర చారి, ఖాజాగూడ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, మండలంలోని అనేక మంది క్రియాశీల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం మార్కెట్ లో మక్కల కొనుగోలు ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్



(లోకల్ గైడ్ మహబూబాబాద్)కేసముద్రం మండల కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ లో పర్యటించి మక్కల కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ గంటా సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు ,అనంతరం మాట్లాడుతూ రైతులు కూడా తమతమ మక్కలను మార్కెట్ లో అమ్ముకోవాలని మరియు మంచి తేమ శాతం కూడా 14 కి తగ్గకుండా చూసుకొని వ్యవసాయ మార్కెట్ కి తీసుకురావాలని రైతులకు విజ్ఞప్తి చేశారు,అనంతరం వ్యవసాయ అధికారులకు కూడా పలు సూచనలు చేశారు ,రైతులకు ఎటువంటి పహానీలుగాని ,పాపుస్తకాలు గాని అడగవద్దని నారాయణపురం వంటి రైతులకు పసుపుస్తకం లేకుండా కూడా మర్కెట్ కి వచ్చిన సరుకులు తీసుకొని ఆదుకోవాలని సూచనలు చేశారు,కొనుగోలు మరియు తేమ వంటి దగర కూడా పక్షపాత ధోరణి లేకుండా పార్టీలకు అతీతంగా వివక్ష ధోరణి లేకుండా చూడాలని కోరారు,అనంతరం కేసముదేలికేసముద్రం మార్కెట్ లోలి మక్కల కొనుగోలు లిప్రారంభించిన:: ఎమ్మెల్యేకేసముద్రం మండల కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ లో పర్యటించి మక్కల కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ గంటా సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు ,అనంతరం మాట్లాడుతూ రైతులు కూడా తమతమ మక్కలను మార్కెట్ లో అమ్ముకోవాలని మరియు మంచి తేమ శాతం కూడా 14 కి తగ్గకుండా చూసుకొని వ్యవసాయ మార్కెట్ కి తీసుకురావాలని రైతులకు విజ్ఞప్తి చేశారు,అనంతరం వ్యవసాయ అధికారులకు కూడా పలు సూచనలు చేశారు ,రైతులకు ఎటువంటి పహానీలుగాని ,పాపుస్తకాలు గాని అడగవద్దని నారాయణపురం వంటి రైతులకు పసుపుస్తకం లేకుండా కూడా మర్కెట్ కి వచ్చిన సరుకులు తీసుకొని ఆదుకోవాలని సూచనలు చేశారు,కొనుగోలు మరియు తేమ వంటి దగర కూడా పక్షపాత ధోరణి లేకుండా పార్టీలకు అతీతంగా వివక్ష ధోరణి లేకుండా చూడాలని కోరారు.

### కళ్యాణ్ లక్ష్మీ షాది ముభారక్ చెక్కుల పంపిణీ

అనంతరం రైతు వేదిక వద్ద జరిగిన సమావేశంలో కళ్యాణ లక్ష్మి షాధిముభరక్ చెక్కులను కేసముద్రం తహశీల్దార్ సమక్షంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు,తర్వాత మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశం ఏర్పాటు లో ముఖ్యంగా ఇందిరమ్మ ఇల్లుల గురించి జరిగిన జాప్యం గురించి కూడా ఎమ్మెల్యే ఆరాధిసి ఎ అధికారి ఐన ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన విషయం లో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా చూడాలని,అంతేకాకుండా ఎ అధికారి ఐన నిర్లక్ష్యం వ్యవహరిస్తే సస్పెండ్ చేస్తామని అధికారులకు సూచించారు ప్రతి పేద లబ్ది ధరుణి కి కూడా ప్రభుత్వ ప్రతిఫలం అందాలని చెప్పారు.వరుసగా రెవిన్యూ ,వ్యవసాయ అధికారులతో రివ్యూ మీటింగ్ లో పలు సూచనలు చేశారు ,

ఈ కార్యక్రమం లో మండల అధికారులు మరియు రైతులు మండల నాయకులు పాల్గొనారు .

# 39 డివిజన్ సీసీ రోడ్లు డ్రైనేజీ కాలువలు వెంటనే ప్రారంభించాలి,షేక్ నాగుల్ మీరా సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి




సిపిఎం పార్టీ వన్ టౌన్ కమిటీ బృందం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి నాగుల మీరా వివరణ ఇస్తూ ఖమ్మం నగరంలోని స్థానిక సమస్యల గురించి రోడ్లు డ్రైనేజీ మిగతా ప్రధానమైన సమస్యల గురించి వివరణ ఇవ్వడం జరిగింది అదేవిధంగా సిపిఎం పార్టీ 39 డివిజన్ బాధ్యుడు ఖమ్మం డివిజన్ కమిటీ సభ్యుడు కూరపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. 1960 నాటి చిరావూరి గారి హయాంలో వేసినటువంటి రోడ్లు కాలువలు డ్రైనేజీ మాత్రమే ఉన్నాయి ఇన్ని ప్రభుత్వాలు మారినా మాత్రం ఎంతమంది నాయకులు గెలిచినా అక్కడ ప్రజలు ఇబ్బందికర వాతావరణంలో జీవిస్తున్నారు ఆ ఏరియా కి సంబంధించిన అభివృద్ధి పనులు పలుమార్లు సీసీ రోడ్డు కాలువల కోసం బడ్జెట్ కేటాయింపులు జరిగాయని కానీ ఇంతవరకు ఆ బడ్జెట్ కేటాయింపులు ఎటు వెళ్ళాయో తెలియని పరిస్థితి అని కూడా అక్కడ నివాస ప్రాంత ప్రజలు వెలిబుచ్చారు అని సిపిఎం పార్టీ వన్

ఖమ్మం: లోకల్ గైడ్ :మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ చిరావూరి 1960 నాటి రోడ్లు కాలువలు డ్రైనేజీ నివాస ప్రాంత ప్రజలు ఇబ్బందికర వాతావరణం.కూరపాటి శ్రీనివాస్ సీపీఎం డివిజన్ కమిటీ సభ్యుడు.ఖమ్మం నగర మున్సిపల్ కమిషనర్ గారికి 39 డివిజన్ తబేలా మసీద్ వెనకాల దర్గా లైన్ రోడ్డు డ్రైనేజీ స్థానిక సమస్యల గురించి వివరణ వినతి పత్రం..సిపిఎం పార్టీ వన్ టౌన్ కమిటీ.స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని వన్ టౌన్ ప్రాంతం 39 వ డివిజన్ శుక్రవార పేట లోని తబేల మసీద్ వెనుక భాగం దర్గా రోడ్డు నుండి శివాలయం గుడి వరకు సిసి రోడ్లు డ్రైనేజీ కాలువల వ్యవస్థను వెంటనే ప్రారంభించాలని ఖమ్మం నగర మున్సిపల్ కమిషనర్ గారికి టౌన్ కమిటీ వెలిబుచ్చడం జరిగింది కమిషనర్ గారు సానుకూలంగా స్పందించి రేపటి నుంచి ఈఈ గారికి ఆదేశాలు ఇస్తున్నాను అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర సిపిఎం పార్టీ నాయకులు రాము సుందర్రావు ,జూపల్లి విష్ణువర్ధన్ , పాల్గొనడంలో జరిగింది..

# చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ దాడి ఘటన మీద కేసు ఎందుకు నమోదు చేయడం లేదు.....?

నవంబర్ 1 న హైదరాబాద్ లో లక్షలాది మందితో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ...

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ.



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):వివరణ :- దేశ రాజధానిలో, అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి జరిగితే ఇంకా కేసులు ఎందుకు నమోదు చేయడం లేదు ? ఎన్నో కేసులను సుమోటో గా స్వీకరిస్తున్న పోలీసు వ్యవస్థకు , న్యాయవ్యవస్థకు చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి కనిపించడం లేదా అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు.హనుమకొండ హరిత కాకతీయ హెూటల్ లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుందని అన్నారు. ఈ దాడి జరిగి నేటికి 19 రోజుల గడుస్తున్నా ఇప్పటికీ కేసు నమోదు చేయకపోవడం దారుణమని అన్నారు. జస్టిస్ గవాయ్ స్థానంలో ఉన్నత కులాలకు చెందిన జడ్జీ ఉంటే కేసు నమోదు చేయడంలో ఇలా నిర్లక్ష్యం చేసి ఉండే వారా..? అని ప్రశ్నించారు. రామ మందిరం కేసు విషయంలో అప్పటి జడ్జిలు రాముడు అయోధ్యలో పుట్టాడని మీకేమైనా ఆధారాలు ఉన్నాయ అని ప్రశ్నించిన ఆ జడ్జిల మీద అప్పుడు దాడి చెయ్యలేదు ఎందుకు...? ఎందుకంటే ఆ ప్రశ్నించిన జడ్జీలు అగ్రకులాలు కాబట్టి వారిపై దాడి జరగలేదు కానీ సీజే గవాయి ఒక దళితుడు కాబట్టి దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే జస్టిస్ బిఆర్ గవాయ్ మీద జరిగిన దాడి దళితులపైన జరిగిన దాడిగా చూస్తున్నామని అన్నారు.దళితులు ఎంత ఉన్నత స్థానానికి కష్టపడి ఎదిగినా కుల రక్కసి వెంటాడుతుందని అన్నారు.అందుకే గవాయి పై జరిగిన దాడి ఘటనను నిరసిస్తూ జాతీయ స్థాయిలో దళితుల ఆత్మగౌరవ పోరాటం చేపడుతున్నామని అన్నారు. గవాయ్ పైన జరిగిన దాడి వల్ల దేశంలో ఉన్న దళితుల హృదయాలు తీవ్ర ఆవేదనకు గురయ్యాయని అన్నారు.కానీ 19 రోజులుగా ఎదురు చూస్తున్నా నేటికీ న్యాయం జరగలేదని అన్నారు. కనుకనే ఉద్యమానికి పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. తక్షణమే దాడి ఘటన మీద కేసు నమోదు చేయాలి.నిందితుడిని అరెస్టు చేసి జైలులో పెట్టాలి.అలాగే ఈ ఘటన మీద సుప్రీం కోర్టు రిటైర్డు జడ్జీ చేత విచారణ జరిపించి దీని వెనుక ఉన్న శక్తులను గుర్తించాలి.ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా సహించేది లేదని అన్నారు.చీఫ్ జస్టిస్ గవాయి పై దాడి విషయంలో న్యాయాన్ని కోరుతూ నవంబర్ 1 న లక్షలాది మందితో ఛలో హైదరాబాద్ పేరుతో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తామని , ఈ ర్యాలీలో ఆత్మగౌరవంతో జీవించాలని కోరుకునే దళిత ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ...కందుకూరి సోమన్న మాదిగ జిల్లా ఇన్చార్జ్ ,గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి ,అక్కెనకుంట వెంకటస్వామి మాదిగ ఎమ్మెస్ పి జిల్లా సీనియర్ నాయకులు ,చాతల శివ మాదిగ మాదిగ యువసేన నాయకులు ,బొక్కల నారాయణ మాదిగ ఎమ్మెస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి ,మంద వర్దన్ మాదిగ ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొక్క రాజేష్ మాదిగ ,అడ్డూరి అనిల్ మాదిగ, తో పాటుగద్దల సుకుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హనుమకొండ జిల్లా..తదితరులు పాల్గొన్నారు.

# సిసిఐ పత్తి కొనుగోలు సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



గద్వాల, లోకల్ గైడ్:జిల్లా కేంద్రంలోని బాలాజీ జీన్నింగ్ మిల్లులో శనివారం సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీసీఐ ద్వారా త్వరగా ప్రారంభించాలి కానీ చాలా ఆలస్యంగా ప్రారంభిస్తున్నందుకు చింతిస్తున్నానని తెలిపారు. కేంద్రానికి వచ్చే రైతులు కపాస్ కిసాన్ యాప్ లో ఆన్లైన్ చేసుకునే ప్రాసెస్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయం, రైతుల్లో అంత టెక్నాలజీ ఇంకా పెరగలేదన్నారు. ఈ యాప్ ప్రక్రియ రైతులకి ఇబ్బందికరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. సిసిఐ కొనుగోలు కేంద్రం వల్ల రైతులకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ యాప్ విధానాన్ని రద్దు చేసి, గతంలో లాగా కొనుగోళ్లను సరళీకృతం చేయాలని కోరారు. డైరెక్ట్‌గా వచ్చి, వాహనంలో పత్తిని వే-బ్రిడ్జ్‌పై తూకం వేసి, వారి అకౌంట్‌లో డబ్బులు పడే విధానాన్ని పునః ప్రారంభించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో పునారాలోచన చేయాలన్నారు. పత్తిలో 8-12 తేమ శాతం ఉంటేనే కొంటామనడం సరికాదని, ఇటీవల వర్షాల కారణంగా అంత తక్కువ తేమ శాతం ఉండదని, దీనివల్ల ఒక్క రైతు రాలేరని తెలిపారు. రంగు మారిన పత్తిని కొనుగోలు చేయాలని తెలిపారు. దేశం, రాష్ట్రంలో ప్రభుత్వాలు ఏ పని తలపెట్టిన రైతులకు మేలు చేసే విధంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు, మల్దకల్ పాక్స్ చైర్మన్ తిమ్మారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ట్రిబ్యునల్ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీలు రాజారెడ్డి, విజయ్ కుమార్, ప్రతాప్ గౌడ్, సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, సత్య రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్లు సోమన్న, అంజి, తదితరులు పాల్గొన్నారు.

## 27న క్యాన్సర్ ఉచిత వైద్య శిబిరం...
### అవకాశాన్ని ఉపయోగించుకొని
### జాగ్రత్తలు తీసుకోండి - అభినవ్ హై స్కూల్ అధినేత పి రమణ..

ఖమ్మం: లోకల్ గైడ్:ఈనెల 27 సోమవారం ప్రముఖ విద్యాసంస్థ అభినవ్ హై స్కూల్ ఆధ్వర్యంలో కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్ హైదరాబాద్ మరియు ఎన్నారై పేరెంట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కమిటీ సంయుక్త సౌజన్యంతో ఖమ్మం త్రీ టౌన్ పంపింగ్ వెల్ రోడ్ అభినవ్ హై స్కూల్ ఆవరణలో జరిగే ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అభినవ్ హై స్కూల్ అధినేత పి రమణ, కరస్పాండెంట్ పారుపల్లి అరుణ కుమారి కోరారు. వారు ఒక పత్రికా ప్రకటనలో వివరాలు తెలిపారు. వైద్య శిబిరంలో నోటి క్యాన్సర్ కోసం ఓరల్ టెస్ట్, రొమ్ము కాన్సర్ టెస్ట్, క్యాన్సర్ రిస్క్ అసెస్మెంట్ స్కానింగ్, పాప్ స్మియర్ టెస్ట్, గర్భాశయ స్కానింగ్, ఊపిరితిత్తుల ఎక్సరే తదితర క్యాన్సర్ టెస్ట్ లు ఉచితంగా చేస్తారు అని తెలిపారు. హైదరాబాద్ నుంచి ప్రముఖ డాక్టర్లు హాజరు అయి అవసరమైన వైద్య సేవలు అందిస్తారని పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వైద్య శిబిరం నడుస్తుంది అని తెలిపారు. నగర ప్రముఖులు గూడూరు సత్యనారాయణ, డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్, కానూరి హిమబిందు తదితరులు పాల్గొంటారని తెలిపారు. మరిన్ని వివరాలకు 9949979779 - 7013967208 పోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## సిసిఐ పత్తి కొనుగోలు సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



గద్వాల, లోకల్ గైడ్:జిల్లా కేంద్రంలోని బాలాజీ జిన్నింగ్ మిల్లులో శనివారం సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీసీఐ ద్వారా త్వరగా ప్రారంభించాలి కానీ చాలా ఆలస్యంగా ప్రారంభిస్తున్నందుకు చింతిస్తున్నానని తెలిపారు. కేంద్రానికి వచ్చే రైతులు కపాస్ కిసాన్ యాప్ లో ఆన్లైన్ చేసుకునే ప్రాసెస్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయం, రైతుల్లో అంత టెక్నాలజీ ఇంకా పెరగలేదన్నారు. ఈ యాప్ ప్రక్రియ రైతులకి ఇబ్బందికరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. సిసిఐ కొనుగోలు కేంద్రం వల్ల రైతులకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ యాప్ విధానాన్ని రద్దు చేసి, గతంలో లాగా కొనుగోళ్లను సరళీకృతం చేయాలని కోరారు. డైరెక్ట్గా వచ్చి, వాహనంలో పత్తిని వే-బ్రిడ్జ్పై తూకం వేసి, వారి అకౌంట్లో డబ్బులు పడే విధానాన్ని పునః ప్రారంభించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో పునారాలోచన చేయాలన్నారు. పత్తిలో 8-12 తేమ శాతం ఉంటేనే కొంటామనడం సరికాదని, ఇటీవల వర్షాల కారణంగా అంత తక్కువ తేమ శాతం ఉండదని, దీనివల్ల ఒక్క రైతు రాలేరని తెలిపారు. రంగు మారిన పత్తిని కొనుగోలు చేయాలని తెలిపారు. దేశం, రాష్ట్రంలో ప్రభుత్వాలు ఏ పని తలపెట్టిన రైతులకు మేలు చేసే విధంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు, మల్దకల్ పాక్స్ చైర్మన్ తిమ్మారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ట్రిబ్యునల్ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీలు రాజారెడ్డి, విజయ్ కుమార్, ప్రతాప్ గౌడ్, సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, సత్య రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్లు సోమన్న, అంజి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రజకుల హక్కులపై నిరంతరం పోరాటం చేసే సంఘం..

టి.ఆర్.వి.ఎస్ జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య.




తొర్రూర్,(లోకల్ గైడ్) రజకుల హక్కులపై నిరంతరం పోరాటం చేసే సంఘం తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం అని ఆ సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య అన్నారు.తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం (టి ఆర్ వి ఎస్) ఏర్పడి నేటికీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం స్థానిక గెస్ట్ హౌస్ లో కేక్ కటింగ్ ఏర్పాటునూ టిఆర్విఎస్ పట్టణ అధ్యక్షుడు చింతల మధు, మండల అధ్యక్షులు నిమ్మల సోమయ్య అధ్యక్షతన ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య మండల నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది. అనంతరం సారయ్య మాట్లాడుతూ, టి ఆర్ వి ఎస్ అనేది రజకుల సమస్యలపై అనేక పోరాటాలు చేసి రజకుల హక్కుల సాధనలో ముందుండి పోరాడుతుందని, రాష్ట్రంలో నలుమూలలో రజకులపై జరిగే దాడులు, వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించడం మొదలైన సమస్యలను నివారించడంలో ముందుండి పోరాడే సంఘం ఏదైనా ఉంది అంటే అది తెలంగాణ రజక వృత్తిదారుల సంఘమే అని అన్నారు.అంతేకాకుండా 50 ఏళ్లు పైబడిన రజక వృత్తిదారులకు పెన్షన్ పథకం ఏర్పాటు చేయాలని, రజక వృత్తిదారుల యొక్క ఉచిత విద్యుత్ పథకం పెండింగ్ బిల్లుల బకాయిలను విడుదల చేయాలని మరియు రజకులకు ప్రత్యేక రక్షణ హక్కు చట్టాన్ని తీసుకురావడం మొదలైన సమస్యలపై తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం తొర్రూర్ మండలం కార్యదర్శి పొడకండి శేఖర్, పట్టణ కార్యదర్శి చింతల రాజు, నాయకులు మచ్చ యాకయ్య, లొంక శ్రీకాంత్, మడిపెద్ది కార్తీక్, సట్ల చంటి, పైండ్ల వినయ్, పైండ్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం సందర్భంగా పడాల బిక్షపతి కళాకారునికి ఘనంగా సన్మానం



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): శనివారం రోజు అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం పురస్కరించుకొని వరంగల్ రామన్నపేట లోనిడాక్టర్ ,ఏ ,రాజేంద్ర ప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రామన్నపేట లోని ప్రముఖ కళాకారుడు మేకపాటిస్టఅయినా,పడాల బిక్షపతి నీ ఘనంగా శాలువాతో, మొక్కతో,సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్ట్ డైక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఓరుగల్లు కళాకారులకు కాచానిగా పూర్వకాలం నుండి రాజులు కలలను పోషిస్తూ కళాకారులను జీవనోపాధి కల్పిస్తూ ప్రజలను సంతోషపెట్టేవారు. అలాగే కళాకారులు కూడా వారి జీవనోపాధితో పాటు ప్రజలకు రాజుకు సహచర మంత్రులకు అందరికీ వివిధ కళా నృత్యంలో ప్రజలను పరవపసింపేజారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ నేను చిన్నతనం నుండి అంటే దాదాపు 60 సంవత్సరాల నుంచి ఇదే వృత్తిలో కొనసాగుతూ వివిధ భంగిమలలో విద్యార్థిని విద్యార్థులకు, పెద్దలను వివిధ రూపాల్లో తీర్చిదిద్దుతూ జీవనం సాగిస్తూ ప్రజలకు కళారూపకాన్ని మరిచిపోకుండా నా వంతుగా కృషి చేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ తో పాటు, భార్య లక్ష్మి, మిట్టపల్లి సమ్మయ్య, సదానందం స్థానిక పుర ప్రముఖులు అందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జనగామ జిల్లా బిసి కుల సంఘాల కార్యాచరణ కమిటీ



జనగామ టౌన్ ( లోకల్ గైడ్) :- జనగామ జిల్లా కేంద్రంలో బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో 42 శాతం రిజర్వేషన్ సాధన కొరకు తెలంగాణ లో ముందుండే జిల్లాగా జనగామ జిల్లా కేంద్రంలో ఈరోజు బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో జనగామ జిల్లా బీసీ ల సంఘాల కార్యాచరణ కమిటీ ని ప్రతి కులం నుండి ఒక్కొక్కరిని కన్వీనర్లుగా నియమించుకొని వీరి ఆధ్వర్యంలో ప్రతి మండలంలో కమిటీలను నిర్మించుకొని గ్రామస్థాయి వరకు బీసీ కుల సంఘాలు ఐక్యంగా ఉండే విధంగా ఏర్పాటు కావాలనే ఉద్దేశంతో ఈరోజు జనగామ జిల్లా కేంద్రంలో ఎన్.ఎం.ఆర్ గార్డెన్ లో సమావేశం కావడం జరిగింది ఈ యొక్క సమావేశంలో విశ్వబ్రాహ్మణ పంచదాయి కులాలుగా ఉన్నటువంటి ఐదు కులాల నుండి ఒక్కొక్కరిగా కన్వీనర్లను నియమించు కోగా కమ్మరం వృత్తి నుండి దీగోజు నరసింహ చారి వడ్రంగి వృత్తి నుండి దీగోజు.సాంబాచారి కంచరం వృత్తి నుండి అయిలా సోమనసిమాచారి మరియు స్వర్ణకార వృత్తి నుండి చిన్నోజు నగేష్ ను అదేవిధంగా మహిళ సంఘం ఆధ్వర్యంలో మన కులస్తురాలైన మద్దోజు గంగాభవానిని ఏకగ్రీవంగా బీసీ జిల్లా కమిటీలో తీసుకోగా ఎన్నికైన కన్వీనర్లు మాకు ఈ బాధ్యత అప్పగించినందుకు జనగామ జిల్లాలోని ప్రతి మండలంలోని మా కులస్తులను చైతన్యపరిచి బీసీ రిజర్వేషన్ సాధించుకునే అంతవరకు పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు యొక్క కార్యక్రమంలో జిల్లాలోని బీసీ కులస్తులు అందరూ పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ




తొర్రూరు(లోకల్ గైడ్)లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య ఆధ్వర్యంలో శనివారం సూర్య సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ వైద్యులు లయన్ డాక్టర్ సునీల్ పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహకారంతో మండలంలోని మాటేడు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 30 మంది విద్యార్థినీ,విద్యార్థులకు రూ.12 వేల విలువ గల ఆల్ ఇన్ వన్ పుస్తకాలు,రూ.2 వేల విలువ గల ఎన్ఎంఎంఎస్ పుస్తకాలు, విద్యార్థులు పాఠశాల ఆవరణలో కూర్చోవడానికి రూ.2వేల విలువగల టార్పాలిన్ ను అందజేశారు. ఈ సందర్భంగా డెంటల్ డాక్టర్ సునీల్ మాట్లాడుతూ విద్యార్థులు దంతాలు పాడు కాకుండా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.పాఠశాల విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్య క్రమంలో క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, క్లబ్ జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్, ప్రధానోపాధ్యాయులు కె.ప్రభాకర్, ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం తైతెలు పాల్గొన్నారు.

## నిస్వార్థమైన సేవ ప్రతీ ఒక్కరిని ఉన్నతంగా నిలబెడుతుంది

జనగామ డిఐఈఓ కల్లూరి జితేందర్ రెడ్డి.



జనగామ జిల్లా. లోకల్ గైడ్ ప్రతినిధి):-జనగామ ఇంటర్ విద్యా అధికారికి అభినందనల వెల్లువ..ఉత్తమ ప్రిన్సిపాల్ గ్రహీతకు ఘన సన్మానం.నిరుపేద విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడాలని డిఐఈఓ పిలుపు.జనగామ జిల్లా ఇంటర్ విద్యా అధికారి కల్లూరి జితేందర్ రెడ్డిని ఒకేషనల్ ఒప్పంద అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. శనివారం జనగామ కలెక్టరేట్ లోని జిల్లా ఇంటర్ విద్య కార్యాలయంలో జితేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా జనగామ జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన ఒకేషనల్ ఒప్పంద అధ్యాపకులు కలిసి పలు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు . ఈ సందర్భంగా ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు గ్రహీత అయిన దేవరుప్పల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కల్లూరి జితేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఒకేషనల్ అధ్యాపకులు బిల్లాశంకర్ మాట్లాడుతూ రెగ్యులర్ కాకుండా మిగిలిపోయిన ఒకేషనల్ ఒప్పంద అధ్యాపకులు కోర్టులలో పోరాడుతున్న విషయాలను డిఐఈఓ కు తెలియజేశారు. సాంక్షన్ పోస్టులు లేవు అనే కారణంతో తమకు అన్యాయం జరిగిందని పెద్ద మనసుతో తమను ఆదరించాలని కోరారు. జనరల్ ఫౌండేషన్ కోర్స్ ఒప్పంద అధ్యాపకులు మరిపెల్లి రవి ప్రసాద్ మాట్లాడుతూ ఒకేషనల్ లో చదివిన విద్యార్థులు ఇటీవల గ్రూప్ వన్ ఆఫీసర్లుగా నిలిచారని పేద విద్యార్థులను తీర్చిదిద్దడంలో గత రెండు దశాబ్దాలుగా కష్టపడుతున్న తాము రెగ్యులరైజేషన్ కు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యల ను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తమను ఆదుకోవాలని ఈ సందర్భంగా రవి ప్రసాద్ డిఐఈఓ ను కోరారు. ఒకేషనల్ ఒప్పంద అధ్యాపకుల రాష్ట్ర మీడియా బాధ్యులు కదిర రవీందర్ మాట్లాడుతూ ఒకేషనల్ విభాగంలో సింగిల్ పోస్ట్ తో అధ్యాపకులు చాలా ఇబ్బంది పడుతున్నారని కొన్ని కళాశాలలో జి ఎఫ్ సీ లెక్చరర్లు కూడా లేరని పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని జిఎఫ్సి సబ్జెక్టుకి గెస్టు లెక్చరర్స్ ను నియమించాలని కోరారు సకాలంలో తమకు జీతాలు చెల్లిస్తున్న ఇంటర్ విద్య అధికారులకు మరియు డిఐఈఓ కార్యాలయ సిబ్బంది కన్నా వినయ్ కుమార్ గారికి ఈ సందర్భంగా ఒప్పంద అధ్యాపకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఒకేషనల్ మహిళా ఒప్పంద అధ్యాపకురాలు పోలేపాక ప్రియదర్శిని మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో ఒకేషనల్ కోర్సుల లోనే విద్యార్థులు ఎక్కువగా చేరి జీవితంలో త్వరగా ఉద్యోగం సాధించి స్థిరపడుతున్నారని తెలిపారు. తమకు మరింత సహాయ సహకారాలు అందిస్తే ఒకేషనల్ కోర్సులలో ఇంకా అడ్మిషన్స్ పెరిగే అవకాశం ఉందని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్యాధికారి కల్లూరి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో విద్యను అందించాలని అధ్యాపకులకు సూచించారు. నిస్వార్థ మైన సేవ ప్రతి ఒక్కరిని జీవితంలో ఉన్నతంగా నిలబెడుతుందని, ప్రతి ఒక్కరూ తాము చేస్తున్న వృత్తికి న్యాయం చేస్తే అది సమాజానికి మంచి ఫలితాలను అందిస్తుందని అన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం మరియు ఇంటర్ విద్య కమిషనర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సకల సౌకర్యాలు ఏర్పాటు చేయటంతోపాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని తెలిపారు. రెగ్యులర్ కాకుండా మిగిలిపోయిన ఒప్పంద అధ్యాపకులు మనోధైర్యంతో ముందుకు వెళ్లాలని మీరు చేసిన సేవకు భగవంతుడి ఆశీస్సులు మీకు తప్పక లభిస్తాయని ఒకేషనల్ ఒప్పంద అధ్యాపకులను జితేందర్ రెడ్డి భుజం తట్టి మనోధైర్యాన్ని అందించారు. మంచి ఫలితాల కోసం మీరు జూనియర్ కళాశాలలో చేపడుతున్న సేవకు ప్రభుత్వం తప్పకుండా మిమ్మల్ని ఆదరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ రాబోయే వార్షిక పరీక్షల కోసం విద్యార్థులను సన్నద్ధం చేయాలని మంచి ఫలితాలు సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని డి ఐ ఈ ఓ జితేందర్ రెడ్డి కోరారు.

## డిఎస్పీగా ఎంపికైన గోర్ల సుమశ్రీ ని సన్మానించిన జిల్లా ఎస్పీ




వనపర్తి జిల్లా తెలంగాణ లోకల్ గ్రేడ్ అక్టోబర్ 25: వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్కు చెందిన గోర్ల కృష్ణయ్య, సంతోషమ్మ దంపతుల కుమార్తె గోర్ల సుమశ్రీ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్-1 ఫలితాలలో డీఎస్పీగా ఎంపికైన సందర్భంలో, శనివారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ లిరావుల గిరిధర్, మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ఎస్పీ సుమశ్రీ ని శాలువాతో సన్మానించి హృదయపూర్వకంగా అభినందించారు. భవిష్యత్తులో పోలీసువ్యవస్థలో ప్రజలకు ఆదర్శప్రాయమైన సేవలు అందించాలని ఆమెకు సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. యువత తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఉన్నత స్థానాలను అధిరోహించడం ఎంతో గర్వకారణం. సుమశ్రీ విజయం అనేక మందికి స్ఫూర్తిదాయకమన్నారు.పోలీసు సేవ అనేది ప్రజలకు అంకితభావంతో చేయాల్సిన పవిత్ర బాధ్యత. అవినీతికి దూరంగా ఉండి నిష్పాక్షికంగా ప్రజలకు సేవ చేయడం ద్వారా మాత్రమే నిజమైన గౌరవం పొందవచ్చని. సుమశ్రీ లాంటి ప్రతిభావంతులైన యువత పోలీసుశాఖలో చేరడం సమాజానికి గర్వకారణం," అన్నారు. సుమశ్రీ తన తల్లిదండ్రుల నిరంతర ప్రోత్సాహం, ఆశీస్సులు, గురువుల మార్గదర్శకత వల్ల విద్యా మార్గంలో నడిపిన సహకారం వల్లే ఈ స్థాయికి చేరుకున్నారని. తల్లిదండ్రుల ప్రోత్సాహం, నిబద్ధత పిల్లల విజయానికి మూలాధారం. సుమశ్రీ విజయం అనేక యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని సుమశ్రీ తన తల్లిదండ్రుల ఆశీస్సులు, గురువుల మార్గదర్శకత వల్లనే ఈ స్థాయికి చేరుకున్నారని ఎస్పీ అన్నారు.ఈ కార్యక్రమంలో సుమశ్రీ తల్లి సంతోషమ్మ, మాదిగ దండోరా రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్, కోళ్ల వెంకటేష్, సామాజిక కార్యకర్త, సోమశేఖర్, బంధువులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అగమ్యగోచరంగా వైద్యఆరోగ్యశాఖ.. వరంగల్ ఎంజీఎం లో రోగుల అవస్థలు, పట్టని అధికారులు



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి దుర్భర స్థితిలో ఉందని అన్నారు. ఇద్దరు పేషెంట్లు ఒకే బెడ్లో ఉండటమే కాకుండా.. ఒకే సిలిండర్ను ఇద్దరిద్దరికీ ఒకేసారి ఉపయోగిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. పేషంట్లను తరలించేందుకు కేర్ టేకర్ లేకపోవడంతో కుటుంబ సభ్యులే ఇద్దరు చిన్నారులను ఆక్సిజన్ సిలిండర్తో తరలిస్తున్నారని వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ వైద్యులపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లల పరిస్థితి విషమంగా ఉండటంతో తల్లిదండ్రులే సిలిండర్ను తీసుకొని వైద్య పరీక్షలకు వెళ్తున్న వైనం నెలకొంది అని ప్రజలు మండిపడుతున్నారు.

## మదిర నియోజకవర్గ కేంద్ర ప్రభుత్వ డిగ్రీ / జూనియర్ కళాశాల..

హలో దళిత విద్యార్థి నవంబర్

1న ఛలో హైదరాబాద్. దళితుల ఆత్మ గౌరవ మహార్యాలీ



ఖమ్మం జిల్లా మధిర: లోకల్ గైడ్ : సీజేఐ బిఆర్ గవాయి గారిపై జరిగిన అమానవీయ దాడికి నిరసనగా మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపుతో దళితుల ఆత్మగౌరవ మహా ర్యాలీ. దళిత విద్యార్థులారా లక్షలాదిగా తరలిరండి. ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు సగ్గుర్తి శాంప్రసాద్ మాదిగ మాదిగ ఆధ్వర్యంలో విద్యార్థుల సన్నాక సమావేశం.గవాయి గారిపై దాడి దేశంలోని దళితుల అందరిపై దాడి జరిగినట్టే మన ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటుదాం కదలిరండి.

### గవాయి గారిపై దాడి ముమ్మాటికీ కులహంకార దాడే!

దాడి చేసిన నిందితుడు రాకేష్ కిషోర్ పై ఇప్పటికీ కేసు పెట్టకపోవడం, శిక్షించకపోవడం దేశ కుల వ్యవస్థలోని అగ్రకుల అహంకారనికి నిదర్శనం.గవాయి గారి వెంట, యావత్తు దళిత జాతి వెంట మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలోని మాదిగ జాతి ఉన్నది!ఆత్మగౌరవానికి మించి మాకు ఏది ముఖ్యం కాదు దానికి ఆటంకం కలిగితే ఎంతటి వారినైనా వదిలేది లేదు! యూనివర్సిటీల నుండి, కళాశాలల నుండి,సంక్షేమ హాస్టల్ల నుండి మొత్తం దళిత విద్యార్థులు లక్షలాదిగా కదలి రావాలని పిలుపు.

## మాగంటి సునీతమ్మ గెలుపు కొరకు ఎన్నికల ప్రచారం

మాగంటి అక్షర,దిశిరల ఎన్నికల ప్రచారం

ప్రచారంలో పాల్గొన్న ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ గెలుపు కొరకు మాగంటి అక్షర,దిశిరలతో కలిసి సోమాజిగూడ డివిజన్లో ఎల్లారెడ్డిగూడ అంబేద్కర్ నగర్ బస్తీలలో ఇంటింటి ప్రచారం చేశారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన మహిళకు 2500 ఇస్తామని, అమ్మాయిల స్కూటీలు,పెళ్లి చేసుకునే యువతులకు తులం బంగారం ఇస్తామని చెప్పి ఓట్లు దండుకున్నారేతప్ప,పథకాలను అమలు చేయలేరని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ ఇచ్చిన పెన్షన్లను,కళ్యాణ లక్ష్మిలను,షాదీ ముబారక్ వంటి పథకాలను సరిగ్గా అమలు చేయలేకపోతున్నారని ఎన్నికల్లో కాంగ్రెస్కు బుద్ధి చెప్పి,బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతమ్మను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచారంలో భూత్ ఇంచార్జిలు,స్థానిక నాయకులు బీఆర్ఎస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్ తెలంగాణ
ఆదివారం - 26- అక్టోబర్ - 2025

## తొర్రూరు టౌన్ ఫోటో పంచముఖ నాగేంద్ర స్వామి ఆలయంలో పాల్గొన్న భక్తులు

ఘనంగా నాగుల చవితి వేడుకలు



తొర్రూరు టౌన్ (లోకల్ గైడ్) కార్తీక మాసం శు. చవితిని నాగుల చవితిగా జరుపుకుంటారు సర్ప దోషాలు ఉన్నవారు నాగుల చవితి రోజున వాల్మీకము అనగా పుట్టను దర్శించి ఆ పుట్టు యొక్క మట్టిని బొట్టుగా కనతలు వద్ద పెట్టుకుని లేదా చెవి కొనల వద్ద పెట్టుకొని కొంత పుట్ట మట్టిని తీసుకుని వచ్చి ఇంటి బయట ద్వారమునకు ఇరువైపులా నాగ చిహ్నములు గీయడం వల్ల ఆ ఇంటికి సర్ప దోష బాధలు ఉండవని మరియు ఎటువంటి సర్పములు కూడా ఆ ఇంటికి దరి చేరవని విశ్వసిస్తారు. డివిజన్ కేంద్రంలోని పంచముఖ నాగేంద్ర స్వామి ఆలయంలో కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆలయ అర్చకులు ఓలేటి గీతాచార్యులు స్వామివారికి పంచామృతాల అభిషేకము భక్తుల గోత్రనామార్చనలు ప్రత్యేక అలంకరణ, పలు కార్యక్రమాలు నిర్వహించారు పట్టణంలోని వెంకటాపురంలోకి వెళ్లే మార్గంలో కాటమయ్య గుడి సమీపంలో ఉన్న పుట్ట వద్ద భక్తులు ఉదయం నుండి చేరుకొని పుట్టలో పాలు పోస్తూ పూజలు చేసారు .స్వామిని పూజిస్తూ తమ మొక్కులు చెల్లించుకున్నారు. పంచముఖ నాగేంద్ర స్వామి ఆలయంలో భక్తులకు ప్రసాద వితరణ చేశారు. వాటి మీద ఉన్న నాగేంద్ర స్వామి విగ్రహం వద్ద వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉన్న ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నాగేంద్ర స్వామి విగ్రహాల వద్ద భక్తులు పాలు ప్రసాదాలు పెట్టి పూజలు చేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గోపారపు నాగేశ్వర రావు, కల్లూరి నాగేంద్ర చారి ,దారా నాగ శివప్రసాద్, చకిలేల నాగరాజు, వనమాల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## విజయ కార్డియాక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

డాక్టర్ చందులాల్ రాథోడ్ అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



( లోకల్ గైడ్ షాద్ నగర్ ) షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలం చిన్న ఉమ్మెంత్యాల గ్రామం లో విజయ కార్డియాక్ హాస్పిటల్ డాక్టర్ చందులాల్ రాథోడ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చందులాల్ పేదవారు, ఆర్థిక స్తోమత లేనివారు ఎంతోమంది ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ పెద్ద పెద్ద ఆసుపత్రి లలో చూయించోకోవడానికి వెనకడుగు వేస్తారని ఇలాంటి వారికోసం ప్రతి వారం విజయ కార్డియాక్ హాస్పిటల్ తరుపున ఉచితంగా హెల్త్ క్యాంపు లు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఈ రోజు కొందుర్గు మండలం చిన్న ఉమ్మెంత్యాల గ్రామం లో హెల్త్ క్యాంపు నిర్వహించామని అన్నారు. ఈ హెల్త్ క్యాంపు లో మొత్తం 256 మంది పాల్గొన్నారని అందులో 60 మందికి ఈసిజి చేశామని, 256 మందికి బీపీ, షుగర్ టెస్ట్ లు చేశామని అన్నారు. ఇందులో 10 మంది కి గుండెకు సంబందించిన సమస్యలు ఉన్నాయని తెలిపారు. వారిని వీటిపై అవగాహనా కల్పించి కౌన్సెలింగ్ చేసి వారికీ ఉచితంగా మందులు పంపిణి చేశామని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం ముఖ్య ఉద్దేశం పేద ప్రజలు అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు నాణ్యమైన వైద్యం చేయించుకోలేరు కాబట్టి అలాంటి పేద ప్రజల సమస్యలను తీర్చడానికి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ ఉచిత వైద్య శిబిరంలో ఉచితంగా పరీక్షలు చేసి అవసరమైన ఆపరేషన్లు కూడా చేయడం జరుగుతుందని అన్నారు. ఉచిత వైద్య శిబిరాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ హెల్త్ క్యాంపు లో డాక్టర్లు, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

## జాతీయ సాంకేతిక సంస్థ (నిట్) సాంకేతిక వార్షిక మహోత్సవం

వేడుకగా ముగిసిన టెక్నోజియన్ ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):వరంగల్ జాతీయ సాంకేతిక సంస్థ వార్షిక (నిట్)సాంకేతిక మహోత్సవం టెక్నోజియన్ శనివారం వేడుకగా ముగిసింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా వరంగల్ ఎన్ఐటి పూర్వ విద్యార్థిని (సివిల్ ఇంజనీరింగ్ విభాగం నుండి ఎం.టెక్ జియోటెక్నికల్ ఇంజనీరింగ్), బెంగళూరు భారతీయ విజ్ఞాన సంస్థ ప్రొఫెసర్ జి. మాధవి లతా హాజరై ప్రపంచంలోనే ఎత్తైన చెనాబ్ రైల్వే వంతెనపై ఇచ్చిన నిపుణ ఉపన్యాసం ప్రేరణాత్మకంగా, ప్రధానాకర్షణగా నిలిచింది. సాంకేతిక ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు. వెంకన్న టెక్నోజియన్ ఉద్దేశ్యాన్ని, సృజనాత్మకత, సహకారం, సాంకేతిక ప్రతిభకు నిదర్శనమన్నారు. ఆయన ఆధ్వర్యం లో ప్రాజెక్ట్ ఎక్స్పో, ఉమెన్ ఇన్ టెక్ ఫోరం, జాతీయ స్థాయి బ్లేజ్ గేమింగ్ అండ్ కోడింగ్ మారథాన్ వంటి ముఖ్య కార్యక్రమాలు నిర్వహించారు. డీన్ (స్టూడెంట్ వెల్ఫేర్) డాక్టర్ కె. కిరణ్ కుమార్ ముఖ్య అతిథి సందేశాన్ని ప్రశంసించారు. ఈ ఏడాది దాదాపు 7000 మంది విద్యార్థులు పాల్గొనగా, విస్తృత శ్రేణి వర్క్‌షాప్‌లు, నిపుణుల ఉపన్యాసాలు, పోటీలు ప్రధాన ఆకర్షణలు గా నిలిచాయి. బ్లేజ్, షార్క్ ట్యాంక్ 2.0, రాకెట్ డిజైన్ అండ్ లాంచ్ (లాంచ్‌ప్యాడ్), బాంబ్‌స్ అవే, స్వాప్ స్టాప్ మొదలైన ఈవెంట్స్, వినోదాత్మక పోటీలు టెక్నోజియన్ యొక్క స్ఫూర్తిని చాటాయి. టెక్నోజియన్%-%2025 సాంకేతిక ప్రతిభ, పట్టుదల, నిరంతర విద్య విలువను మరింత బలపరిచింది. వరంగల్ ఎన్ఐటి తన పూర్వ విద్యార్థుల విజయాలను స్మరించుకుంటూ అనుభవాత్మక అభ్యాసం, పరిశ్రమ-విద్యా భాగస్వామ్యం, భారత ఇంజనీరింగ్ ప్రతిభను వేడుక చేసుకునే వేదికగా నిలిచింది.

## స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా విద్యావ్యవస్థలో అనుకున్న మేర మెరుగైన సదుపాయాలు లేవు

ప్రభుత్వ బడుల పైన ప్రభుత్వ ఆసుపత్రుల పైన నమ్మకం కలిగించే పని చేయాలనేది మా లక్ష్యం ప్రభుత్వ లక్ష్యం.

ప్రైవేటు బడులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులపై శ్రద్ధ చూపుతున్నారు చదువు చెబుతున్నారనే టాక్ సమాజంలో రావాలిలి

ప్రభుత్వ బడుల లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత నాది.

విద్యార్థులకు న్యాయమైన విద్యను బో ధించే బాధ్యత ఉపాధ్యాయులది.

నాంపల్లి మండల కేంద్రంలో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) సెప్టెంబర్ 05 గురుపూజోత్సవ సందర్భంగా విద్యార్థులకు వినూత్న రీతిలో విద్యను బోధించి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను శనివారం నాంపల్లిలోని ఎంపీడీవో కార్యాలయంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు... ఈ ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి మునుగోలు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరయ్యారు.. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సన్మానించారు. ఈ సందర్భంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూతల్లిదండ్రుల తర్వాత గురువే దైవంతో సమానం అన్నారు.స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా విద్యావ్యవస్థలో అనుకున్న మేర మెరుగైన సదుపాయాలు లేవు అన్నారు.ప్రతి మనిషికి అన్నింటికంటే ముఖ్యమైనది విద్య అన్నారు.మనం కష్టపడి సంపాదించుకున్న ఆస్తి దొంగిలించబడుతుంది కానీ విద్యతో సముపార్జించిన జ్ఞానం తరగనిది ఎవరు దొంగిలించలేనిది అన్నారు.పిల్ల చదువు మీద ప్రభుత్వం ఎంత ఖర్చుపెట్టిన అది తక్కువే అన్నారు.మునుగోడు నియోజకవర్గంలో 330 పాఠశాలలు ఉంటే వాటిలో 10 వేల మంది స్టూడెంట్స్ లేరు.. సగటును ఒక పాఠశాల 30 నుండి 35 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు అన్నారు . ప్రభుత్వ పాఠశాల విద్యపై ప్రజలకు నమ్మకం కలగాలి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను అభివృద్ధి చేయాలనేది నా ముందున్న లక్ష్యం అన్నారు.మొదటగా అన్ని మండల కేంద్రాలలో మెరుగైన మౌలిక సదుపాయాలతో కూడిన ప్రభుత్వ బడులను నిర్మించబోతున్నాం అన్నారు.ప్రభుత్వ బడుల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్న అన్నారు.మునుగోడు నియోజకవర్గంలో తీసుకుంటున్న నిర్ణయాలే రాష్ట్ర ప్రభుత్వ విధాన నిర్ణయాలుగా మారుతున్నాయి అన్నారు.మునుగోడు మోడలే ఫ్యూచర్ తెలంగాణ రోల్ మోడల్ కాబోతుంది. ఆ విధంగా ఆలోచన చేస్తున్నాం అన్నారు.ప్రభుత్వ బడుల పైన ప్రభుత్వ ఆసుపత్రుల పైన నమ్మకం కలిగించేలా పనిచేయాలనేదే మా లక్ష్యం, ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పేద ప్రజలకు సర్వీస్ చేయాలంటే ఉపాధ్యాయులు కూడా సహకరించాలి అని కోరారు. ఉపాధ్యాయులు బాధ్యత తీసుకొని విద్యార్థులకు తమ సొంత పిల్లలలాగా బావించి నాణ్యమైన విద్యను అందించాలి అన్నారు. ప్రభుత్వ బడులు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత నాది విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించే బాధ్యత ఉపాధ్యాయులది అన్నారు. ప్రైవేటు బడులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులపై శ్రద్ధ చూపుతున్నారు చదువు చెప్తున్నారనే టాక్ సమాజంలో రావాలి అన్నారు. మునుగోడు నియోజకవర్గంని రోల్ మోడల్ గా తీర్చిదిద్దే విషయంలో నాతోపాటు ఉపాధ్యాయులు కూడా భాగస్వామ్యం కావాలి అన్నారు.విద్య వైద్యం అనేవి రెండు కండ్ల లాంటివి అన్నారు




## రైతు నేస్తం అవార్డు అందుకోనున్న ఆలపాటి రామచంద్ర ప్రసాద్



అశ్వారావుపేట : లోకల్ గైడ్ : తెలంగాణ ఆయిల్ ఫామ్ రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు అయిన ఆలపాటి రామచంద్ర ప్రసాద్ ఆదివారం రైతు నేస్తం అవార్డును అందుకోనున్నారు. స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ భాగాల్లో ఆయా రంగాల్లో నైపుణ్యంగా రాణిస్తున్న వారికి ఈ అవార్డు ఇవ్వనున్నారు. దీనిలో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని దమ్మపేట మండలం అల్లిపల్లి గ్రామానికి చెందిన ఆలపాటికి రైతుల తరపున ఈ గౌరవం దక్కింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు అత్యంత అభిమానిగా ఉండే ఆలపాటి తెలంగాణలో పామాయిల్ విస్తరణ కోసం మంత్రి తుమ్మలతో పాటు కృషి చేస్తున్నారు. తెలంగాణ ఆయిల్ ఫామ్ రైతాంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి తుమ్మలతో పాటు అనేకసార్లు ఆలపాటి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిశారు. అలాగే ఈ మధ్యకాలంలో పామాయిల్ సాగుపై మలేషియా వెళ్ళిన బృందంలో ఆలపాటి కూడా ఉన్నారు. స్వతహాగా పామాయిల్ రైతు అయిన ఆలపాటి ఆయిల్ ఫామ్ పంటపై పూర్తి అవగాహన ఉంది. ఈ దశలో రైతు నేస్తం కింద ఎంపికైన ఆలపాటి రామచంద్ర ప్రసాద్ కు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా హైదరాబాదులోని స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ అరుదైన గౌరవం దక్కనుంది.

## విద్యార్థులే భారత దేశాభివృద్ధికి పునాదులు

డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హారిక కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ ఫస్ట్ ఇయర్ స్టూడెంట్స్ ని ఆహ్వానించి ఫ్రెషర్స్ డే గుంటూరు గాంధీ పార్కు వెనుక స్టార్ కన్వెన్షన్ హాల్ లో అత్యంత ఘనంగా ఈ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఫిజియోథెరపిస్ట్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భారతదేశాభివృద్ధికి పునాదులన్నారు. ఫస్ట్ ఇయర్ నుంచి లాస్ట్ ఇయర్ వరకు హారిక ఫిజియోథెరపీ కాలేజీ విద్యార్థులకు మంచి నాలెడ్జ్ ఉందన్నారు . ఉపాధ్యాయులు మంచిగా బోధించి వారిని విద్యతోపాటు సామాజిక కోణాలలో కూడా తీర్చిదిద్దినారు. హారిక ఫిజియోథెరపీ కాలేజీకి సంబంధించిఇక్కడ ఉన్న ఉపాధ్యాయులు పుస్తకాలలో చదువుకునే విద్యతో పాటు చాలా బాగా ప్రాక్టికల్స్ నేర్పించి వారిని మంచి ప్రయోజకులుగా తీర్చిదిద్దుతున్నారు. ఇక్కడ బోధన చెప్పే ప్రతి ఉపాధ్యాయుడు ఫిజియోథెరపీ మీద మంచిపట్టు అవగాహన కలిగి ఉన్నారన్నారు. ఇక్కడ చదివిన విద్యార్థులు గుంటూరు జిల్లాతో పాటు రాష్ట్రంలో, మనదేశంలో,వివిధ విదేశాలలో చాలా ప్రతిభ కనబరుస్తారని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ షేక్ సుభాని,వైస్ ప్రిన్సిపాల్ హరి ముఖ్య ఉపాధ్యాయులు అతిథులుగా రేగుంట సునీల్ కవ్వంపల్లి రవి పోషయ్య,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రాణ భద్రతే ప్రథమ కర్తవ్యం. జిల్లా రవాణా కమిషనర్ ఆర్. వాణి .




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)విద్యార్థుల ప్రాణ భద్రతే ప్రధాన కర్తవ్యం కావాలని జిల్లా రవాణా కమిషనర్ ఆర్. వాణి అన్నారు. శనివారం ట్రస్మా మిర్యాలగూడ ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల బస్సుల భద్రతపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా రవాణా కమిషనర్ ఆర్. వాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాల బస్సు డ్రైవర్లు క్రమశిక్షణతో. జాగ్రత్తగా బస్సులు నడపాలని. విద్యార్థులను సురక్షితంగా ఇంటివద్ద దింపి మరల పాఠశాలకు తీసుకురావాలని సూచించారు. మొబైల్ ఫోన్లు వాడకుండా. ఓవర్ స్పీడ్కి పాల్పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. విద్యార్థుల ప్రాణ భద్రతే ప్రధాన కర్తవ్యం కావాలని. ప్రతి డ్రైవర్ దానిని తమ బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ వంగాల నిరంజన్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి. డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస చారి. పట్టణ అధ్యక్షులు వరప్రసాద్. సెక్రటరీ శ్యాం సుందర్. ట్రెజరర్ శ్రీధర్ రెడ్డి. నాయకులు మధుసూదన్ రెడ్డి. అమరేందర్ రెడ్డి. నర్సి రెడ్డి. వెంకట్. సలీం. దామోదర్. సురేందర్ రెడ్డి. జయరాజు. వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి నివాసానికి మాజీ గవర్నర్

తేనేటి విందులో పాల్గొన్న బండారు దత్తాత్రేయ



( లోకల్ గైడ్ షాద్ నగర్ )చేగూరు కన్హా శాంతి వనంలో బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి నివాసానికి మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ విచ్చేసి విష్ణువర్ధన్ రెడ్డి ఇచ్చిన తేనేటి విందు లో పాల్గొనడం జరిగింది.విష్ణువర్ధన్ రెడ్డి అన్న కూతురు డాక్టర్ నిహారిక వివాహానికి బండారు దత్తాత్రేయ హాజరు కాలేకపోయిన సందర్భంగా ఇప్పుడు విష్ణువర్ధన్ రెడ్డి స్వగృహానికి రావడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి, రమాదేవి దంపతులు దత్తాత్రేయ ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విజయ్ బాస్కర్, పసుల నర్సింహా యాదవ్, మోహన్ సింగ్, చేగు సుధాకర్ అప్ప, బల్ వంత్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి, ఏదిర రాజు, సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, బోయ అశోక్,అనిల్ కుమార్ గౌడ్ కరెడ్ల నరేందర్ రెడ్డి, రాజు నాయక్, కుమ్మరి మహేష్, వనం శ్రీనివాస్, తిరుపతి, రాములు, ప్రశాంత్ గౌడ్, శ్రవణ్ కుమార్, పోచయ్య,మురళి,గణేష్ నాయక్, రాఘవేందర్ గుప్త, తదితరులు పాల్గొన్నారు..

## గోనె కీర్తనను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు...



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హన్మకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని ఒంటిమామిడిపల్లి గ్రామానికి చెందిన గోనే మౌనిక - రాజు దంపతుల కుమార్తె గోనె కీర్తన ఇటీవల బంధువుల ఇంటి వద్ద ఆత్మహత్యాయత్నం చేసిన ఘటనలో తీవ్ర గాయాలతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఈ విషయాన్ని తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు నిమ్స్ ఆస్పత్రికి వెళ్లి కీర్తనను పరామర్శించి, ఆమె తల్లిదండ్రులకు మనోధైర్యం కల్పించారు. అవసరమైన సహాయం అందించడానికి ఎల్లప్పుడూ తమ వంతు సహకారం ఉంటుందని



ఎమ్మెల్యే హామీ ఇచ్చారు...ఈ సందర్భంగా ఐనవోలు మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, ఒంటిమామిడిపల్లి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గిర్క రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉడుత శ్రీకాంత్, యూత్ సహకార దర్శి గోనె ప్రశాంత్, గ్రామ సహకార దర్శి చెంచు రాజు తదితరులు ఎమ్మెల్యే తో కలిసి పాల్గొన్నారు.

# ఇబ్రహీంబాద్‌లో చేపల పంపిణీ

-33 జిల్లాల్లో కోల్డ్‌స్టోరేజ్‌లు ఏర్పాటు..మంత్రి వాకిటి శ్రీహరి



మహబూబ్‌నగర్, (లోకల్ గైడ్ ప్రతినిధి): మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని హన్వాడ మండలం ఇబ్రహీం బాద్ హేమ సముద్రంలో చేపల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తం గా 33 జిల్లాల్లో చేపల నిల్వ కోసం కోల్డ్ స్టోరేజ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గోదావరి, కృష్ణా నదుల మధ్యనున్న చెరువులలో 94 కోట్ల రూపాయల చేపలు, 23 కోట్ల రూపాయల రోయ్యాలు విడుస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వెన్నుదన్ను గా ఉండాలి అని పిలుపు నిచ్చారు. కోల్డ్ స్టోరేజ్ లేక మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ మంత్రి ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా నాయకులు ఎన్.పి. వెంకటేష్, బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, సంజీవ్ ముదిరాజ్, మారే పల్లి సురేందర్ రెడ్డి, సిరాజ్ ఖాద్రీ, ఎస్. కిష్టయ్య, పి.వెంకయ్య, పి. యాదయ్య, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, మారే పల్లి సురేందర్ రెడ్డి, బుద్దారం సుధాకర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, వేముల కృష్ణయ్య, డిసిసి కార్యదర్శి టంకర కృష్ణయ్య, వి.మహేందర్ నాయకులు గంజి ఆంజనేయులు, మైత్రి యాదయ్య, చెన్నయ్య, గోనెల శ్రీనివాస్, నవనీత, బొట్టు, తదితరులు పాల్గొన్నారు.

# మెడికవర్ ఆసుపత్రిలో మరోసారి ఠాగూర్ సినిమా సీన్ రిపీట్

మృతి చెందిన వ్యక్తికి ట్రీట్మెంట్ చేస్తు

రెండు లక్షలు వసూలు చేసిన ఆసుపత్రి యాజమాన్యం




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం కి చెందిన మహేష్ అనే వ్యక్తి శుక్రవారం రోజున గడ్డి మందు తాగి మెడికేవర్ ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వగా.. తమ కుమారుడు శుక్రవారం మృతి చెందిన ఆ విషయం తమకు తెలియకుండా.. నిన్న లక్ష రూపాయలు శనివారం




రోజు లక్ష రూపాయలు వసూలు చేశారని మృతుడి బాధితులు ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. విషయం బయటికి వెళ్లడంతో అప్రమత్తమైన ఆసుపత్రి సిబ్బంది బంధువులను మభ్యపెట్టి మృతి దేహాన్ని ఇస్తాము మిగిలిన డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని కుటుంబీకులు తెలిపారు. ఇటీవల కాలంలో మెడికవర్ ప్రైవేట్ ఆసుపత్రిలో వరుసగా ఇటువంటి ఘటనలు జరుగుతున్న జిల్లా వైద్య శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, ప్రజలు, మృతుని బంధువులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారిపై అసహనం వ్యక్తం చేస్తూన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ లు పలువురు పాల్గొని మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని ప్రశ్నిస్తున్నారు.

# రిటైర్డ్ ఎస్పీ సుంకరి సత్యనారాయణ ఉదారత ప్రశంసనీయం





హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):పెరిక కుల బంధువు, రిటైర్డ్ ఎస్పి సుంకరి సత్యనారాయణ కోకాపేట పెరిక భవన నిర్మాణానికి రూ.5 లక్షల విరాళం ప్రకటించారు. అందులో మొదటి విడతగా లక్ష రూపాయల చెక్కును రాష్ట్ర పెరిక కుల సంఘం అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్, కోకాపేట భవన నిర్మాణ కమిటీ చైర్మన్ సుందరి వీరభాస్కర్ కు అందించారు.పెరిక కుల సమాజ అభివృద్ధి పట్ల అచంచలమైన సేవాభావంతో, రిటైర్డ్ ఎస్పీ సుంకరి సత్యనారాయణ కోకాపేటలో జరుగుతున్న పెరిక భవన నిర్మాణం కోసం రూ. 5 లక్షల విరాళం ప్రకటించారు.ఈ సందర్భంగా సుంకరి సత్యనారాయణ మాట్లాడుతూ:పెరిక కుల యువతకు విద్య, ఉపాధి, సాంఘిక స్థాయిలో బలమైన వేదిక కావాలంటే భవనం నిర్మాణం ఎంతో కీలకం అన్నారు. ఈ కార్యక్రమానికి నేను, నాతోపాటు రాష్ట్ర పెరిక కుల బంధువులందరూ విరాళాలు అందించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన నూతన రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్ ని,భవన నిర్మాణ కమిటీ చైర్మన్ సుందరి వీర భాస్కర్ ను ఘనంగా సన్మానించారు.కోకాపేట పెరిక భవనం కుల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు, అందరూ కలసికట్టుగా దీనిని విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలోభవన నిర్మాణ కమిటీ ప్రధాన కార్యదర్శి కుంచాల శ్రీనివాస్,పెరిక విద్యార్థి వసతి గృహ ప్రధాన కార్యదర్శి అచ్చా రఘు కుమార్, సంక్షేమ సమితి ఆర్థిక కార్యదర్శి బోడకుంటి ప్రకాష్,వసతి గృహ ఆర్గనైజింగ్ సెక్రటరీ అంకటి విజయ్ కుమార్ తదితరులు పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.సుంకరి సత్యనారాయణ విరాళం ఆదర్శప్రాయమని, ఆయన చూపిన మార్గంలో మరింతమంది దాతలు ముందుకు రావాలని మద్దా లింగయ్య, గటిక విజయ్ కుమార్, సుందరి వీరభాస్కర్, విరాళం ప్రకటించిన సుంకరి సత్యనారాయణ కి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి దేవాలయం దీపాలతో అలకరించాలి, కన్నుల పండుగలా కార్తీక దీపోత్సవం

ఎండోమెంటు అధికారులకు మంత్రి కొండా సురేఖ ఆదేశం

ఆలయాల ఈవోలతో వీడియో కాన్ఫరెన్స్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):కార్తీక దీపోత్సవాన్ని కన్నుల పండగలా నిర్వహించాలని రాష్ట్రంలోని ప్రతి దేవాలయం దీపాలతో అలకరించాలని ఎండోమెంటు ఉన్నతాధికారులను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. ఈ సంవత్సరం కార్తీక దీపోత్సవం 22.10.2025 నుండి 19.11.2025 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో ఎండోమెంటు ఉన్నతాధికారులు శైలజ రామయ్యర్, హరీష్, డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంటు కమిషనర్లు, ఈవోలతో శనివారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా అన్ని దేవాలయాల ఈవోలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... కార్తీక మాసం హిందూ సాంప్రదాయంలో అత్యంత పవిత్రమైనదని గుర్తు చేశారు. ఈ కార్తీక మాసంలో దీపాలను వెలిగించడం చాలా శుభప్రదంగా ఉంటుందని అన్నారు. సామూహిక కార్తీక దీపోత్సవం అంటే అందరూ కలిసి దేవాలయ



ప్రాంగణములో దీపాలను వెలిగించి భక్తి భావంతో పూజలు చేయాలని గుర్తు చేశారు. గతంలో నిర్వహించినట్లుగా ఈ సంవత్సరం కూడా సామూహిక కార్తీక దీపోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించుటకు దేవాదాయ శాఖ చేసే ఏర్పాట్లను మంత్రికి అధికారులు వివరించారు. ప్రతిరోజు సామూహిక కార్తీక దీపోత్సవం సాయంత్రం 6.00 గంటల నుండి జరపాల్సి ఉంటుందని... ఈ కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు మట్టి ప్రమిదలు, వత్తులు, నూనెతో పాటుగా పసుపు కుంకుమ తాంబూలాలను మహిళా భక్తులకు అందచేస్తున్నట్టు వివరించారు. కార్తీక సోమవారం నాడు సామూహిక కార్తీక దీపోత్సవంలో పాల్గొనే భక్తులకు పైన పేర్కొన్న వస్తువులతో పాటు కుంకుమ, పసుపు, ఆకులు, వక్కలు, ఏదైనా పండు, కనుము ప్రధాన దేవాలయలలో భక్తులకు ఇస్తున్నట్టు తెలిపారు. సామూహిక కార్తీక దీపోత్సవంలో భక్తులు దీపాలు ఒదలటానికి అవసరమైనచోట తాత్కాలిక వాటర్ పాండ్స్ కూడా ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. నదీ పరివాహక ప్రాంతాలలోని దేవాలయాలలో నది హారతి నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సంవత్సరం సామూహిక కార్తీక దీపోత్సవంలో భాగంగా భక్తుల కొరకై బ్రహ్మశ్రీ నాగఫణిశర్మ, శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గార్లచే ప్రముఖ దేవాలయములలో ప్రవచనాలతో పాటుగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని నివేదించారు. కాగా, ఎక్కడైతే ఎక్కువ సంఖ్యలో భక్తులు వస్తారో... అక్కడ స్థానికంగా రెవెన్యూ, పోలీసు, ట్రాఫిక్ విభాగాల సాయంతో చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ ఆదేశించారు. మహిళలు, ఇతర భక్తులకు మంచి నీటి వసతి నిర్వహించాలన్నారు. శానిటేషన్ వర్కర్స్ సేవలు వినియోగించుకోని ఆలయ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలన్నారు. గత సంవత్సరం బాగా చేశారని మంత్రి ఎండోమెంటు శాఖ ఉన్నతాధికారులు, ఈవోలకు కితాబు ఇచ్చారు. అయితే, చిన్న చిన్న ఇబ్బందులు జరిగాయని, ఈసారి అవి జరగకుండా చూసుకోవాలన్నారు. గత అనుభవాల ఆధారంగా ముందుకు వెళ్ళాలన్నారు. ఈ దఫా కుంకుమ అర్చన కార్యక్రమం మంచిగా నిర్వహించాలన్నారు. మహిళలకు ఇదొక సెంటిమెంటుంగా ఉంటుందని మంత్రి వివరించారు. అందుకే పసుపు, కుంకుమ నిర్వహణ ప్రతి టెంపుల్?లో నిర్వహించాలన్నారు. తక్కువ టైం ఉన్నందున... అందరూ చాలా అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలకు ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. ఎక్కువ మంది హాజరు అయ్యేలా... ఎంత ఎక్కువ మంది వచ్చినా ఏర్పాటు సమగ్రంగా ఉండాలని... అందుకు తగిన ప్రచారం చేయాలని సూచన చేశారు. నదీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న ఆలయాల్లో నదీ హారతి నిర్వహించాలన్నారు. కార్తీక దీపం ఎప్పుడు ముట్టించాలో... కొన్ని సాంప్రదాయాలున్నాయని... వాటి ప్రకారం మందుకు వెళ్ళాలని సూచించారు. దీపాలు ముట్టించడంలో ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి టెంపుల్?లో లైటింగ్? పక్కాగా ఉండాలన్నారు. ప్రవచనాలు చెప్పేటప్పుడు... కూడా ఏర్పాట్లు చూడాలన్నారు. భజనమండలి, సాంప్రదాయ నాట్య మండలి సంఘాలను ఉపయోగించుకోవాలన్నారు. ఆధ్యాత్మిక కోణంలో ఈ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలన్నారు. టూరిజం డిపార్టుమెంటు సహకారంతో కల్చరల్? కార్యక్రమాలు ఘనంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు కూడా ఏదో ఒక రోజు పాల్గొనే విధంగా ఆదేశాలు ఇవ్వాలని మంత్రి ఎండోమెంటు అధికారులను ఆదేశించారు. గత కంటే ఇంకా చాలా ఘనంగా చేయాలని సూచించారు. వయనాలు ఇచ్చి కార్యక్రమాన్ని నిర్వర్తించాలని సూచించారు. స్లోకాలను చిన్న చిన్న బుక్ లెట్ గా చేసి భక్తులకు ఇవ్వాలని సూచించారు. దేవుడి ముందు కూర్చొని చదవడం... లేదా దైవచింతన చేసేందుకు ఉపయోగపడుతుందని చెప్పారు. ఏర్పాట్లపై ఈవోల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏవైనా ఇబ్బంది ఉంటే... తమను సంప్రదించాలని మంత్రి సురేఖ సూచించారు. ఏర్పాట్ల సంబంధించిన అంశంలో జోగులాంబ టెంపుల్ ఈవో దీప్తి చేసిన చర్యలకు మంత్రి సురేఖ ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరెక్టర్ హరీష్, అడిషనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు, సూపరిడెంట్ తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్ ఓ.ఆనంద్ తో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి భేటీ.

## నగరంలో కీలక సమస్యల పై చర్చలు.. సానుకూలంగా స్పందించిన కలెక్టర్.

జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ భేటీ అయ్యారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని ఆయన చాంబర్లో కలిసి నగరంలోని పలు సమస్యల గురించి చర్చించారు. నడిమి వంక పరిసర ప్రాంతాల్లో వరద నీటి ముంపు కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని.. ఇక్కడ ప్రొటెక్షన్ వాల్స్ నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే ఆ ప్రాంతంలో కొంతమంది అనధికారికంగా నిర్మాణాలు చేపట్టారన్నారు. మరికొందరు పట్టాదారులు కూడా ఉన్నారన్నారు. వీరికి ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలన్నారు. వర్షాకాలంలో నీరు రోడ్డుపై ప్రవహించి రహదారి దెబ్బతిన్న పరిస్థితి ఉందన్నారు. ఇక్కడ రోడ్డుకు మరమ్మతులు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఓల్డ్ టౌన్ తాడిపత్రి రోడ్డులో పాత మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ బిల్డింగ్ పూర్తిగా పాడైపోయిన స్థితిలో ఉందని..భద్రతా కారణాల దృష్ట్యా పాత బిల్డింగ్‌ను కూల్చివేసి ఆధునిక సౌకర్యాలతో కొత్త షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. నగరంలో ప్రస్తుతం ఉన్న మున్సిపల్ గెస్ట్ హౌస్.. ఉపయోగించడానికి అనుకూలంగా లేదని.. ఈ స్థానంలో పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (%ళ్లూ%) విధానంలో కొత్త గెస్ట్ హౌస్ నిర్మించాలని కోరారు. ఆలమూరు, సనప చెరువులు పూర్తిస్థాయిలో నిండినప్పుడు రుద్రంపేట పరిసర ప్రాంతాల ఇళ్లలోకి నీరు వస్తోందన్నారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా.. చెరువు ప్రవాహ కాలువల పరిసర ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించి.. నీటి పారుదల మార్గాలు సుగమం చేయాలని కోరారు. 2020-2024 లో జగనన్న లేఔట్స్ పేరుతో పత్రాలు జారీ చేసి, లేఔట్ లో స్థలాలు ఇవ్వలేదన్నారు. రికార్డులలో పట్టాలు ఇచ్చినట్టు చూపిస్తున్న...వాస్తవంగా స్థలాలు లేవన్నారు. ఈ విషయంలో బాధితులకు న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని.. గ్రామపంచాయతీల్లో కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు పెండింగ్ లో ఉన్న అంశాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పాటు నాలుగు పంచాయతీల పరిధిలో ఉన్న సమస్యల గురించి కలెక్టర్ కు వివరించారు. ఎమ్మెల్యే చెప్పిన అంశాలపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. అధికారులతో చర్చించి అభివృద్ధి పనులపై నిర్ణయం తీసుకుంటామన్నారు

## మాతృ శిశు మరణాలు

## వైద్య సిబ్బందే అరికట్టాలి : డియంఎచ్ఓ ఈబి. దేవి

)శనివారం డిఎంహెచ్ఓ కార్యాలయంలో డాక్టర్ ఈ బి దేవి అధ్యక్షతన జిల్లాలో జరిగిన మాతృ మరణాలు శిశు మరణాలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో ఒకటి మాతృ మరణము, 6 శిశు మరణాలు జరిగాయి. గ్రామ స్థాయిలో పనిచేసే ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ముఖ్యంగా మాత శిశు సేవల పై శ్రద్ధ వహించి భవిష్యత్తులో జిల్లాలో ఎలాంటి మాత శిశు మరణములు జరగకుండా చూడాలని చెప్పారు. గర్భవతులకు, బాలింతలకు ప్రభుత్వము నుంచి ఇచ్చు సేవలు పకడ్బందీగా నిర్వహించాలని గ్రామస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి ఆ ఇంటిలో ఉన్న గర్భవతులను, బాలింతలను చిన్న పిల్లలకు తగిన పరీక్షలు నిర్వహించి ప్రమాదకరమైన లక్షణములు కనిపించిన వెంటనే సంబంధిత వైద్యాధికారి వద్దకు తీసుకువెళ్లి పరీక్షలు చేయించి మందులు ఇప్పించి వాటిని క్రమం తప్పకుండా వాడేలా చూడాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ముఖ్యముగా వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం చేపట్టినప్పుడు పిల్లలు వారి వయస్సు తగ్గ బరువు ఉన్నదా లేదా అని బరువులు చూడాలని, వారి ఎత్తుకు తగ్గ బరువు కొలతలను ఎం సి హెచ్ కార్డు నందు నమోదు చేయాలని సూచించారు. గర్భవతులు బాలింతలు మహిళా శిశు సంక్షేమ శాఖకు సంబంధించిన అంగనవాడి కేంద్రం నుండి పోషకాహారము తీసుకోవాలని అలాగే కాన్పు అయిన తర్వాత 180 రోజులు ఐరన్ మరియు క్యాల్షియం మాత్రలు వాడాలని పేర్కొన్నారు. ప్రతి నెల 9వ తేదీ మరియు 10వ తేదీ పిఎంఎస్ఎంఏ ప్రోగ్రామ్ నందు కచ్చితంగా పీహెచ్ స్థాయిలో ఉన్న గర్భిణులకు వైద్య అధికారులకు తప్పక పరీక్ష చేయాలని మరియు అవసరమైన వారికి టిఫ స్కానింగ్ కు రిఫర్ చేయాలని దీని ద్వారా జన్యుపరమైన లోపములో గల పుట్టే పిల్ల లను నివారించవచ్చునని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్ కుమార్,డాక్టర్ రవికుమార్, డిసిహెచ్ ఎస్ సిబ్బంది డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని, డాక్టర్ రాధిక, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ జి నారాయణ స్వామి ,డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి , డి పి హెచ్ ఎన్ ఓ ప్రమీల దేవి పాల్గొన్నారు.

## బస్సు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన...

మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం 20. లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలి.. చిన్నటేకూరు దగ్గర బస్సు లో మంటలు చెలరేగి మృతిచెందిన కుటుంబాలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తుగ్గలి ఎంపిటిసి రాజు .ఆనంతరం వారు మాట్లాడుతూ హైదరాబాద్ నుండి బెంగళూరు వెళు న్న ప్రైవేట్ ట్రావెల్స్ కావేరి బస్సు గురువారం రాత్రి చిన్నటేకూరు దగ్గర ఘోర రోడ్డు ప్రమాదానికి గురై దాదాపు 20 మంది మృతిచెంది పలువురు తీవ్రంగా గాయపడటం చాలా బాధాకరమని పేర్కొన్నారు.ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారందరికీ వైయస్సార్ పార్టీ తరఫున ఘనమైన నివాళులు అర్పిస్తూ,వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం, ఇవ్వాలని భగవంతుని కోరారు .ఈ అకాల మరణం ఎన్నో కుటుంబాలను కుదిపేశాయి వారు పడిన కడుపు కోతని వర్ణించలేం అన్నారు.ప్రజలు ప్రాణాలను

## యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడుగా ముద్రగడ చిన్నారావు ఎన్నిక పట్ల హర్షం..

గొర్రెల మేకల సంఘం అధ్యక్షులు కోరశిక నాగబాబు..

యాదవ సంఘం ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులుగా ముద్రగడ చిన్నారావు ఎన్నిక పట్ల శనివారం పోలవరం మండల యాదవ సంఘం అధ్యక్షులు రాచూరి వెంకటరామకృష్ణ,గొర్రెల మేకల సంఘం అధ్యక్షులు కొరసిక నాగబాబు,యాదవ సంఘం నాయకులు మాగంటి రాము,పాయల శ్రీను,బొట్టా శ్రీను,పిల్లంగోళ్ల వెంకటేశ్వరరావు,గోదావరి వేణు లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యాదవ సంఘం మండల అధ్యక్షులు రాచూరి వెంకటరామకృష్ణ, గొర్రెల మేకల సంఘం అధ్యక్షులు కోరశిక నాగబాబు మాట్లాడుతూ యాదవులు రాజకీయంగా చైతన్యం కావాలన్నారు.ఐక్యమత్యంతో ఉండి సామాజికంగా,ఆర్థికంగా ఎదగవలసిన అవసరం ఉందని అన్నారు. మండలానికి ఉపాధ్యక్షులుగా ఎన్నికైన చిన్నారావు యాదవులకు ప్రభుత్వం నుండి వచ్చు సంక్షేమ పథకాలు అందేటట్లుగా కృషి చేయాలన్నారు.ఆర్థికంగా వెనుకబడిన యాదవులకు అండగా యాదవ సంఘం నిలబడుతుందన్నారు.జిల్లా ఉపాధ్యక్ష పదవికి చిన్నారావును ఎన్నిక చేసిన జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు ముమ్మిడి చింతయ్య,బాలుయాదవ్, మహేష్ యాదవులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ద్విచక్ర వాహనం బోల్తా... యువకుడు మృతి.

ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో వాహన చోదకుడు మృత్యువాత పడిన సంఘటన పెంటపాడు సమీప వంతెన వద్ద శనివారం చోటు చేసుకుంది. ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం అడ్డతీగల మండలం సోములపాడు గ్రామానికి చెందిన వాసురెడ్డి దావీదు (27), జీకే వీధి మండలం సురవరం గ్రామానికి చెందిన చంద్రు వారి అమ్మాయిని వివాహం చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. వీరికి మూడేళ్ల బాబు ఉన్నాడు. కొయ్యూరు సమీపంలో బంధువుల చావు కార్యక్రమానికి వెళ్లిన దావీదు ఆ కార్యక్రమాన్ని ముగించుకొని వచ్చి ఇంట్లో స్నానం చేయకుండా చింతపల్లిలో పని ఉందని చెప్పి ద్విచక్ర వాహనంపై అత్తవారింటికి బయలుదేరాడు. ఈ క్రమంలో కుమారునికి చిన్న సైకిల్ కొన్న దావీదు దానిని ద్విచక్ర వాహనంపై పెట్టుకుని వాహనం నడుపుతుండగా ద్విచక్ర వాహనం హ్యాండిల్ సక్రమంగా తిరిగి ఎదుకు ఆ సైకిలు అడ్డంకి గా మారడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి వంతెన వద్ద గోడను బలంగా ఢీకొట్టడంతో దావీదు మృతిచెందినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ వినియోగంపై విద్యార్థులకు అవగాహన.

పట్టణంలోని పి సి ఆర్ ప్రభుత్వ పాఠశాలలో 9,10 తరగతి చదువుతున్న విద్యార్థులకు విద్యుత్ వినియోగం పై శనివారం అవగాహన కల్పించారు. ఇండస్ట్రియల్ విసిట్ కార్యక్రమంలో భాగంగా స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ను సందర్శించించారు. గ్రామాలకు విద్యుత్ సరఫరా చేసే విధానంపై అవగాహన కల్పించారు. అదే విధంగా లే అవుట్ , సిరీస్ అండ్ ఫార్వర్డ్ కనెక్షన్ , స్టెప్ ఆప్ అండ్ డౌన్ ట్రాన్స్ఫార్మర్ విధివిధానాలు వివరించారు. ఇంచార్జీ హెచ్ ఎం శారద, ఉపాధ్యాయులు నిర్మల, ఓకేషనల్ ఉపాధ్యాయులు ఓబాల సాయిప్రభు, వనిత, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కూటమి నాయకులకు చిత్తశుద్ధి ఉంటే గిరిజన ప్రాంతంలో కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ తీసుకురావాలని .జడ్పీటిసి పోతురాజు బాలయ్య ఎంపీపీ కోరాబు అనూష దేవి .మండల పార్టీ అధ్యక్షుడు పాంగి గణబాబు.

-కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ లో నర్సీపట్నం నియోజకవర్గము మహిళలకే ఉద్యోగాలు ఇవ్వాలని కండిషన్ పెట్టానని సభాపతి అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని చింతపల్లి జడ్పిటిసి పోతురాజు బాలయ్య ఎంపీపీ కుమారి కోరాబు అనుసా దేవి మండల పార్టీ అధ్యక్షుడు పాంగి గణబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ సభాపతి అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలను బట్టి కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ కావాలనే నర్సీపట్నం నియోజకవర్గం మాకవరపాలెం మండలం శెట్టిపాలెంలో పెట్టడానికి కుటిల ప్రయత్నాలు చేశారని అర్థమవుతుందని అన్నారు.కాఫి విరివిగా పండే చింతపల్లి, జీకే వీధి జిమాడుగులు, పాడేరు ప్రాంతాలలో కాఫి ప్రోసెసింగ్ యూనిట్ పెట్టకుండా ఎటువంటి కాఫీ ఉత్పత్తులు లేని మైదాన ప్రాంతమైన శెట్టిపాలెంలో పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వారు అన్నారు. ఈరోజు ఎటువంటి ఉద్యోగ అవకాశాలు లేక గిరిజన యువత చాలా ఇబ్బందుల్లో ఉన్నారని కనీసం ఈ కాఫీ ప్రాజెక్ట్ అయిన గిరిజన ప్రాంతంలో పెడితే కొంతమందికైనా ఉపాధి కలిగేదని వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తనకున్న అధికార బలంతో గిరిజన ప్రాంతాల్లో నిర్మించే కాఫీ ప్రోసెసింగ్ యూనిట్ని తన నియోజకవర్గమైన శెట్టి పాలెం గ్రామంలోకి తరలించుకుపోయారన్నారు. గిరిజన ప్రాంతంపై కక్ష కట్టి సభాపతి అయ్యన్నపాత్రుడు గిరిజన ప్రాంతానికి ఏ ప్రాజెక్టు వచ్చిన అడ్డుకుంటున్నారని వారు ఆవేదం వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతం అంటేనే గిట్టని అయ్యన్న గతంలో

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక తెలంగాణ

ఆదివారం -26- అక్టోబర్,- 2025

## కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకండి.. దేవాదాయ శాఖ మంత్రిని ఆహ్వానించిన ఎమ్మెల్యే..



దేవరకద్ర : తెలంగాణ రాష్ట్రంలో పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని శనివారము హైదరాబాదులోని దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖను స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆహ్వానించారు. బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఆహ్వాన పత్రికను మంత్రి చేత విడుదల చేయించారు. అలాగే ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని మంత్రుని ఎమ్మెల్యే కోరారు. అందుకు మంత్రి స్పందిస్తూ ఆలయ అభివృద్ధి కోసం తాను నిరంతరంగా కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట దేవస్థానం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, ఈవో మదనేశ్వర్ రెడ్డి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## శ్యామ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే..



: దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక రైల్వే స్టేషన్లో ఉన్న శ్యామ్ మాతృమూర్తి శుక్రవారం రాత్రి చనిపోవడం పట్ల ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి శనివారము శ్యామ్ ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే భౌతిక కా యానికి పూలమానేసి నివాళులర్పించారు. ఆలవెంబడి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పల్లెలో గులాబీ జెండా...

### బిఆర్ఎస్ జెండా ఎగరేసిన మండల అధ్యక్షుడు దొడ్డ రమేష్!



అశ్వరావుపేట ఆర్సి :భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ఆదేశానూసారం దమ్మపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ జెండా ఎగరవేసిన మండల అధ్యక్షులు దొడ్డా రమేష్.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు, జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరావు ఆదేశాలతో దమ్మపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ గులాబీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా దొడ్డా రమేష్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో గులాబీ జెండా రెపరెపలాడడం ఖచ్చితంగా జరుగుతుందని 6 గ్యారంటీలతో 420 హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఖచ్చితంగా గుణపాఠం చెబుతారు అని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అది



రుజువవ్వడం ఖాయం అని,త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపుకు నిదర్శనంగానే ఈరోజు పార్టీ ఆదేశానుసారం గులాబీ జెండాను ఎగరవేయడం జరిగింది అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు రావు జోగేశ్వరావు, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున రావు, నియోజకవర్గ నాయకులు సోయ్యం విరభద్రం, మండల నాయకులు అంకత ఉమ మహేశ్వరావు, జలగం వాసు, ఊప సర్పంచ్ దారా యుగుందర్, నాయకపోడు సంఘం జిల్లా అధ్యక్షులు రావుల శ్రీనివాసరావు, తుమ్మల లక్ష్మనరావు, మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసుబాబు, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు, యూత్ మండల అధ్యక్షులు మండవ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు దేవరపల్లి అజయ్ కుమార్, కాసిని శ్రీను, మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన వెంకటేశ్వరావు, రెడ్డిమళ్ళ నాగయ్య, అబ్దుల్ జిన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగులచవితి వేడుకలు!





: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా నాగులచవితి పూజలు ఘనంగానిర్వహించారు. నాగులచవితి పండుగ పర్వదినం సందర్భంగా అశ్వారావుపేట పట్టణం మరియు పరిసర భక్తులు భక్తి శ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు. శైవ క్షేత్రాల్లోని నాగేంద్ర స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించగా, ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజామున నుంచే భక్తులు పాలు, గుడ్లు, తేనె, గంధం, కుంకుమలతో నాగదేవతకు అభిషేకాలు పూజలు చేశారు.మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి పూజల్లో పాల్గొని కుటుంబ సౌఖ్యం, సంతానం మరియు పంటలాభం కోసం నైవేద్యాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు పూలతో అలంకరించగా, భక్తులు జపాలు, స్తోత్రాలతో అక్కడి వాతావరణాన్ని ఆధ్యాత్మికంగా మార్చారు. పండుగ కారణంగా పట్టణంలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది.

## పోలీసు ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సెర్చ్!



అశ్వరావుపేట ఆర్సి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ. బి. రోహిత్ రాజ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు " చైతన్యం- డ్రగ్స్ పై యుద్ధం" కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించడానికి చైతన్యం కల్పించే ఉద్దేశంతో అశ్వారావుపేట మున్సిపాలిటీలోని వడ్డెర బజార్ కాలనీ వద్ద నాకాబంది మరియు కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 70 మోటార్ సైకిల్ ,4 ఆటోలు, 4 కారులు, ఆరు ట్రాక్టర్లు, రెండు లారీలు మరియు బెల్టు షాపులను సోదా చేసి సుమారు 16 లీటర్ల స్వాధీనవరచుకోనైనది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో వడ్డెర బజార్ కాలనీ నివాసులందరికీ డ్రగ్స్ వలన కలిగే అనర్థాల గురించి వివరించి చైతన్య పరచడం జరిగింది. ఎక్కడైనా మాదక ద్రవ్యాలుకు సబంధించి తెలిస్తే పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట సీఐ పి నాగరాజు మరియు ఎస్.ఐ లు యాయతిరాజు, రామ్మూర్తి, అఖిల దమ్మపేట ఎస్.ఐ సాయి కిషోర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన యువ భారత్ శక్తి ఫౌండేషన్..

### అభినందించిన ఎమ్మెల్యే జారే!



:ఖమ్మం జిల్లా వేంసూరు మండలం దిద్దుపూడి గ్రామానికి చెందిన జుంజునూరి వెంకటేశ్వరరావు ఇటీవల కరెంటు షాక్ కారణంగా తీవ్ర గాయాలతో హైదరాబాదులోని సోమాజిగూడ యశోద హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు.ఆర్థిక ఇబ్బందుల్లో చికిత్స కొనసాగించలేకపోతున్న విషయం తెలుసుకున్న యువ భారత్ శక్తి ఫౌండేషన్ సభ్యులు దాతల సహకారంతో రూ.1,00,000/- ఆర్థిక సహాయం అందించారు. ఈ మొత్తాన్ని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ స్వయంగా తమ చేతుల మీదుగా వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో ఒకరికి ఒకరు అండగా నిలబడే భావన మనందరిలో పెరగాలన్నారు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇతరులకు ప్రేరణ కావాలన్నారు ఆపదలో ఉన్న జుంజునూరి వెంకటేశ్వరరావు కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన దాతలకు మరియు ఈ కార్యక్రమాన్ని ముందుకు నడిపిన యువ భారత్ శక్తి ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువ భారత్ శక్తి ఫౌండేషన్ ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## మన్యం కొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవాలయ ప్రాంగణంలో 50 లక్షల రూపాయలతో కళ్యాణ మండపానికి శంకుస్థాపన..



దేవరకద్ర తెలంగాణ రాష్ట్రంలో పేదల తిరుపతిగా పేరుగాంచిన మన్యం కొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ ఆవరణలో 50 లక్షల రూపాయల ముడా నిధులతో నూతనంగా నిర్మించనున్న కళ్యాణ మండపం నిర్మాణపు పనులకు శనివారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, శంకుస్థాపన చేశారు. అనంతరం కొండపై కొలువైన స్వయంభూ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి పురాతనమైన మన్యం కొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు, మన మహబూబ్ నగర్ నియోజకవర్గంలో ఇటువంటి దేవాలయాలు ఎక్కడ ఉన్నా వాటిని అభివృద్ధి చేసుకుందామని ఆయన చెప్పారు. తదనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కి వేద పండితులు ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి , జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు మారే పల్లి సురేందర్ రెడ్డి, బుద్దారం సుధాకర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ నాయకులు మైత్రి యాదయ్య, ఖాజా , మల్లు అనిల్ కుమార్ రెడ్డి, అనిల్, జున్ను సురేందర్, గోవింద్ యాదవ్, అలివేలు మంగమ్మ, మన్యం, వేంకటాచారి ,కొండ నరేంధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజు గౌడ్,లక్ష్మారెడ్డి, కురుమూర్తి, రఘు నాయక్, ఆలయ ధర్మకర్త అలహరి మధుసూదన్ కుమార్,ఇఓ శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## కుంచపర్తి లో మురుగు నీటితో రోగాల బారిన పడ్డ కుటుంబం...

### ప్రజల ప్రాణాలు పోతున్నా పారిశుద్ధ్య పనులు సున్న!



సత్తుపల్లి ఆర్సి/ :ఖమ్మం జిల్లా వేంసూరు మండల పరిధిలోని కుంచపర్తి గ్రామంలో ఒక కుటుంబం వారు స్నానం చేసిన మురుగు నీరు ఇంకుడు గుంత నిర్మించకుండా బయటకు రోడ్డు మీద కు వదలడం వల్ల అదే గ్రామంలో నివసించే పక్క ఇంటి ఓ చిరువ్యాపారి వనమా శ్రీను,రమాదేవి కుటుంబం పారిశుధ్యం పడకేసి గత సంవత్సరం కాలంగా రోగాల బారిన పడుతున్నారు. ప్రస్తుతం బ్లెడ్,యూరిన్ ఇన్ఫెక్షన్ లు సంభవించి మండల కేంద్రంలోని ఆరోగ్య మాతా ఆసుపత్రి లో చికిత్స తీసుకొని తిరిగి ఇంటికి వచ్చాక కూడా అదే మురుగు నీటి దుర్గంధంతో జీవించడం వల్ల వ్యాధి తగ్గు ముఖం పట్టడం లేదు. ఇట్టి విషయమై స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి కి పలుమార్లు విజ్ఞప్తి చేసినా చూస్తాం చేస్తాం అంటూ కాలం వెల్లబుచ్చుతున్నారు.ఇటీవల అట్టి విషయమై ఎంపీడీఓ పరిమి రాజారావు మురికి నీరు పరిశీలన చేసి సంబంధిత కుటుంబం వారికి నోటీసు జారీ చేయించినా ఖాతరు చేయడం లేదని వినికిడి.మరి చట్ట ప్రకారం విద్యుత్ కటింగ్,నీటి కుళాయి కటింగ్ చేయాల్సి ఉన్నా చేయకపోవడం వెనుక దాగి ఉన్న ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు.చిరు వ్యాపారి కుటుంబం ప్రాణాలు పోయినా పట్టదా ?అని మీడియా ఎదుట శనివారం వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## బాలికల జూనియర్ కళాశాలలో న్యాయ చైతన్య సదస్సు!



సత్తుపల్లి ఆర్సి :ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో శనివారం రోజు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు న్యాయ చైతన్య సదస్సు సత్తుపల్లి జడ్జి యం. శ్రీనివాసరావు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జడ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ కోర్టులు ఎన్ని రకాలుగా ఉంటాయి, ఏ కోర్ట్ లో ఏ ఏ కేసులు వాదిస్తారో వివరంగా తెలియజేశారు. అలాగే ప్రాంసరీ నోట్ ఏవిధంగా రాయాలి, అది ఎంత కాలం వరకు చెల్లుబాటు అవుతుంది, ప్రాంసరి నోట్ మీద కేసుకు సంబంధించి కోర్టుకు ఏవిధంగా వెళ్లాలో



తెలియజేశారు. అలాగే సివిల్ కేసులంటే ఏమిటి, క్రిమినల్ కేసులంటే ఏమిటి, బెయిల్ బుల్ కేసులు గురించి, నాన్ బెయిల్ బుల్ కేసుల గురించి వివరించారు. ఆడపిల్లలు సమాజంలో ఏవిధంగా నడుచుకోవాలో వివరించారు. అలాగే ఈ సదస్సు సందర్భంగా బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కోర్టులకు సంబంధించి , కేసులకు సంబంధించి చాల విషయాలు విద్యార్థులకు తెలియజేసినందుకు సత్తుపల్లి జడ్జికి ధన్యవాదాలు తెలియజేసి, జడ్జి ని ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి భాగ్యలక్ష్మి, లలితమ్మ, ప్రమీల, కల్పన, సత్యనారాయణ, కృష్ణవేణి, రామారావు, రాణి, శ్వేత,సమ్మక్క, శిరోమణి, వెంకటేశ్వరరావు, సౌజన్యపాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ప్రచారం జోరు నవీన్ యాదవ్‌ను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ విజ్ఞప్తి

### మంత్రి వివేక్ తో కలిసి ప్రచారంలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ మండల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు నిరాధార ఆరోపణలు చేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మండిపడ్డారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఆయన గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో కలసి శుక్రవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారంలో పాల్గొన్నారు.?ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ పై అసత్యాలను అంటకట్టి గెలువాలని చూడటం ప్రతిపక్షాల భ్రమ మాత్రమే అన్నారు. చిన్న శ్రీశైలం యాదవ్‌తో సహాయం కోరిన వారే ఈరోజు అసత్యాన్ని ప్రచురించడం చాలా బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. నవీన్ యాదవ్ గెలుపుపై నియోజకవర్గ ప్రజలు గట్టి నమ్మకంతో ఉన్నారని ఆయన తెలిపారు.?మంత్రి వివేక్ వెంకటస్వామి సైతం నవీన్ యాదవ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించి, ఆయనను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## డ్రగ్స్ కు యువత దూరంగా ఉండాలి



డ్రగ్స్ ను నిర్మూలించకపోతే వ్యక్తిగతంగా, సమాజానికి తీరని నష్టం జరుగుతుందని మంథని రెండొవ ఎస్సై సాగర్ అన్నారు. శనివారం మంథని పట్టణంలోని కాకతీయ హై స్కూల్ ఆధ్వర్యంలో కో కరికులర్ యాక్టివిటీలో భాగంగా డ్రగ్స్ నియంత్రణపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సై డి సాగర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... చిన్నపిల్లలకు ఇలాంటి ఆలోచన రావడము చాలా అభినందనీయమన్నారు. పాఠశాల స్థాయి నుంచే ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పిల్లల్లో డ్రగ్స్ వాడడం వల్ల కలిగే దుష్ప్రభావాంపై అవగాహన కల్పించాలన్నారు. దీనిని నిర్మూలించకపోతే మానవ మనుగడకే ప్రమాదము న్నారు. డ్రగ్స్ ను నిర్మూలించడం పోలీసు శాఖ ఆధ్వర్యంలో మా వంతు ప్రయత్నం చేస్తున్నామన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ... డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల యువత చెడు దారి పడుతుందన్నారు. మత్తు పదార్థాలను నిర్మూలించకపోతే సమాజము పూర్తిగా అసాంఘిక కార్యక్రమాలకు నిలయమై చెడిపోయే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, పావని, స్రవంతి పోలీసులు, పోలీసు అధికారులు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కలుపుమందు తాగిన ఘటనలో తల్లి పఠాన్ సల్మా మృతి!



:సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురి కాలనీకి చెందిన పఠాన్ సల్మా(28), భర్త సలీమ్... భార్యాభర్తల మధ్య కుటుంబ కలహాల నేపథ్యంలో శుక్రవారం పఠాన్ సల్మా కలుపు మందు తాగి తన ఇద్దరు కూమారులతో కలుపుమందు తాగించి తాను కూడా తాగి ఆత్మహత్యాయత్నం చేసింది.బాధితులను మొదట సత్తుపల్లి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య చికిత్స కోసం వరంగల్ తరలించగా శనివారం రోజు ఇద్దరు పిల్లల తల్లి పఠాన్ సల్మా తుదిశ్వాస విడిచింది. ఆమె ఇద్దరు కుమారులు నసీమ్(9), నయాన్(6) లతో కూడా పఠాన్ సల్మా కలుపుమందు తాగించి ముగ్గురు కలిసి ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నించింది.పెద్ద కుమారుడు నసీమ్ ధమ్సప్ లో కలిపిన కలుపుమందు తక్కువ మోతాదులో తీసుకోవడం వల్ల ప్రమాదం నుండి కొంతమేరకు ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డాడు.చిన్న కుమారుడు ఎక్కువగా తాగడం వల్ల పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు .... భర్త పట్టణంలోని ఓ ఆటో కంపెనీలో పని చేస్తుండగా, సల్మా ప్రైవేట్ జాబ్ చేసేదని సమాచారం.సత్తుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499